Vol. I

No. 3

25th February, 1981.
(Wednesday)
6 Phalgun, 1902 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. .. | 87 |
| Papers Laid on the Table. .. | 115 |
| Papers Placed on the Table. .. | 116 |
| Announcement : | |
| re: Panel of Chairmen. .. | 119 |
| Discussion on Address by the Governor. .. | 119 |
| Statement by the Minister for Law and Legislative Affairs : | |
| re : Collapse of Bridge in Warangal District. .. | 155 |
| Discussion on Address by the Governor—(Contd.) .. | 161 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1982

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker: | .. Sri Kona Prabhakara Rao. |
| Panel of Chairmen: | .. 1. Sri A. Eswara Reddy. |
| | 2. Sri Koratala Satyanarayana. |
| | 3. Sri V. Sobhanadreeswara Rao. |
| | 4. Sri N. Yetiraja Rao. |
| | 5. Smt. Jeevaratnam Naidu. |
| | 6. Sri B. Sitaramaiah. |
| Secretary: | .. Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary: | .. Sri D. L. Narasimham. |
| Deputy Secretary: | .. Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries: | .. 1. Sri S. Purnananda Sastry. |
| | 2. Sri Md. Ghouse Khan. |
| | 3. Sri T. L. Balaram. |
| | 4. Sri M. Viswanatham. |
| | 5. Sri J. V. Ramana Murthy. |
| | 6. Sri P. Bashaiah. |
| | 7. Sri A. V. G. Krishna Murthy. |
| | 8. Sri M. Hanumatha Rao. |
| | 9. Sri K. Seshaiah. |
| Chief Reporter: | .. Sri Habeeb Abdur Rahman. |

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Third Day of the Eighth Session of the

Andhra Pradesh. Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 25th February, 1981

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Shifting of Temple from Sangameswaram

13—

*6502-Q-Sri Pothina Chinna (Vijayawada):— Will the Minister for Endowments be pleased to state :

(a) whether there is any proposal to shift the Temple from Sangameswaram (Kurnool District) in as it will get submerged after the complettion of Saisailam Dam; and

(b) if so, to which place the said temple will be shifted?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి. వి. చౌదరి):—

(ఎ) అవునండీ.

(బి) ఇంకా నిర్ణయం కాలేదు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్):—డామ్ హాయిట్ వచ్చేసింది, నీరు వస్తోంది కదా! మునిగిపోయే అవకాశం వచ్చింది. అందుకని నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారు?

శ్రీ పి. వి. చౌదరి:—దేవాలయములో వాటి నన్నిటిని నందికొట్కూరు ఇదిలో పెట్టారు. అందుచేత మునిగే ప్రశ్న లేదు.

Mr. Speaker:—On the request of the Member, the next question No. 14 is postponed.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

You are aware of the unfortunate accident that has happened in Warangal. The Ministers for Health, Technical Education and Roads and Buildings have gone there. The questions standing in the name of those Ministers will be postponed.

Sri M. Venkaiah Naidu (Udayagiri):—The accident occurred yesterday evening and the Minister was there in the morning.

Mr. Speaker:—Any way, from Warangal, he has sent a letter through his Private Secretary.

(Question Nos. 15 and 16: Postponed.)

Enquiry into Allegations on Direct Payment of Salaries

17—

*4766-Q.-Sri M. Omkar (Narasampet) and Smt. M. Swarajyam (Thungathurthy):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the then Dy. Director of School Education Smt. Sarojni Dasaratha Ram conducted an enquiry into the allegations on some direct payment made to schools in Twin Cities from 19th September 1975 onwards in the capacity of Special Officer;

(b) if so, the findings thereon; and

(c) whether a copy of the report on the matter will be placed on the Table of the House?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి): —

(ఎ) అవునండి.

(బి). (సి), 14 పాఠశాలలలో ప్రతి ఒక్కరిదానికి సంబంధించి; విచారణ అధికారి నివేదించిన వివరాలు సభా సమక్షంలో వుంచడం జరిగింది.

Statement placed on the Table

Direct Payment of Salaries to Teachers in the Schools of Twin Cities

Findings of the Enquiry Officers:

| Sl. No. (1) | Name of the School. (2) | Enquiry Officer's observations (3) |
|---|---|---|
| 1. | A. R. M, High School, Feelkhana Hyderabad, | The management made un-authorised deductions from the salaries of the staff. The Head Master was suspended by the management. The Enquiry Officer recommended the continuation of the direct payments. |

| (1) | (2) | (3) |
| --- | --- | --- |
| 2. | Pranavananda RashtreeyaVidyalaya High School, Domalguda, Hyderabad. | The Correspondent is paying only consolidated salary to the staff. but not full salary as per Govt. scales. There are no approved rules and regulations on the part of the management to govern the school. It was proved at the enquiry that the Correspondent, beat the Headmaster, on 8-2-1978 in the presence of several staff members, while he was on duty. The Enquiry Officer recommended the taking over the school by the Govt. |
| 3. | St. Peter's High School Bandlines, Hyderabad. | The Ex. Correspondent Sri Anthony Joesph mis-appropriated Govt. funds and also school funds to the tune of Rs. 2 lakhs. The Enquiry Officer recommended for the continuation of the direct payment till the decission is taken to takeover the school by the the Govt. |
| 4. | B. K.B. High School, Malakpet. | Institution not running on sound lines. The management is closing the sections one by one without prior approval of the Department, The manegement has not offered any remarks on the allegations of the staff that they are being harrassed and there is no discipline. There are several surplus teachers on account of the unathorised closure of the sections. The enquiry Officer recommended to either close down the school and absorb the staff in other needy schools or to explore the possibility to run the institution by forming an association of the teachers. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 5. | Keshav Memorial Boys High School, Hyderabad. | The enquiry officer recomme ded to continue direct payme till such time the financial po tion of the management is ir |
| 6. | Keshav Memorial Girls High School, Hyderabad. | proved, or atleast upto o more year upto June, 1980. |
| 7. | Vaidic Ashram Kasha Gurukul Begumpet, Hyderabad. | The Correspondent has no int rest in the upliftment of t school and the corresponde is not allowing the headmast to function effectively, T Correspondent has opened an ther institution in the name Raja Jitender Public School, I gumpet, and she has no inter in this institution. The dir payment to be continued till su time a decision is taken to ta over the institution by the Go |
| 8. | Mahaboob College, High Shcool, Secunderabad. | The Enquiry Officer has reco mended to continue the dir payment till the amounts re ased in excess to the school accounted for by the mana ment. There are also a numl of cases pending in the co with regard to the manageme |
| 9. | Venkat Rao Memorial High School, Laldarwaza, Hyderabad. | Direct payment to continue the final orders of the Court the dispute among the mana ment are received. The management had to refu huge amounts towards the au recovery and inturn the man ment recovered some amou from the salaries of the teache Hence the teachers wanted dir payment. |
| 10. | Audiah Memorial High School, Secunderabad. | The Enquiry Officer has reco mended the taking over of school by the Govt. as th is no management. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 11. | Bharathi Primary School, Fathenagar, Hyderabad. | The School is closed from August, 1979. |
| 12. | Primary School, Bazare Ghansi, Hyderabad. | The Enquiry Officer recommended the taking over of the school by the Government as there is no management now. |
| 13. | Hussamia Girls U. P. School, Panja–shah Hyderabad. | The Enquiry Officer recommended the taking over of the school by the Government. |
| 14. | Wesley Co-Education High School, Tarnaka; Secunderabad. | The Enquiry Officer reeommended for the continuance of the direct payment, as there is no management now. |

శ్రీ యం. ఓంకార్ :—సభాసమక్షములో రికమండేషన్సు ఉంచినందుకు సంతోషం. అయితే వీటి మీద చర్య తీసుకున్నారా? విచారణ అధికారి నాలుగు విద్యాసంస్థలలో అక్కడి వారికి జీతాలు సరిగా పేమెంటు జరగడం లేదని తెలుసుకొని డైరెక్టు పేమెంటు చేయాలి అన్నారు. రెండవది టీచర్సు మీద హెరాస్‌మెంటు జరుగుతోంది. 10 మంది మధ్య చెప్పుతో కొట్టిన సంఘటనలు ఉన్నాయి. వీటిని మేనేజ్‌మెంటు తీసుకోవాలి అన్నారు. వీటి మీద గవర్నమెంటు ఏమి చర్య తీసుకుంటోంది?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—డైరక్టు పేమేంటు ఆర్డరు చేసిన వాటిలో అన్ని విద్యాలయాలలో బహుశా ఈ నెలలో అయిపోతుంది. ఈ 14 ఇనిస్టిట్యూషన్స్‌లో ఒక ఇనిస్టిట్యూషన్ మూసివేయడం జరిగింది. ప్రోపర్‌గా ఫంక్షన్ జరగడానికి, డైరెక్టు పేమెంటు చేయడానికి మిగతా వాటిపైన చర్య తీసుకుంటాము. ఎంక్వయిరీ ఆఫీసరు ఇచ్చిన రిపోర్టు మీద ఫాలో అప్ పనును తీసుకోవడం జరుగుతోంది.

Sri Poola Subbaiah:—The observation for item 2 is: The Correspondent is paying only consolidated salary అసలు వారికి ఇవ్వవలసిన సాలరీ రు. 500 ఉంటే రు.250 మాత్రమే ఇచ్చి గడుపుకోమని చెప్తున్నారు. ఇది చాలా అన్యాయం. దీని విషయములో ఏమి చర్య తీసుకుంటారు? In item No. 10 it is said that the enquiry officer has recommended the taking over of the schools by the Government as there is no management. అసలు మేనేజిమెంటు లేనప్పుడు తీసుకోవడములో తప్పు ఏమిటి? ప్రభుత్వం ఆలస్యం ఎందుకు చేస్తోంది?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :— ఇప్పుడు ఒక స్కూలు టేకోవర్ చేయాలనే విషయములో దానికి సంబంధించిన లయబిలిటీస్ ని అన్నిటిని కూడా ఎగ్జామిన్ చేయవలసిన అవసరం ఉంది. లయబిలిటీస్ తో టేకోవర్ చేయడం అన్నది మంచి పద్ధతి కాదు. కరస్పాండెంట్సు అన్ని సక్రమంగా చేశారా అన్నది చూడవలసిన బాధ్యత ఉంది. సక్రమంగా నడవని స్కూల్సు కరస్పాండెట్సును స్పేర్ చేసే విషయం లేదు. జీతాలు సక్రమంగా ఇవ్వడం లేని స్కూల్సులో డైరక్టు పేమెంటు చేయడం జరుగుతున్నది. ఎవరికి ఇబ్బంది లేకుండా స్కూల్సు సక్రమంగా నడవడానికితగిన చర్యలన్నీ తీసుకుంటున్నాము. ఇందులో జాప్యము ఏమీలేదు.

శ్రీ శ్రీనివాసరావు (నాగర్ కర్నూల్):-డైరక్టు పేమెంటు విషయంలో ఎంత తొందరలో నిర్ణయం అవుతుంది ? ఆలస్యం జరుగుతోంది. ఇదివరకే నిర్ణయం అయివుందికదా! ఎప్పుడు చేస్తారో తెలివిస్తారా ?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—గౌరవ సభ్యులకు పూర్తిగా తెలిసిన విషయమే. ఆ మధ్య డైరక్టు పేమెంటు ఆర్డరు చేసిన తరువాత బాండ్స్ ఆఫ్ ఎగ్రిమెంట్ విషయంలో ఉపాధ్యాయ సోదరులు ఇది మాకు ఇబ్బంది అని చెప్పిన తరువాత Code of conduct through executive order దాని విషయములో ఎరైవ్ అవడం జరుగుతోంది. దీనికి సంబంధించిన నిర్ణయాలు వీలైనంత త్వరలో-ఈ వారంలోనే జరగవచ్చు. It is in the final stages we are expediting the matter.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—ఈ ఎంక్వయిరి 1978 లో వేయబడింది. ఆ రిపోర్టు ప్రభుత్వానికి అందింది. ఇప్పటికి డైరక్టు పేమెంటు విషయంలో కోడ్ ఆఫ్ కాండక్టు అని చెప్పుతున్నారు. ఎంక్వయిరీ ఆఫీసరు వారి నివేదికలో డైరక్టు పేమెంటు జరగాలని రికమెండు చేసినప్పటికి ఈ డైరక్టు పేమెంటు జరపకుండా వాయిదా వేయడం వల్ల జాప్యం జరుగుతోంది. నివేదిక మీద చర్య వెంటనే తీసుకోవాలి. కాంట్రిబ్యూట్ ఇనిస్టిన్సెస్ విషయంలోనే కాక అన్నిటిలోనూ డైరక్టు పేమెంటు జరగాలి.

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—ఈ 14 స్కూల్సు కూడా These are schools which are under direct payment now. ఇంతకుముందు అనేక కారణాల వల్ల డైరక్టు పేమెంటు ఆర్డరు చేసిన తరువాత కొన్ని అవకతవకలు జరిగాయని స్టాఫ్ మెంబర్స్ నాకు చెపితే నేను ప్రత్యేకంగా ఒక సమావేశము జరిపాను. సరోజనీ దశరధరామ్ ఎంక్వయిరీ ఆఫీసరుగా ఉండి, వారు రిపోర్టు ఇచ్చిన తరువాత ఫాలో అప్ పథను తీసుకుంటున్నాము. ఈ 14 స్కూల్సు విషయములో కంప్లీట్ డిటెయిల్స్ కావాలంటే ఈ సమావేశం ముగిసేలోగా ఇవ్వగలుగుతాను.

మిస్టర్ స్పీకర్ :—అబ్వియస్ గా డైరక్టు పేమెంటు తరువాత కూడా ఈ సమస్య పరిష్కారం అవలేదు అంటే మరి దాని విషయంలో మేనేజ్ మెంటు టేకోవర్ తప్ప....

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—మీ అబ్జర్వేషన్‌తో నేను ఏకీభవిస్తాను. అన్నిటిలోనూ ఆ విధంగా ఉండదు. మేనేజిమెంటు టేకోవర్ విషయములో ఇనిస్టిట్యూషన్స్ ఆటిట్యూడ్, టీచర్స్ ఆటిట్యూడ్ వేరియస్ ఆస్పెక్ట్సు ఉన్నాయి. Even if there is direct payment, there must be effective functioning of the schools. ఆ ఉద్దేశముతో దానికి ఏమి చేస్తే మంచిది అని అన్ని విషయాలు కూలంకషంగా చర్చించి ఆ రిపోర్టును బేసిస్‌గా తీసుకొని కొంతమందికి నోటీసెస్ ఇవ్వడం జరిగింది. వారి రిప్లయిస్ వచ్చాక ఏదను తీసుకోవడం జరుగుతుంది. ఈ 14 స్కూల్సు మీద ఫర్‌దర్‌గా ఏమి ఏదను తీసుకోబోయేది what is the particular state of each respective school, I will inform the House.

శ్రీ యం. వెంకయ్యానాయుడు :—మంత్రిగారి దగ్గరనుండి కొంత 8-40 a. m సమాధానం వచ్చిందనుకోండి. కాని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే డైరెక్ట్ పేమెంటు విషయంలో ప్రభుత్వం హామీ ఇచ్చి వెనక్కు పోయింది. అందువల్ల వచ్చే 6వ తారీఖునుండి శాసన సభ, శాసన మండలి ముందు పికెటింగు జరుపుతామని రాష్ట్ర ఉపాధ్యాయ మండలి కార్యాచరణ సమితి ప్రకటించిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? ఇది మనం కోరుకునే పరిస్థితి కాదు కాబట్టి వచ్చే 6వ తేదీలోగా డైరెక్ట్ పేమెంటు విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని సభకు తెలియజేస్తారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—అధ్యక్షా, కొన్ని కొన్ని విషయాలలో ఆర్గనైజేషన్స్ ఆందోళన జరిపే విషయం గౌరవ సభ్యులకు, తమకు కూడా తెలుసు. ఏమైనా సరే డైరెక్ట్ పేమెంటు చేయాలనే పట్టుదలతో ప్రభుత్వం నిర్ణయం తీసుకొని జి. ఓ. జారీ చేసే తుది స్టేజిలో వున్నదనే విషయం తెలిసి కూడా ఈ రకంగా పికెటింగు జరపడం సబబుకాదనే మాట నేను వారికి చెపుతున్నాను. ఒకవేళ 6వ తేదీ లోపల జరిగితే జరగవచ్చు. ప్రాసెసింగ్‌కు 1,2 రోజులు పట్టవచ్చు. కాని it is in the final stage; it is in the process of being issued అని నేను వారికి క్లియర్‌గా చెప్పాను. అయినా కూడా వారు పికెటింగ్ చేయాలనుకొంటే చాలా దురదృష్టకరమైన విషయం. ఈరకమైన ఆందోళనలు అక్కరలేదు. ప్రభుత్వంఉపాధ్యాయుల పట్ల పూర్తి సానుభూతితో ఉండి ఏరకమైన జాప్యం లేకుండా వారి సమస్యలను పరిష్కారించటానికి అప్రమత్తతో ప్రయత్నం చేస్తోందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో గౌరవ సభ్యులు కూడా వారికి సలహా ఇస్తే మంచిదని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :—అధ్యక్షా, సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో ప్రభుత్వ ఫండ్స్ సుమారు 2 లక్షల రూ. ల వరకు కాజేయడం జరిగింది. ఈ సందర్భంలో ఏ చర్యలు తీసుకోబోతున్నారు? విచారణాధికారి ఇందులో చెప్పారు Decision is taken to take over the school by the Government అని అంటే రెండు లక్షల రూపాయలు కాజేసినట్టు రుజువైంది, ఋజువైన తరువాత ఇంతవరకు ఏ చర్యలు తీసుకొన్నారు, ఇక ముందు ఏ చర్యలు తీసుకోబోతున్నారు అనేది మంత్రిగారు తెలుపుతారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— ప్రత్యేకంగా ఈ సెయింట్ పీటర్స్ స్కూల్‌లో 2 ఖతులు మిస్‌ఎప్రాప్రియేషన్‌కు సంబంధించి లీగల్ యాస్పెక్ట్సు పరిశీలించి దాని కరెస్పాండెంట్ పైనా, అందుకు బాధ్యులైన ఇతర అధికారుల పైనా చర్య తీసుకోబడుతుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— ఉపాధ్యాయులకు చెల్లించవలసిన జీతాలు కూడా కాజేసారు కదా. కాజేసిన పీరియడ్‌కు సంబంధించిన జీతాలు వెంటనే చెల్లించడానికి తగు చర్య తీసుకుంటారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఉపాధ్యాయులకు ఇబ్బంది కలుగకుండా తగినటువంటి చర్యలన్నీ తీసుకుంటాం.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ 14 ఇనిస్టిట్యూషన్స్ గురించి రిపోర్టు ఇచ్చి రెండు సంవత్సరాలు దాటింది. అయినా ఇంతవరకూ ఏ చర్యా తీసుకోలేదు. ఒక 15 రోజులలోగా సమాచారమంతా సభ ముందు పెడతామని ఒక నిర్దిష్టమైన గడువు చెప్పండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఏ చర్యా తీసుకోలేదనే మాట సరి కాదు. యాక్షన్ తీసుకోవడం జరిగింది, జరుగుతోంది, జరగబోతోంది కూడా. ప్రతిదానికి కూడా యాక్టు 11 ఆఫ్ 75 క్రింద లీగల్ నోటీసు ఇచ్చి చర్య తీసుకోవలసిన అవసరం వుంది కొన్ని సందర్భాలలో కోర్టుకు వెళ్ళినందువల్ల కూడా జాప్యం జరుగుతున్నది. అందువల్ల అన్ని వివరాలుకూడా ఏ స్టేజిలో ఉన్నాయనేది సభకు తెలియజేయగలనని మనవిచేస్తున్నాను.

re : Question No.18

Sri B. Venkatram Reddy:– I request that this question may be postponed for a week or ten days because I am not satisfied with the information I have received.

Sri S. Jaipal Reddy (Kalwakurti) :— While I have no objection for the postponement of the question at the request of the Minister himeself, I would like to seek clarification from the chair in regard to the manner in which the questions are answered. Why should the answer to a question be received only a day prior to its answering? This question was presumably put three months back. We are not able to lay down a procedure that the answer should be received at least 15 days eralier so that the Minister who has to answer would have enough time to satisfy himself.

Sri B. Venkatram Reddy:— Sir, I completly agree with the Hon. Member. It is not even necessary to receive it 15 days earlier; even if it is received two days earlier, it is enough.

Mr. Speaker:– The procedure is already there. When once a question is admitted and sent for information, 21 days time is given. Within 21 days the answer should be submitted. But, it is not happening

like that. What the Legislature Depertment is doing is whether the answer is received or not, they are inlcuded in the agenda and it is intimated. So, before the actual date, the answer is somehow got. As you have rightly observed, why should there be such a delay? It is a matter which we will discuss in the Business Advisory Committee and find out a way to get over this difficulty.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, తమరి అబ్జర్వేషన్ బాగానే వుంది. కాని గత 15 సంవత్సరాలలో ఆ స్కూల్‌లో ఒక్క విద్యార్థికూడా పాస్ కానందువల్ల అడిగిన ప్రశ్న ఇది. దానికి ఇంకా సమాధానం రాలేదు, వచ్చింది కూడా తనకు సంతృప్తికరంగా లేదని మంత్రిగారు అనడం భావ్యం కాదు. దానిలో ఏమైనా కాంప్లికేషన్స్ వుంటే తమరు చెప్పండి, నేను ఒప్పుకుంటాను.

Mr. Speaker :—We can thrash it out at the next time.

Mr. Poola Subbaiah :—The matter is very simple. Why is it postponed

Mr. Speaker :—Certain things which are apparently simple, may not be so simple.

శ్రీ. యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, మీ దృష్టికి ఒక విషయం తేదలచుకొన్నాను. అదేమిటంటే సుమారు 80 ప్రశ్నలకు వివిధ డిపార్టుమెంటుల నుంచి సమాధానం రాలేదని అసెంబ్లీ సెక్రెటేరియట్ నుండి మాకు ఇచ్చిన సర్క్యులర్ ద్వారా తెలుస్తున్నది.

Mr. Speaker :—Yesterday I enquired about that. We shall find out a way as to how to get prompt answers.

Sri M. Venkaiah Naidu :—Serious view has to be taken.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—గౌరవ సభ్యులు ఇంకా ఏమైనా ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పడానికి ఈ ప్రశ్న పోస్టుపోన్ చేయడం జరిగింది గాని వేరే ఉద్దేశంతో కాదు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—వారికి వచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని మంత్రిగారు అంటున్నారు. ఇప్పుడు 8 రోజులలో విచారణ చేసి రిప్లయి ఇస్తానని అంటున్నారు. అయితే ఇంతకు పూర్వం విచారణ జరిపిన అధికారితో కాకుండా ఇప్పుడు మరొక అధికారితో విచారణ చేయించి సమాధానం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—ఎప్పుడైతే మనం ఒక ప్రశ్నను వాయిదా వేస్తామో అప్పుడు వెంటనే వేరే క్వశ్చన్ తీసుకొంటాము.

## Starting of Post Graduate Courses in Chittoor Govt. College

19—

*5835-Q.—Sri N.P. Venkateswara Chowdary (Chittoor):—Will the Minister for Education be pleased to state:

(b) whether there is any proposal with the Government to start post Graduate courses in Chittoor Govt. College;

(b) whether it is a fact that the Rayalaseema development board has passed a resolution requesting the Govt. to start post graduate courses in Chittoor; and

(c) if so, when the proposals will be mateialised?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :— (ఎ) లేదండీ.

బి) మదనపల్లిలో మాత్రమే పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రం ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని ప్రణాళిక, అభివృద్ధి సంఘం తీర్మానించింది.

(సి) ఉన్నత విద్యా శాఖ డైరెక్టరుతో, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంతో సంప్రదించి ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వరచౌదరి :— 1979వ సంవత్సరంలో రాయలసీమ అభివృద్ధి మండలి రిజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపించారు. అది ఏ విధంగా మంత్రిగారి దృష్టికి రాలేదో అర్థం కావడం లేదు. దానిని వెరిఫై చేయాలని కోరుతున్నాను. మదనపల్లిలో మాత్రమే పెట్టాలని ప్రపోజల్ అన్నారు. ఆ ప్రపోజల్ ఎక్కడినుంచి వచ్చినదో చెప్పాలి. ఈ మధ్యనే వెంకటేశ్వర యూనివర్సిటీలో కూడ చిత్తూరులో పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ పెట్టాలని రిజల్యూషన్ పాస్ చేశారు. అది కూడ మంత్రిగారి దృష్టికి రాలేదా?

8-50 a. m. శ్రీ బి వెంకటరామరెడ్డి :— 28-1-79న రాయలసీమ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటి వారు సమావేశమై పాస్ చేసిన రిజల్యూషన్ ఈ విధంగా వున్నది. 'In the Rayalaseema region there are post-graduate courses at Cuddapah and Kurnool and a post-graduate centre is located in Ananthapur. Chittoor is the only district headquarter left without post-graduate courses. Hence, the Committee resolved to request the Government to start post-graduate courses in Madanapally. As the oldest cultural centre, it was decided to request the Government to start post-graduate centre at Madanapally also.' మా వాళ్లు ట్రాన్స్‌లేట్ చేసేటప్పుడు మదనపల్లిలో కూడ అనే బదులు ఓన్లీ అని ట్రాన్స్‌లేట్ చేశారు. చిత్తూరు విషయం కూడ ప్రపోజల్ ఎగ్జామిన్ చేసి డైరెక్టరు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నుంచి రిపోర్ట్ తెప్పించుకొని వెంకటేశ్వర యూనివర్శిటీ అభిప్రాయం తెలుసుకొని చిత్తూరు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు స్టార్ట్ చేసే విషయం పరిశీలన చేసి తగినంత చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :—పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ ఒక విషయం. సెంటర్ ఒక విషయం. కోర్సెస్ విషయంలో ఎక్కడెక్కడ అటానమస్ ఉన్నారో అక్కడ సంప్రదించి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ పెట్టారు. నూజివీడులో ఎమ్. ఆర్. అప్పారావుగారు-ఆంధ్రయూనివర్శిటి వారు పెట్టారు. చిత్తూరులో పెడితే బాగా ఉంటుందని విద్యార్థులు అందరు

నమ్మే చేశారు. వసతులు బాగా ఉండి పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సెస్ పెట్టుకునే దానికి అవకాశం ఉంటే స్టార్ట్ చేయడానికి మంత్రిగారు నిర్లక్ష్యం చేస్తున్నారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—మనవి చేసి ఉన్నాను. చిత్తూరులో మదనపల్లిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సెస్ ప్రవేశపెట్టే విషయం డైరక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్ నుంచి, వెంకటేశ్వర యూనివర్సిటి నుంచి రిపోర్టు రాగానే పరిశీలన చేసి సానుభూతితో చర్యతీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్):— మంత్రివర్యులు సమాధానంలో వారు కోరితే షేము పెడుతున్నామని చెపుతున్నారు. ఎట్ లీస్టు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ ఎక్కడెక్కడ పెట్టవలెనో డిపార్టుమెంటు పక్షాన ప్రభుత్వం దగ్గర ప్లాన్ వున్నదా ? డబ్బు ఉన్న వారు కోరినంత మాత్రాన ఎడ్యుకేషన్ కమర్షియలైజ్ చేస్తున్నారా? ప్రభుత్వం దగ్గర ఏమి లేదా? పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సెస్-కాన్సన్ట్రేషన్ ఉన్న చోటనే యింకా కాన్సన్ట్రేషన్ చేస్తున్నారు. ప్రభుత్వం ఏమైనా ప్లాన్ తయారు చేశారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—రాయలసీమ జిల్లాల కోసం ప్లానింగ్ కమిటి వారు చేసిన నిర్ణయం చెపుతున్నాను. వ్యక్తులు కోరినది కాదు. ఆ ప్రాంతం వెనుకబడి వున్నది. ఆ ప్రాంతం కమిటి రిక్వెస్టుపై చేశామని చెపుతున్నాను. ప్రొఫెసర్ శాంతప్ప అధ్యక్షతన కమిటి ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో రీజినల్ యింబాలెన్స్ లేకుండా వెనుకబడిన ప్రాంతాలకు, ఎకడమిక్‌గా వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కడ ఎన్ని కాలేజిలు పెడితే బాగా ఉంటుందని డిస్ట్రిక్ట్ సర్వే చేయడం జరిగింది. ఆ రిపోర్టు మనస్సులో ఉంచుకొని యూనివర్శిటి అభిప్రాయం తీసుకొని నిర్ణయాలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. వ్యక్తులకు సంబంధించి, కమర్షియలైజ్ చేయాలనే ఉద్దేశ్యం గాని లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి:—రాయలసీమ జిల్లాలలో చిత్తూరు హెడ్ క్వార్టర్స్ కాబట్టి పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ లేదని మంత్రిగారు చెవుతున్నారా? అటానమస్ కాలేజెస్ లేని చోట పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ పెట్టె నిబంధన ఉన్నదా ? నిబంధన ఉంటే చిత్తూరులో ఆ విధంగా ఉన్నది కనుక ఆర్ట్సు క్లాసెస్‌తో స్టార్టు చేస్తారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి:—అక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ ఉంటే బాగా ఉంటుందా లేదా అనేది మౌలికంగా వున్నది. రిపోర్టు కోసం వెయిట్ చేస్తున్నాము. అది వచ్చిన తరువాత ఆలోచన చేస్తాము.

శ్రీ వి. రంగారావు (బందర్):—బాక్‌వర్డు ఏరియా అని నిర్ణయం తీసుకొన్నారు. ఇతర చోట్ల సర్కారు ఏరియాలో పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ పెట్టినప్పుడు అక్కడ ఉండే కళాశాలల నుంచి చాలా మొత్తాలు తీసుకున్నారు. ఇక్కడ కూడ మొత్తాలు తీసుకుంటారా ? బాక్‌వర్డు ఏరియాలో, ఎక్కడైతే బలహీనంగా ఉన్నదో అక్కడ యూనివర్శిటి గాని, ప్రభుత్వం గాని ఖర్చులు భరించి సెంటర్ ఓపెన్ చేస్తారా? ఆ క్లారిఫికేషన్ కావాలి.

శ్రీ బి. వెంకటరామరెడ్డి:— ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో యితర చోట్ల ఉండేదానికన్న 50 పర్సెంట్ పబ్లిక్ యిన్‌వాల్వ్‌మెంట్ ఉంటే చాలునని నిర్ణయం జరిగినది. ఆ నిర్దేశం ప్రకారం జరుగుతుంది.

(L. A. Q. No. 20 postponed)

Export of Eggs to other Countries

21—

*6777-Q.—Sarvasri V. Shobhanadreeswara Rao (Uuyyur) and E. Subba Rao (Kuchinapudi) :—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether the Government have examined the proposal of exporting eggs produced in our state to other countries in view of the serious set back faced by the poultry industry in our state; and

(b) if so, the steps taken in this regard?

పశుసంవర్థక శాఖ మంత్రి (శ్రీ బి. రామ్‌దేవ్) :—(ఎ), (బి) ఇతర దేశాలకు గుడ్లను ఎగుమతి చేయుటకు గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాంసం, కోళ్ల అభివృద్ధి సంస్థ కూడా మధ్య పాశ్చ్యదేశాల వాణిజ్య మండలులతో సంప్రదిస్తూ ఆదేశాలలో గ్రుడ్ల గిరాకి అన్వేషిస్తున్నది.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఈ అన్వేషణ ఏ స్థాయిలో వున్నది. ఎప్పటివరకు పూర్తి అవుతుంది. ఏ అంశాల మీద యిప్పటివరకు అభిప్రాయం ఏర్పడింది ?

శ్రీ బి. రామ్‌దేవ్:— అక్టోబరు 1970లో మెస్సర్స్ ఈస్టరన్ ప్రమోటర్స్ అండ్ కామర్స్, హైదరాబాద్ అనే సంస్థ వున్నది. అక్కడ వారితో ఒప్పందం జరిగితే లెటర్ ఆఫ్ యింటెంట్ బాంక్‌తో ఓపెన్ చేయటం విషయంలో విఫలం అయింది. గల్ఫ్ కంట్రీస్‌తో గ్రుడ్లు ఎగుమతి ఎ. పి. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ సంప్రదింపులు జరుపుతున్నది. మిడిల్ ఈస్టు కంట్రీస్‌కు ఎగుమతి చేయాలనే విషయంలో ఆర్డర్స్ సంపాదించాలని ప్రభుత్వం సంప్రదింపులు చేస్తున్నది. ఇతర దేశాలకు గ్రుడ్లు ఎగుమతి చేయడానికి కాటిల్ ఎగుమతి చేయాలని భారత ప్రభుత్వం సహాయం అవసరం వున్నది. ఆల్ యిండియా మీట్ అండ్ పౌల్ట్రి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని భారత ప్రభుత్వమును కోరినాము. ఇంకా జవాబు రాలేదు. నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ ఫెడరేషన్ వారితో సంప్రదింపులు జరుపుతున్నది. వారితో ఫలితం కాలేదు. బ్లూ స్టార్ లిమిటెడ్ అనేసంస్థ వున్నది. 10 లక్షల గ్రుడ్లు గత రెండుసంవత్సరాలలో ఎక్స్‌పోర్టు చేయుటకు వారికి యివ్వబడినాయి. ఎక్స్‌పోర్టు అయినాయి. మేనేజింగ్ డైరెక్టర్, ఎ. పి. మీట్ అండ్ పౌల్ట్రి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వయంగా వెల్లి మిడిల్ ఈస్టు కంట్రీస్‌కు మార్కెట్‌కు సంబంధించినంతవరకు ఏమి అయినాయో కనుక్కొనడానికి పోవాలని కార్పొరేషన్ వారు కోరినారు. ప్రభుత్వం వారు ఆలోచన చేస్తున్నారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:—మన రాష్ట్రంలో గ్రుడ్ల ఉత్పత్తి యిటీవల చాలా పెరిగింది. Bombay catches cold and Hyderabad sneezes. కనబడుతున్నది.

గుడ్ల ఉత్పత్తిదారులు మధ్య దళారుల చేతులలో పడ్డారు. గవర్నమెంట్ పరంగా జరగడంలేదు. బొంబాయిలో కొందరు బ్రోకర్స్‌వల్ల జరుగుతున్నది. కనుక ఈ కార్యక్రమాన్ని త్వరిత గతిని చేయవలసి వున్నది.

శ్రీ బి. రామ్‌దేవ్ :— బేడాక్ అనే కార్పొరేషన్ వున్నది. మధ్యదళారీలు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. చీఫ్ మినిష్టర్‌గారు మీటింగ్ పిలిచి కార్పొరేషన్ చేయాలని కోల్డ్ స్టోరేజ్ పెట్టి గుడ్లను తీసుకొని, ఎక్స్‌పోర్ట్ చేసే ప్రయత్నం చేయాలని ఆదేశాలు యిచ్చినారు. అది జరుగుతున్నది. ఆ ప్రయత్నాలు జరుగుతున్నాయి. బ్రోకర్స్ ఎక్స్‌ప్లాయిటేషన్ అనేది కాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. మల్లిఖార్జునరావు (గురజాల) :— అధ్యక్షా, ఈ మధ్యన మన ప్రభుత్వం కూడా గుడ్లకు సపోర్టు ప్రైస్ నిర్ణయించామని ప్రకటన చేశారు. అయితే, ప్రైవేటు వ్యాపారస్తులు గుడ్లను సేకరించి, నిల్వ చేసి యిష్టం వచ్చిన రేటుకు అమ్ముతున్నారు. కాబట్టి, ప్రభుత్వమే, యీ ప్రకటించిన సపోర్టు ప్రైస్‌ను దృష్టిలో పెట్టుకుని, సేకరిస్తుందా ? 9-00 a.m.

శ్రీ బి. రామదేవ్ :— కార్పొరేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ఇచ్చే ఆలోచన లేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— మంత్రిగారు రైతులకు చాలా ప్రామిసెస్ చేశారు. ఈ యస్. టి. సి. గవర్నమెంటు సంస్థ. అయితే రైతులను లూటీ చెయ్యడంలో ప్రైవేటు మేనేజిమెంట్సు, కంపెనీలు ఎట్లా వున్నవో అట్లాగే వ్యవహరిస్తున్నది యస్. టి. సి. కూడా. మార్జిన్ రైతులకు చెందకుండా వారే వుంచుకుంటున్నారు. గుడ్లు మొదలయినవాటి అన్నిటి విషయంలోను కూడా యిదేవిధంగా జరుగుతున్నది. రైతులను లూటీ చెయ్యకుండా, వేరే కంట్రీస్‌లో ఏ విధంగా వుందో ఆ విధంగా, అంత రేటు రైతులకు లభించేట్లు చూస్తారా ? లేక యస్. టి. సి. ని కూడా ఒక బిజినెస్ కన్‌సర్న్‌గా మార్చదలచుకున్నారా ?

శ్రీ బి. రామదేవ్ :— యస్. టి. సి. కి గౌరవ సభ్యులు చేసిన సూచనను తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—ఇప్పుడురూరల్ ఎంప్లాయ్‌మెంట్ స్కీము క్రింద యీ ఫైనాన్స్ కార్పొరేషన్స్ విలేజెస్‌లో స్టూడెంట్సును ఎంకరేజ్ చేసి పౌల్ట్రి పెట్టిస్తున్నారు. కాని, వారికి ఫీడ్‌గాని, సబ్సిడీగాని ఇవ్వడం లేదు. అందువలన, వారికి చివరకు టోటల్ లాస్, బ్యాంకు లోన్సు మాత్రం మిగులుతున్నది. అందువలన, డిస్ట్రిక్టు లెవెల్‌లో ప్రొక్యూర్ చేసి, వారికి కరెక్టు ప్రైస్ ఇచ్చే పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందా ?

శ్రీ బి. రామదేవ్ :— ఆ డిటెయిల్స్ ప్రస్తుతం నా వద్ద లేవు. ఇది ఎక్స్‌పోర్టుకు సంబంధించిన ప్రశ్న.

## Distribution of Cement in State

22—

*6351-Q.—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Labour and Civil Supplies be pleased to state :

(a) whether the abnormal rise the price of cement in the State has come to the notice of the Government;

(b) whether it is a fact that the dealers are not taking delivery of the cement stocks as they have to distribute hundred percent of their cement quotas on Government permits; and

(c) if so, the action taken by the Government to prevent such a situation?

భారీ పరిశ్రమల మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :—(ఎ) వ్రాత పూర్వకమైన ఫిర్యాదులేమి ప్రభుత్వానికి ఇంతవరకు అందలేదు. ఆయా సమయాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వ్యాపారస్తులు తమకు కేటాయించిన సిమెంటును అమ్మవలసి ఉంటుంది.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారి సమాధానం వింటుంటే నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు. సిమెంటు ధర విపరీతంగా పెరిగిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? అని అడిగితే, మాకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు అందలేదు అంటున్నారు మంత్రిగారు. మీకు తెలుసు, మంత్రిగారికి తెలుసు, అందరికీ తెలుసు, సిమెంటు ధర విపరీతంగా పెరిగింది. బ్లాక్ మార్కెట్ రేటు కూడా బాగా పెరిగింది. బ్లాక్ అనేది ఇప్పుడు చాలా కామన్ అయిపోయిందిగదా, అయితే, సిమెంటుకు మీరు నిర్ణయించిన రేటు ఎంత ? దీని పంపిణీకి ప్రస్తుతం మీరు ప్రవేశపెట్టిన పద్ధతి ఏమిటి ? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు పద్ధతులు మారాయి. ఇప్పుడు ఏ పద్ధతి అమల్లో వుంది ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— సిమెంటుకు ఇప్పుడు నిర్ణయించిన రేటు రూ. 27-50 పైసలు ప్లస్ యావరేజ్‌న ఒక రూపాయి ట్రాన్స్‌పోర్టు ఛార్జు యిందులో ఇంక్లూడ్ అవుతుంది. ఇప్పుడు నిర్ణయించిన పద్ధతి - మనకు కావలసిన సిమెంటు— అంటే, ప్రతి క్వార్టరుకు సుమారు 8 లక్షల టన్నులు అవసరం ఉంటుంది రాష్ట్రానికి. అయితే, మొత్తం దేశంలో సిమెంటు షార్టేజ్ వుంది కాబట్టి, మనకు 3 లక్షల 18 వేల టన్నులు మాత్రమే అలాట్ అయింది. అంటే యిది మనరిక్వయిర్‌మెంటులో 40 పర్సెంట్ అవుతుంది. ఇందులో, యీ కంట్రోలర్ జనరల్ ఆఫ్ సిమెంటు, ఆయన ఢిల్లీ నుంచి పవర్ అండ్ ఇరిగేషన్ డిపార్టుమెంటుకు వారు ఎంత ఎలాట్ చేస్తారో అందులో 50 పర్సెంట్ - వారు ఢిల్లీ నుంచి ఎలోకేట్ చేస్తూ వుంటారు, అలాగే, ఇతర డిపార్టుమెంట్సు — ఆర్ అండ్ బి మొదలయిన వాటికి 65 వేల టన్నులు యీ క్వార్టరుకు యివ్వడం జరిగింది,

పబ్లిక్ సేల్ కొరకు 74,400 టన్నులు ఇచ్చాము. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు - ఇండస్ట్రీస్, కన్‌స్ట్రక్షన్ కార్యక్రమాల నిమిత్తం 22 వేల టన్నులు ఇచ్చాము, పబ్లిక్ సేల్ నిమిత్తం కేటాయించిన 74,400 టన్నులు డిస్ట్రిక్టులలో కలెక్టర్సుకు ఇచ్చాము. కలెక్టర్సు, తాలూకాలలో పవర్స్ తహసిల్దార్లకు యిచ్చి, లేక కొన్ని చోట్ల ఆర్. డి. ఓ. లకు వారి ద్వారా ఇవ్వడం జరుగుతున్నది. కొన్ని జిల్లాలలో యాభై బస్తాలకు పైన, కొన్ని జిల్లాలలో వంద బస్తాలకు పైన, అవసరాన్ని బట్టి, ఎక్కువ అవసరమైతే కలెక్టరువద్దకు వచ్చి వారి పర్మిషన్ తీసుకోవాలని చెప్పడం జరిగింది. కావాలంటే జిల్లాలవారీగా ఎలాట్ అయినది కూడా చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :— వారు ప్రొసీజర్ ఏమిటని అడుగుతున్నారు.

శ్రీ ఎం. బాగారెడ్డి:—తహశీల్దార్సుకు పర్మిషన్ ఇచ్చారు. అంతకంటే పెద్ద మొత్తం అవసరమైతే కలెక్టరు యిస్తారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—మనకు వచ్చినది మొత్తం 74 వేల చిల్లర టన్నులని మంత్రిగారు చెప్పారు. తాలూకాకు వచ్చేప్పటికి కలెక్టరు ఇన్‌చార్జ్ తప్ప, యీ తాలూకాకు ఇంత అని కలెక్టరు నిర్దేశించడు. ఇప్పుడు యీ పంపిణీ యన్. టి. సి. టేకోవర్ చేసింది. యన్. టి. సి. టేకోవర్ చేసే ముందు తాలూకాలో వున్న డీలరు షాప్సును దృష్టిలో పెట్టుకొని, యింత కోటా యీ తాలూకాకు అనే పద్ధతిలో చేస్తున్నారు. ఇది సరియైనది కాదు. దీనిని మార్చి ఆయా జిల్లాల జనాభాను బట్టి, వైశాల్యాన్ని బట్టి, అవసరాలను బట్టి ఎలాట్ చెయ్యాలి. తిరిగి కలక్టరు ఆయా తాలూకాలలో, ఇక్కడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎలాట్ చేసే పద్ధతి ప్రవేశ పెడతారా?

శ్రీ ఎం. బాగారెడ్డి;— జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా, జనాభాను బట్టి వైశాల్యాన్ని బట్టి అవసరాన్ని బట్టి డీలర్సుతో సంబంధం లేకుండా ఎలాట్ చేశాము. ఆ పద్ధతి ప్రవేశ పెట్టాము. కలెక్టరు రిజినల్ కంట్రోలర్సుకు రికమండ్ చేసే పర్మిట్స్ ఇస్యూ చేస్తారు.

శ్రీ డి. నరసింహారెడ్డి:— ఈ సిమెంటు పంపిణీ విషయంలో నేషన్ వైడ్‌గా ఫ్రాడ్ జరుగుతున్నది. ఈ సందర్భంగా, ఘనరానా అనే నాసిరకం సిమెంటు మాన్యుఫాక్చరింగుకు అనుమతి ఇచ్చిన విషయం వాస్తవమేనా ? దీనినిపోర్ట్ లాండ్ సిమెంటుతో కలిపేసి అమ్ముతున్నారు. దీనిని చెక్ చెయ్యడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఆ విషయానికి సంబంధించిన వివరాలు నావద్ద ఇప్పుడు లేవు.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందర్తి):— జిల్లాల వారీగా ఎలాట్ చేసిన వివరాలు తెలియజేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— శ్రీకాకుళం జిల్లాకు-2,200 టన్నులు, విజయనగరం-2,200 టన్నులు, విశాఖపట్నం-5000 టన్నులు, ఈస్టు గోదావరి-

4000 టన్నులు, వెస్టు గోదావరి-3,200 టన్నులు, కృష్ణాజిల్లా-4,400 టన్నులు గుంటూరు జిల్లా-4,200 టన్నులు, ప్రకాశం-2,800 టన్నులు, నెల్లూరు-3000 టన్నులు, చిత్తూరు-3000 టన్నులు, అనంతపూర్-2,900 టన్నులు, కడప-2000 టన్నులు, మహబూబ్‌నగర్-2,800 టన్నులు, నల్గొండ-2000 టన్నులు, ఖమ్మం-2000 టన్నులు, వరంగల్లు-2,600 టన్నులు, కరీంనగర్-2,400 టన్నులు, ఆదిలాబాద్-2000 టన్నులు, మెదక్-2000 టన్నులు, నిజామాబాద్-2000 టన్నులు, రంగారెడ్డి-5000 టన్నులు, హైదరాబాద్ సిటీ-11000 టన్నులు.

శ్రీ పి. అప్పారావు (రామచంద్రాపురం):— ఈ సిమెంటు పంపుణీలో, తాలూకా స్థాయిలో 5 బస్తాలకంటే ఎక్కువ ఇవ్వడానికి వీల్లేదని తహసిల్దారు గారు చెబుతున్నారు. పెద్ద ఇల్లు అయినా, అయిదు బస్తాలు చాలన్నప్పుడు, అయిదు బస్తాలకంటే ఎక్కువ అవసరం వుండి, అడిగితే కూడ అంతకంటే ఎక్కువ ఇవ్వం అంటున్నారు. ఒక ఇల్లు మామూలుగా రిపేరు చేయించుకోవాలన్నా అయిదు బస్తాలు చాలవు, అట్లాగాకుండా, ఆ ఇంటినిపరిశీలించి, ఎంత సిమెంటు అవసరమో అంత ఇవ్వవలసి ఉంటుంది. తహసిల్దారు స్వయంగా ఆ ఇంటిని చూసి, అక్కడ ఎన్ని బస్తాలు సిమెంటు అవసరమో అన్ని ఇవ్వడం అవసరం.

శ్రీ ఎం. బాగారెడ్డి:—అప్పారావుగారు అడిగిన దానిలో రెండు ప్రశ్నలు వున్నాయి. ఒకటి-తహసిల్దారుగారికి 5 బస్తాలవరకు అధికారం వున్నది ఇవ్వడానికి దానిని ఎక్కువ చెయ్యమని, రెండవది-అవసరమున్నంత సిమెంటు ఇవ్వమని నేను ముందే మనవిచేసినట్లుగా-మన రిక్వయిర్‌మెంటులో 40 పర్సంట్ వరకే వస్తున్నది అందుచేత అవసరమున్నంత సిమెంటు మనం ప్రతి వారికి ఇవ్వలేము. తహసిల్దారు, కలెక్టరు అక్కడ వున్న పరిస్థితులనుబట్టి ఇచ్చే పద్ధతి వుంది.

శ్రీ శ్రీనివాసరావు:— సిమెంటు పంపిణీ విషయంలో ఎన్నెన్నో విధానాలు మారుతూ వచ్చాయి. మొదట డీలర్సు కలెక్టర్సు పర్మిషన్‌తో ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చి కన్‌స్యూమర్‌కు సప్లయ్ చేసే వారు, దానిని మార్చి, తరువాత సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకొచ్చి చెయ్యాలి అన్నారు. ఇప్పుడు మద్రాసు వెళ్ళి పర్మిట్ తీసుకుని వచ్చే పరిస్థితి వుంది. యీ విధంగా సిమెంటు పంపిణి విధానంలో చాలా ఇబ్బందులున్నాయి. దీనిని పునఃపరిశీలించి, ఇక్కడ ప్రేడర్సుకు కన్‌స్యూమర్స్‌కు ఇబ్బంది లేకుండా, డీలర్సే డైరక్టుగా కలెక్టరు పర్మిషన్‌తో డీలర్సు ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చి కన్‌స్యూమర్‌కు ఇచ్చే పద్ధతి ప్రవేశపెడతారా? సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా జరిగినా, మరొకవిధంగా జరిగినా, ఇప్పుడు లిఫ్ట్ చెయ్యడం సమస్యగా ఉంది. మద్రాసు నుంచి తీసుకురావాలంటే చాలా ఇబ్బందిగా ఉంది.

9-10 a. m. శ్రీ ఎం. బాగారెడ్డి:— మద్రాసు నుంచి తీసుకురావలసిన అవసరం లేదు. ఆటోమేటిక్‌గా వస్తున్నది. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సు అనేది లేదు సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ వారు ఎక్కడయితే డీలర్సు లేరో అక్కడ సబ్‌డిపోస్ పెట్టి చెయ్యాలి. కొన్ని తాలూకాలలో పెట్టమని చెప్పాము.

శ్రీ శ్రీనివాసరావు:— మా తాలూకాలో యీఇబ్బందులవలన లిఫ్ట్ చెయ్యడం లేదు. సప్లయ్ చెయ్యడంలేదు. దీని వలన ఆ కోటా లాప్స్ అవుతున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి:—లాప్స్ అయ్యే సమస్య లేదు. ఎందుకంటే మూడు నెలలలో డీలర్సు లిఫ్ట్ చెయ్యకపోతే. సివిల్ సప్లయ్స్ వారు మొత్తం లిఫ్ట్ చేస్తారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— మన రాష్ట్ర అవసరంలో 40 పర్సెంట్ మాత్రమే మనకు దొరుకుతున్నదని మంత్రిగారు చెప్పారు. ఈ రాష్ట్రం యొక్క అవసరాలను అంచనా వెయ్యడానికి మీరు అనుసరించే విధానం ఏమిటి ? ఆ విధానం ప్రకారం, సరిగా మన అవసరాన్ని అంచనావేసి కేంద్ర ప్రభుత్వానికి విషయం చెబితే మనం పెద్ద మొత్తంలో సంపాదించే అవకాశం ఉన్నదిగదా. రెండవది-యీ సిమెంటు పంపిణీలో పరిశ్రమ నుంచి ఎత్తుకుని, కన్స్యూమర్‌కు చేర్చడానికి ఒకే ఒక ఏజెన్సీ-యస్. సి. టి. తప్ప ఇంకొక ఏజెన్సీ లేకుండావుండే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేస్తుందా ? పంపిణీ స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కూడిన కమిటీస్‌తో చేయిస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— వారడిగిన దానిలో మొదటి ప్రశ్న చాలా ముఖ్యమైనది, ఏవస్తువయినా, డిమాండు పెరిగి సప్లయ్ సరిగా లేకపోతే యీ పరిస్థితులు వస్తూ ఉంటాయి, డిమాండుకు సరిపోయే సప్లయ్ ఉన్నప్పుడు, ఏ వస్తువు కొరత లేనప్పుడు, ఇటువంటి పరిస్థితులుగాని, ఇబ్బందులుగాని. బ్లాక్‌మార్కెట్‌గాని, అరెస్టులుగాని, ఎక్కువధరకు కొనడం గాని ఇటువంటివేమీ జరగవు. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా, మన రాష్ట్ర అవసరానికి సరిపోయినంత సిమెంటు దొరకడం లేదు. దానిని పెంచాలి, మన రాష్ట్రంలో వున్న సిమెంటు ఫ్యాక్టరీస్‌కు 28 లక్షల టన్నుల ఉత్పత్తి చెయ్యగలిగిన శక్తి ఉన్నది. గత సంవత్సరం పవర్ షార్టేజ్ వలన. పవర్ కట్ వలన 20 లక్షల టన్నులప్రొడక్షన్ మాత్రమే జరిగింది. మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోని అన్ని రాష్ట్రాలలోను ఇదే పరిస్థితి ఉంది. సిమెంటు ఉత్పత్తి దెబ్బతిన్నది, మన రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నో ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇవ్వడంజరిగింది. సిమెంటు కార్పొరేషన్ వారికి మూడు ఫ్యాక్టరీలు ఉన్నాయి. రెండు ఫ్యాక్టరీస్ ఈ సంవత్సరం ప్రొడక్షన్ దశకు వచ్చే పరిస్థితి ఉంది, 14 మినీ ఫ్యాక్టరీస్, 12 మేజర్ ఫ్యాక్టరీస్‌కు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. త్వరలో దీని గూర్చి రెవ్యూ చేయడం జరుగుతుంది. దేశంలోని లైమ్ స్టోన్‌లో 30 పర్సెంట్ మన రాష్ట్రంలోనే దొరుకుతున్నది. అందువలన, సిమెంటు ఉత్పత్తి పెంచడానికి అనుగుణమైన పరిస్థితులు మన రాష్ట్రంలోనే ఉన్నాయి, ప్రొడక్షన్ పెరిగితే బ్లాక్‌మార్కెట్ ఉండదు. త్వరలోనే ప్రొడక్షన్ పెంచడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ ఫ్యాక్టరీస్ ప్రొడక్షన్‌లోకి వస్తే 68 లక్షల టన్నుల సిమెంటు మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతుంది. ఎవరితో పంపిణీ చేయించాలనే విషయం పరిశీలనచేస్తాం.

శ్రీ బి. మచ్చీంధరరావు (సికిందరాబాదు కంటోన్ మెంటు) :— సెలో సిమెంటు ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేస్తారు?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఆ వివరాలు నా దగ్గర లేవు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్) :— కొన్ని జిల్లాలకు 5 వేల టన్నులు యివ్వడానికి కారణమేమిటి? ప్రైవేట్ డీలర్స్ రు. 2'/లకు యిస్తున్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు రు. 81 లకు యిస్తున్నారు అదే సిమెంటును గవర్నమెంటు వర్క్సుకి రు. 41 లకు యిస్తున్నారు. ఈ తేడా ఎందుకు వుంటున్నది?

శ్రీ ఎం. బాగారెడ్డి :— హైదరాబాదు రూరల్ జిల్లాకు ఎక్కువ యివ్వడం ఎందుకు జరిగిందంటే దీనికి చుట్టుప్రక్కల చాల పరిశ్రమలు వున్నాయి. ఇక్కడ కన్ స్ట్రక్షన్ యాక్టివిటి చాలా వుంది అందువల్ల రంగారెడ్డి కలెక్టరుపైన ఎక్కువ వత్తిడి వుంటుంది. వారు చెప్పినట్లు ప్రైవేటు డీలరు రేటుకు, సివిల్ సప్లయిస్ రేటుకు అంత తేడా వుండకూడదు. ఎగ్జామిన్ చేయిస్తాను.

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రశ్న మీద 20 నిమిషాలుగా చర్చ జరుగుతున్నది, దీనిని బట్టి నాకు అనిపిస్తున్నదేమంటే, the question should have been answered by the Minister for Civil Supplies. Even then, Mr. Baga Reddy gallently tried to answer the question. ప్రశ్న డిస్ట్రిబ్యూషన్ గురించి వచ్చింది, మంత్రిగారు ఏదైనా అస్యూరెన్స్ యిస్తే ఇంకొక డిపార్టుమెంటువారు దానిని అమలు జరపాలి కనుక ఈ ప్రశ్నను ఇంకొక రోజుకు పోస్టుపోన్ చేస్తున్నాను. I am postponing the question and the Mnister for Civil Supplies would take up the question.

Constitution of Autonomous Body of "Children's Fund of A. P."

23—

9-20 a.m. *6261-Q.-Sri B. Ramasubba Reddy.:—Will the Minister for Women and Child Welfare be pleased to state :

(a) whether it is a fact that an autonomous body 'the Children's Fund of Andhra Pradesh' has been Constituted in the State ; and

(b) if so, the objects of the said body ?

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మీదేవి):—

(ఎ) రాష్ట్రంలో జాతీయ బాలల నిధి (ఆంధ్రప్రదేశ్) అనే స్వతంత్ర సంస్థ ఒకటి నెలకొల్పబడింది.

(బి) ఈ నిధి ఆశయాలను తెలియజేసే వివరణ సభాసమక్షంలో వుంచబడింది.

## STATEMENT PLACED ON THE TABLE

(a) To help, encourage, financially assist, foster and strengthen voluntary organisations engaged in child welfare work in the country;

(b) to review and wherever possible to guide the progress of work among children in the State and the Country on scientific lines;

(c) to arrange the holding of periodical meetings and conferences on specific problems concerning children,

(d) to appoint or depute representatives to National and International Conferences,

(e) to secure the enactment of change of laws affecting children,

(f) to promote the professional training of child welfare workers and encourage their employment,

(g) to raise funds and to do such other things as incidental or conducive to the attainment of the above aims and objectives.

శ్రీ ఎం. ఓంకార్:— లక్ష్యాలు సభా సమక్షములో వుంచారు. దీని కోసం వున్న ఆర్గనైజేషనల్ సెట్ అప్ ఏమిటి? ఇనీషియల్ కేపిటల్ ఎంత? ఎంత ఇన్వెస్ట్‌మెంట్, దీనికి వున్న వనరులు ఏమిటి?

శ్రీమతి ఎం. యస్. విజయలక్ష్మీదేవి:— ఈ నిధికి ఫండ్స్ రెయిజ్ చేయడానికి నిర్దుష్టమైన కార్యక్రమాలను తీసుకోనడం జరిగింది. ప్రధానంగా కృష్ణలీల, సూరదాస్ నాట్యబాలేట్‌ను ప్రవేశపెట్టి తద్వారా సుమారు 10 లక్షలు సేకరించడం జరిగింది. స్కూల్ చిల్డ్రన్‌నుంచి స్పెషల్ ఫీజు వసూలు చేయడం ద్వారా 9 లక్షల 87 వేల 920 రూపాయలు సేకరించడం జరిగింది. వేంకటేశ్వర విలాసము ద్వారా రు. 5,84,587 లు సేకరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పంపిన ఇంటర్నేషనల్ ఇయర్ సీల్స్‌ని విక్రయించడం ద్వారా రు. 4,00,000 లు సేకరించడం జరిగింది. మొత్తం మీద ఈ నిధికి సుమారు రు. 35,10, 272 కలెక్టు చేయడం జరిగింది. ఏ కార్యక్రమాలకు కేటాయించారు అని అడిగారు. సుమారు 16 జిల్లా కేంద్రాలలో బాల భవన్‌లు, బాల కేంద్రాలను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం తీసుకొన్నది. అందులో 14 జిల్లాలలో 14 బాల కేంద్రాలు, బాల భవన్‌లు ఓపెన్ చేయడం జరిగింది. యింకా 4 లక్షల చిల్లర మొత్తం వుంది. దానితో కొత్తగా 2 ప్రొపోజల్స్‌ని చేపట్టబోతున్నాం.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— శిశు సంక్షేమ కార్యక్రమంలో చిన్న అభివృద్ధి అనుకొన్నాను. కాని పెద్ద మొత్తాలతో కూడిన కార్యక్రమంగా కన్పిస్తున్నది. ఇందులో దేశంలో శిశు సంక్షేమ కార్యక్రమంలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేయడం, ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం అందచేయడం, పోషించడం, బలపరచడం అని బ్రహ్మాండమైన ఆబ్జెక్టివ్స్ పెట్టారు. ఏ సంస్థలకు ఏ విధంగా ఎప్పుడు సహాయం చేస్తారు? ఈ సంస్థలను

ఎవరు నిర్వహిస్తున్నారు. అది కార్పొరేషనా ? ఆటోనమస్ బాడీయా ? దానికి ప్రభుత్వానికి వున్న సంబంధము ఏమిటి? వాటికి బాలల సంక్షేమం కోసం పాడుపడుతున్న సంస్థలతో వున్న సంబంధం ఏమిటి ?

శ్రీమతి ఎం. యస్. విజయలక్ష్మీదేవి:— చిల్డ్రన్ ఫండ్ కు ఒక స్టేటు లెవెల్ కమిటీని నెలకొల్పడం జరిగింది. దానికి అప్పటి మంత్రిణి శ్రీమతి రోడామిస్త్రీ గారు చైర్మన్ గా వుండిరి. ప్రస్తుతం వారే చైర్మన్ గా వుండడం జరిగింది. ఇంతవరకు నిర్దిష్టముగా ప్రత్యేకించి స్వచ్ఛంధ సంస్థలకు ఈ నిధినుంచి మంజూరు చేయడం జరగలేదు. ముగ్గురు బాలురకు స్వల్పంగా సహాయం చేయడం జరిగింది. నిర్దేశింపబడిన ఆబ్జెక్టివ్స్ ప్రకారం శిశు సంక్షేమాన్ని చేపట్టే స్వచ్ఛంద సంస్థలకు తప్పకుండా దీనినుంచి సహాయం అందచేయడానికి కమిటీ సిద్ధంగా వుంది.

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనపర్తి):— ఈ శిశు సంక్షేమ సంస్థ దగ్గర పిల్లలకు పోలియో వాక్సిన్ వేయించే ప్రతిపాదన ఏమైనా వున్నదా ?

శ్రీమతి ఎం. యస్. విజయలక్ష్మీదేవి:— అది ప్రత్యేక ప్రశ్న. దానికి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాం తప్పకుండా అందచేయడానికి సిద్ధముగా వున్నాం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— దీనిలో ఒక ప్రధాన లక్ష్యం చేర్చబడలేదు.

"To make one of the dropped Ministers is the Chairman of the Committee."

శ్రీ వడ్డె రంగారావు:— శిశు సంక్షేమం చాల చక్కని మాట కాని చిన్న పిల్లలకు సప్లయి చేస్తున్న పాలలో వెన్న లేదు. ఎందుకూ పనికి రావు. దానివల్ల జబ్బులు వస్తున్నాయి. మంచి ఆహారం యిచ్చి పిల్లలు బలముగా తయారవడానికి మార్గం అన్వేషిస్తారా ?

శ్రీమతి ఎం. ఎస్. విజయలక్ష్మీదేవి:— గౌరవ సభ్యుల సూచనను దృష్టిలో పెట్టుకొని అందచేస్తామని మనవి చేస్తున్నాను.

## Declaration of Lay-off in Anakapalli etc., Coop., Sugar Factories

24—

* 6504—Q.—Sri P. Janardhan Reddy:—Will the Minister for Sugar Industries be pleased to state:

(a) whether it is a fact that as per the directions of the Director of Sugars, lay off has been declared in Cooperative Sugar Factories of (1) Anakapalli (2) Bhimaddole (3) Palakol (4) Bhiminghee (5) Cuddapah (6) Reniganta (7) Kovvur;

(b) the manner in which they made any arrangements to pay compensation to workmen during lay—off;

(c) the steps taken to improve the cane—growing area;

(d) the incentives given to the cane-growers and the rates paid to them in other States;

(e) the rate for sugar cane fixed by the Central Government;and

(f) the rates paid by different sugar factories to the cane—growers?

చక్కెర పరిశ్రమల శాఖ సహాయమంత్రి (శ్రీ టి. బాలగౌడ్):- (ఎ) గేదండి సమగ్ర ఆర్థిక చర్యలలో ఒక భాగంగా ఫ్యాక్టరీ యజమాన్యం లేఆఫ్ విధించవలెనన్న నిర్ణయాన్ని తీసుకున్నది.

(బి) హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం రేణిగుంట, కడప, పాలకొల్లు సహకార చక్కెర ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పనివారలకు వారి వేతనాలలో 80 శాతం చొప్పున ఇవ్వబడింది. భీమడోలు ఫ్యాక్టరీ వారు, కూడా లేఆఫ్ కాలంలో పనివారలకు 80 శాతం వేతనం చెల్లించబోతున్నారని కార్మికశాఖ కమీషనరుకు తెల్పారు. అనకాపల్లి ఫ్యాక్టరీ యజమాన్యానికి, పనివారలకు మధ్య లేఆఫ్ నష్ట పరిహారం చెల్లింపు విషయంలో ఒక ఒప్పందం కుదిరింది. కోవూరు ఫ్యాక్టరీ ఈ ఏడు గానుగ ఆడటం లేదు అందువల్ల లేఆఫ్ నష్టపరిహారం చెల్లించేటందుకు గాను ఏ నిర్ణయం తీసుకో లేదు. భీమసింగి ఫ్యాక్టరీ వారు కూడా 80 శాతం చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ప్రతిపాదించారు.

(సి) 1979-80 లో సహకార చక్కెర ఫ్యాక్టరీలకు ప్రభుత్వం రూ.50 00 లక్షల వడ్డీలేని ఋణాన్ని మంజూరు చేసింది. 1980—81 సీజను గురించి 1981లో రూ. 44,88 లక్షలను విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర సహకారా చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్యకు చెందిన అగ్రోనమిస్టు సాంకేతిక నేతృత్వం క్రింద సహకార చక్కెర ఫ్యాక్టరీల జోన్లలో చెరుకు అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి.

(డి) దీనికి సంబంధించిన వివరణ నక్షా సమక్షంలో ఉంచబడింది.

(ఇ) మరియు (ఎఫ్) పీటిపై ఒక వివరణ నక్షా సమక్షంలో ఉంచబడింది.

Statement Placed on the Table for Item (D)

1979-80 Crushing Season:

Haryana State: —The State Government fixed the cane price at Rs. 14 per quintal as against the minimum cane price fixed by the Government of India for each factory as furnished hereunder. The differnce of minimum cane price fixed by the Government of India and adhoc cane price of Rs. 14 per quintal fixed by State Government was subsidised by the State Government.

| Sl. No. | Name of the Sugar Mill | Statutory price per Qtl. notified by Govt. of India |
|---|---|---|
| 1. | The Saraswathi Sugar Mills, Yamungar | 12.65 |
| 2. | The Panipat Cooperative Sugar Mills Limited Panipat | 13.09 |
| 3. | The Haryana Cooperative Sugar Mills Limited Rohtak | 13.38 |
| 4. | The Karnal Cooperative Sugar Mills Limited Karnal | 13.53 |
| 5. | The Sonepet Cooperative Sugur Mills Limited, Sonepet | 12.50 |

Punjab State :—All the Sugar Factories in the Punjab State have paid only the minimum cane price filed by the Government of India except (i.e) M/s Malva Sugar Mills Company Limited. Dhuri which paid Rs. 14.21. per quintal as agreed price as against the minimum cane price of Rs. 12.79 per quintal. The minimum cane price fixed by Government of India to each Factory is furnished hereunder.

| Sl. No. | Name of the Sugar Factory | Minum cane price fixed by Govt. of India Rs. per Qtl. |
|---|---|---|
| 1. | Batala Cooperative Sugar Mill Limited, Batala | 16,03 |
| 2, | Morinda Cooperative Sugar Mills, Morinda | 14·26 |
| 3, | Doaba Cooperative Sugars Mills, Nawanshehr | 14.26 |
| 4. | Janata Cooperative Sugar Mills, Bhogur | 14.26 |
| 5, | Jagathjit Sugar Mills Cooperative, Limited Phawara | 14.12 |
| 6. | Malva Sugar Mills Company Limited. Dhuri | 12.79 |

Bihar State:—Government of India had fixed a statutory minimum cane price at Rs. 12.50 per quintal based on the recovery of 8.5% The State Government had not paid any adhoc cane price during 1979-80 season However some of the factories have paid higher cane price upto Rs 14.25 per quintal at factory gate from middle of February 1980 for want of cane at own initiative. The minimum cane price fixed by Government of India was Rs.12.50 per quintal and maximum price fixed was Rs. 15·59.

Uttar Pradesh;—The basic minimum cane price fixed by the Govrnment of India for 1979-80 was Rs 12.50 pe quintal linked

recovery of 8.5 The State Goverument did not Faid any adhoc cane price during 1979-80 season. However, the range of cane price actually paid by the factories during season was Rs 12.94 to Rs 22.00 per quintal in Central Uttar Pradesh, Rs 12.87 to Rs 15.68 in Ecst Uttar Pradesh. The minimum cane price fixed by Government of India was Rs 12,50 per quintal and maximum price fixed was Rs 25.88 per qtl.

STATEMENT PLACED ON THE TABLE FOR ITEMS (*c*) & (*f*).

| Sl. No. | Name of the Sugar Factory. | Rate of minimum cane price fixed by Govt. of India for 1979-80 crushing season. | Rate of cane price paid by sugar factories for 1979-80 crushing season. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | The Amadalavalasa Cooperative Agrl. & Indl. Society Ltd. Amadalvalsa. .. | 139.70 | 139.70 |
| 2. | The Anakapalli Coop. Sugar, Thummapalla Visakhapatnam. .. .. .. | 127.90 | 127.90 |
| 3. | The Etikoppaka Coop. Agrl. & Indl. Society Ltd., Etikoppaka. . .. .. | 127.90 | 127.90 |
| 4. | The Palakole Coop. Sugars Ltd., Poola walli, West Godavari District. .. .. | 125.00 | 125.00 |
| 5. | Chodavaram Coop. Sugars Ltd., Govada, Visakhapatnam. .. .. .. | 126.50 | 126.500 |
| 6. | Thandava Coop. Sugars Ltd. Payakarao-pet. .. .. .. | 127.20 | 127.90 |
| 7. | Sri Vijayarama Gajapathi Coop. Sugars Ltd. Korukonda. Vijayanagaram District. | 129.40 | 123.40 |
| 8. | The West Godavari Coop. Sugar Ltd.. Surappagudam Himadole, W. G. Dist, .. | 130.90 | 130.90 |
| 9. | The Nizamabad Coop. Sugar Ltd., Saranpur, Nizamabad District. | 157.40 | 157.40 |
| 10. | The Chittor Coop. Sugar Ltd., Chittoor. | 132.40 | 132.40 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 11. | The Cuddapah Coop. Sugars Ltd., Cuddapah | 130.50 | 130.50 |
| 12. | Sri Venkateswar Coop. Sugars Ltd., Ranigunta Chittoor District. | 125.00 | 125.00 |
| 13. | The Pinakini Coop Sugars Ltd. Rly. Feeders Road- Nellore District. | 125.00 | 125.00 |
| 14. | M/s. Andhra Sugars Ltd., Tanuku W. G. District. | 135.00 | 135.90 |
| 15. | M/s Deccan Sugar & Abkari Co. Samalkot. | 125.00 | 125.0 |
| 16. | M/S K. C.P. Ltd. Vuyyur Krishna District. | 127.80 | 127.80 |
| 17. | M/s Kirlampudi Sugars Ltd., Pithapuram E. G. District. | 125.00 | 125.00 |
| 18. | M/s Chaliapalli Sugars Ltd., Challapalli Krishna District. | 125.00 | 125.00 |
| 19. | M/s Jeypore Sugars Co. Ltd., Chagallu, E. G. District. | 142.60 | 142.60 |
| 20. | M/s Sri Saivaraya Sugars Ltd.,Chelluru *Via* Ramachandrapuram E. G. Dist. | 127.90 | 127.90 |
| 21. | M/s Sri Rama Sugars, & Indl. Ltd. Authorised Controllor, The N. S. F. Ltd., P. B. No. 5 Bobbili Vijayanagaram District. | 135.30 | 195.30 |
| 22. | M/s Sri Rama Sugars & Industries, Ltd., Authorised Controller. The. N. S. F. Ltd., Seethanagaram, Vijayanagaram District. | 145.00 | 145.00 |
| 23. | M/s Nizam Sugar Factory, Unit I & II Shakkarnakar, Bodhan, Nizamabad. | 151.50 | 151.50 |
| 24. | M/s Nizam Sugar Factory Ltd., Unit III Madhunagar, Zaheerabad Medak District. | 152.90 | 152.90 |
| 25. | M/s Nizam Sugar Factory Ltd., Unit IV Amruthnagar, Miryalaguda, Nalgonda. | 126.50 | 156.50 |
| 26. | M/s The Nizam Sugar Factory Ltd., Hindupur Unit V, Ananthapur District | 125.00 | 125.00 |

శ్రీ పి. జనార్ధన రెడ్డి:—కారణాలు ఏవైనా వర్కర్స్‌కు జీతాలు దొరకడంలేదు. షుగర్ ఫ్యాక్టరీలు పని చేయకపోవడంవల్ల ఆల్కహాల్ దొరకడం లేదని నిన్న ఎక్సైజ్ మంత్రిగారు చెప్పారు. కోపరేటివ్ సెక్టారులోని షుగర్ ఫ్యాక్టరీలు నడవకపోతే ఇబ్బందిగా వుంటున్నది కనుక లేఆఫ్ అయిన ఫ్యాక్టరీల లోని వర్కర్స్‌కు జీతాలు ఇచ్చే పూచీ ప్రభుత్వం తీసుకుంటుందా?

శ్రీ టి. బాలగౌడ్:—లే ఆఫ్ గురించి డైరెక్టరు నుండి ఎలాటి ఆదేశమూ లేదు. అక్కడి మేనేజిమెంటు వారే లే ఆఫ్ పై తీర్మానం చేసుకున్నారు. లీగల్‌గా అభిప్రాయం తీసుకున్నారు. అయినా వర్కర్స్ కోర్టుకు వెళ్ళారు. ఇంటీరియం రిలీఫ్‌గా షుగర్ ఫ్యాక్టరీల వారు వర్కర్స్‌కు 80 పర్సెంటు ఇచ్చారు. షుగర్ ఫ్యాక్టరీలకు ఇచ్చే కేన్ డెవలప్ చేయటానికి గత సంవత్సరం 50 లక్షలు, ఈ సంవత్సరం 44 లక్షల 88 వేలు ఇవ్వడం జరిగింది. కేన్ డెవలప్ అయినప్పుడు ఫ్యాక్టరీలు నడపటానికి లోపం వుండదు, అప్పుడు లే ఆఫ్ సమస్య కూడా వుండదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—కేంద్రప్రభుత్వం ఫిక్స్ చేసిన రేటు రాష్ట్రానికి, రాష్ట్రానికి తేడా వుంది. ఆముదాల వలసలో టన్నుకు 178 ఫిక్స్‌చేస్తే రైతుకు 90 ఫిక్స్ చేశారు. ఏ సంవత్సరం సప్లయి చేసిన రైతుకు ఆ సంవత్సరమే డబ్బు ఇస్తే ఇబ్బంది వుండదు కాని గత సంవత్సరం సప్లయి చేసిన రైతుకు ఈ సంవత్సరంలో కూడా డబ్బు అందచేయకపోవడం వల్ల అతడు ఈ సంవత్సరం సప్లయి చేయలేకపోతున్నాడు. ఏ సంవత్సరానికి ఇవ్వవలసిన డబ్బు ఆ సంవత్సరం చెల్లించేటట్లు చూస్తారా? కేన్ టన్నుకు పది రూపాయలు వసూలు చేస్తున్నారు. షుగర్ కేన్ పండే ఏరియాలను డెవలప్ చేయటానికి అది ఉద్దేశించినా ఎక్కడ షుగర్ పండుతుందో అక్కడ ఫ్యాక్టరీలు పెట్టకుండా రాజకీయాల ప్రాబల్యం వల్ల పలుకుబడి గలవారి ప్రాంతాలలో పెట్టటం వల్ల అక్కడ పెట్టిన ఫ్యాక్టరీలు సిక్ ఫ్యాక్టరీలు అవుతున్నాయి. ఎక్కడ వసూలు చేశారో అక్కడ కనీసం 80 పర్సెంటు ఖర్చు చేయాలని డైరెక్షన్ ఇవ్వకపోతే మొత్తం ఫ్యాక్టరీలు దెబ్బతింటాయి. ముఖ్యంగా చెరకు పండించే రైతులకు ఈ సంవత్సరం సప్లయి చేసిన కేన్ తాలూకూ ప్రాఫిట్స్ వచ్చే సంవత్సరం రేటుకు కలిపి ఇస్తే వారు పండించ గలుగుతారు. దీని గురించి ఆలోచిస్తారా?

శ్రీ టి. బాలగౌడ్:—ఆ వివరాలను నేను పరీక్ష చేస్తాను. అయినా మన రాష్ట్రంలో డ్రౌట్స్ వల్ల, వరదల వల్ల పంట దెబ్బతింటున్నది. అది కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

శ్రీ పి. సుబ్బయ్య:—వర్షాభావం వల్ల, వరదల వల్ల పంట దెబ్బతిన్నదని మంత్రిగారు చెపుతున్నారు. అనకాపల్లి, పాలకొల్లు, భీమడోలు ప్రాంతాలలో వర్షాభావం లేదు. రైతులకు ఇవ్వవలసిన రెమ్యూనరేటివ్ ప్రైస్ ఇవ్వనందువల్ల వారు బెల్లంగా చేసుకోవడం వల్ల షుగర్ ఫ్యాక్టరీలకు చెరకు సప్లయి కావడం లేదు. కనుక వారికి రెమ్యునరేటివ్ ప్రైస్ ఇప్పిస్తారా? వారు 200 రూపాయలు

అడుగుతున్నారు. వారు కోరిన 200 రూపాయలు ఇవ్వగలిగితే వారు తగినంత కేన్ సప్లయి చేయటానికి సిద్ధంగా వున్నారు. ప్రభుత్వం దీనిపై చర్య తీసుకుంటుందా?

శ్రీ టి. బాలగౌడ్ :—మన సెంట్రల్ గవర్నమెంటు 180 రూపాయలు చేసినా కూడ 18.5 వారికి యివ్వాలని నిర్ణయం చేశాము. అదనంగా వారు ఏదైనా చెరుకు ఎక్కువగా తీసుకువస్తే పది రూపాయల సబ్సిడీ యివ్వాలన్నాము. అన్ని స్టేట్సు కంటే మన స్టేటులో మాత్రం ఎక్కువగా వుంది.

Sri P. Subbaiah :—It is not correct, Sir. వారు ఒక స్టేటుమెంటు యిచ్చారు. అది కరక్టు కాదు. మన స్టేటులో ఎక్కువగా వుందన్నారు. యు.పి. లో మహారాష్ట్రలో మనకంటే ఎక్కువగా వుంది. మహారాష్ట్రలో రు. 22-50లు వుంది. మన రాష్ట్రములో ఎక్కువగా వుందని చెప్పడం చాలా తప్పు. అందు వల్ల అన్ని రాష్ట్రాలలో కనుగొని తగిన రేట్సు ఫిక్స్ చేస్తారా ?

శ్రీ టి. బాలగౌడ్ :—బీహార్ మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువ యిస్తున్నాము. ఇప్పుడు సీజన్ అయిపోతుంది. ముందుకు ఏదైనా వుంటే ఆలోచన చేస్తాము.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—అసలు క్వశ్చన్ వేరు సమాధానం వేరుగా వుంది. అనకాపల్లి, భీమడోలు, పాలకొల్లు, భీమిలి, కడప, రేణిగుంట, కొవ్వూరులలో సహకార చక్కెర ఫ్యాక్టరీల మూసివేతను చక్కెర పరిశ్రమల డైరెక్టరు యొక్క ఆదేశములననుసరించి ప్రకటించిన విషయం వాస్తవమేనా అనేది ప్రశ్న. అన్ని మూసివేయడానికి ఆదేశాలు ఎందుకు ఇవ్వబడినవి ? ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఆ చక్కెర ఫ్యాక్టరీలను మూసివేయాలని డైరక్టరు ఆదేశాలు యిచ్చారా ? రైతుల బకాయాలు చెల్లించనందుకు మూసివేయాలని డైరెక్టరు ఆదేశాలు యిచ్చారా ?

శ్రీ టి. బాలగౌడ్ :—నేను మనవి చేసినప్పుడు గౌరవనీయ విఠల్‌రెడ్డి గారు వినలేదు. డైరక్టరు నుండి ఆదేశాలు లేవు. అక్కడ వుండే మేనేజ్‌మెంటు ఆ డిసిషను తీసుకొని ఆ నిర్ణయానికి వచ్చారు. డైరక్టరు ఎలాంటి ఆదేశాలు యివ్వలేదు.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—ఏడు ఫ్యాక్టరీలలో లేఆఫ్ యిచ్చినట్లు చెప్పారు. 5 ఫ్యాక్టరీలలో లేఆఫ్ యిచ్చినప్పుడు 50 పర్సంటు ఆఫ్ దేర్ వేజెస్ యిచ్చినట్లు చెప్పారు. కొవ్వూరులో కూడ లే ఆఫ్ ప్రకటించారు. కాని అక్కడ ఏ రకమైనటువంటి కాంపెన్సేషను యివ్వలేదు. ఇది చాలా కంటెర్సం ప్రొసీజరు. వర్కర్సు కోర్టుకు వెడితే 5 ఫ్యాక్టరీలలో యిచ్చారు. కార్మికుడు కోర్టుకు వెళ్ళాలంటే కష్టం. ఇతర ఫ్యాక్టరీలలో యిచ్చినట్లుగా కొవ్వూరు మిగతా ఫ్యాక్టరీలలో యిస్తారా ?

శ్రీ టి. బాలగౌడ్ :—ఈ కొవ్వూరు ఫ్యాక్టరీ సీజన్‌లో మూడు వేలే క్రషింగ్ చేసింది. ఫైనాన్షియల్‌గా వీక్‌గా వుండడం వల్ల యివ్వలేకపోయారు.

ఎక్కువ కేన్ డెవలప్ అవుతే ముందుకు మాత్రం యీ పరిస్థితులు రావని మనవి చేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—ముందు సంవత్సరం సంగతి వారు బ్రతికి వుంటేగదా. వారు అందరు వలస పోతున్నారు. లేఆఫ్ వల్ల యితర ఫ్యాక్టరీలలో 30 పర్సెంటు యిచ్చినప్పుడు కొవ్వూరు ఫ్యాక్టరీలో ఎందుకు యివ్వరు ? ఇది న్యాయమైన విషయం, ప్రభుత్వం పరిశీలించాలి.

మిస్టర్ స్పీకర్ :—అది పరిశీలించండి.

శ్రీ పి. సుబ్బయ్య :—అది లీగల్ ఆబ్లిగేషను. లేఆఫ్ డిక్లేరు చేసినప్పుడు తప్పకుండా కార్మికులకు యివ్వడం న్యాయం. కొవ్వూరులో యివ్వలేదు. వచ్చే సంవత్సరం యిస్తామని చెప్పారు.

శ్రీ టి. బాలగౌడ్ :—ఇస్తామని చెప్పలేదు. ముందు ఫ్యాక్టరీ అభివృద్ధి కావాలని చెప్పాను. ఈ విషయం పరిశీలన చేస్తాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—5 ఫ్యాక్టరీలలో యిచ్చినప్పుడు యీ ఒక్క ఫ్యాక్టరీలో యివ్వలేదు. What is the examination ? It is a legal obligation.

శ్రీ పి. సుబ్బయ్య :—లేఆఫ్ యిచ్చినప్పుడు. It follows that they have to be paid.

Mr. Speaker :—Can the Assembly pass a decree for that ?

Sri K. Satyanarayana :—We can ask the Government to give compensation.

శ్రీ పి. సుబ్బయ్య :—లీగల్ ఆబ్లిగేషన్సును ఉల్లంఘిస్తే వూరుకుంటామా? కార్మికులకు చెల్లించవలసింది చెల్లించలేదు కాబట్టి చెల్లించాలి, చెల్లించితీరాలి. లేకుంటే కోర్టుకు పోతారు. కార్మికులను కోర్టుల పాలు కమ్మంటారా ?

మిస్టర్ స్పీకర్ :—కన్సిడరు చేయమని చెప్పాను.

Sri P. Subbaiah:—Consideration is totally different from payment.

Mr. Speaker :—Can you give the assurance ?

శ్రీ టి. బాలగౌడ్ :—లీగల్ ఒపీనియన్ తీసుకుంటే చట్ట ప్రకారం యివ్వ నక్కర లేదంటే కొన్ని ఫ్యాక్టరీల యూనియన్స్ హైకోర్టుకు వెళ్ళితే మూడు ఫ్యాక్టరీలకు యివ్వాలని కోర్టువారు డైరెక్షన్ యిచ్చారు. 30 పర్సెంటు యిచ్చారు. వీరు హైకోర్టుకు పోలేదు. గౌరవ సభ్యులు అడిగినప్పుడు నేను పరిశీలిస్తాను అని మనవి చేశాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (వెంకటగిరి) :— కేన్ ప్రైస్ 185 రూపాయలు. ట్రాన్స్‌పోర్టు సబ్సిడి, సీడ్ సబ్సిడి, ఫర్టిలైజరు సబ్సిడి యీ విధంగా ఎన్నో రకాల యిన్సెంటివ్స్ యివ్వాలనుకున్నది. యథార్థమా ? దానివల్ల కేన్ గ్రోయర్సు ముందుకు వచ్చిన విషయం యథార్థమా అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషనువారు రెండువందల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి రికమెండు చేసిన విషయం యథార్థమా ?

శ్రీ టి. బాలగౌడ్ :— గౌరవసభ్యులు అడిగినవాటికి సమాధానం, అవి అన్నీ యథార్థం.

మిస్టరు స్పీకరు :— రెండు మూడు సందర్భములలో హైకోర్టుకు పెడితే వారికి యిచ్చారన్నారు. తక్కిన వారి విషయములో అట్లా యిస్తే బాగుంటుంది కదా.

శ్రీ టి. బాలగౌడ్ :— దానిని పరిశీలిస్తామని చెప్పాను.

శ్రీ వి. సుబ్బయ్య :— ఏమిటి పరిశీలన ?

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— లే ఆఫ్ చేసినప్పుడు 50 పర్సెంటు యివ్వాలని లీగల్ అబ్లిగేషను వుంది. అలాంటప్పుడు పరిశీలించేది ఏమిటి ?

శ్రీ టి. బాలగౌడ్ :— లీగల్ ఒపీనియన్ తీసుకున్నప్పుడు యివ్వనక్కరలేదని లీగల్ ఎడ్వయిజరు చెప్పారు. దానిపైన మూడు ఫ్యాక్టరీలు కోర్టుకు వెళ్ళినప్పుడు 50 పర్సెంటు కాంపెన్సేషన్ యివ్వాలని చెప్పారు.

Sri M. Venkaiah Naidu:—Do you want others also to go to High Court and spend money ?

Sri P. Janardhan Reddy:—It is misleading the House.

Sri S. Jaipal Reddy :—The legal opinion secured was no correct.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— గవర్నమెంటు లీగల్ ఎడ్వయిజరు యివ్వనవసరంలేదని చెప్పారు, దానివల్ల యివ్వలేదు, మూడు ఫ్యాక్టరీలు కోర్టుకు వెళ్లాయి. This is legally bounded అని చెప్పారు. ఆ కోర్టు తీర్పుననుసరించి తక్కిన ఫ్యాక్టరీలకు సబ్‌సిస్టెన్స్ ఎలౌన్స్ యివ్వవద్దా ? ఇంకా పరిశీలన చేస్తామనే దానికి అర్థం ఏమిటి ? ఇప్పటికైనా ఆ కోర్టు తీర్పును యితర ఫ్యాక్టరీలకు అమలు జరిపిస్తామని హామీ ఇవ్వవలసిన బాధ్యతమంత్రిగారి మీద వుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :— విత్ రెట్రాస్పెక్టివ్ రావాలి. లీగల్ ఒపినియన్ తప్పు అని తెలిపోయింది. ఆ విధంగా లీగల్ ఒపీనియన్ చెప్పినవారి మీద యాక్షను కూడా తీసుకోవాలి.

Mr. Speaker:—The situation is very clean. దీనిని గురించి మళ్ళీ మాట్లాడవలసిన అవసరం లేదు. లే ఆఫ్ చేసినప్పుడు వారికి కాంపెన్సేషను ఇవ్వవలసిన ధర్మం ఉందా లేదా అని అడిగితే లేదని వారు ఇచ్చారు. అది కాదని

l

హైకోర్టుకు పోయారు. హైకోర్టువారు ఇవ్వాలని అన్నారు. అన్నీ క్లియర్‌గా ఉన్నాయి. కాబట్టి దానిని గురించి ప్రత్యేకంగా చర్చించవలసిన అవసరం లేదు. దీనిలో హ్యూమన్ కన్సిడరేషను కూడా ఉంది. వారిని పనినుంచి తీసివేసిన ధర్మం ఉంది.

గౌరవ సభ్యుడు :—హైకోర్టు ఇచ్చినటువంటి 30% ఇంటీరియం కాని ఫైనల్ కాదు. సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీలో లే ఆఫ్ చేస్తే ఆ ఇండస్ట్రియల్ డిస్ప్యూట్‌లో పూర్తి జీతాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. లేఆఫ్ చేసినప్పుడు వర్కర్సుకు పూర్తి జీతాలు ఇవ్వాలని ఉండగా లీగల్ ఒపీనియన్‌లో ఇవ్వనక్కరలేదని ఏ విధంగా చెప్పారు ?

Mr. Speaker:—May I suggest to the House that the Minister for Sugar Industries will sit with the knowledgable Members here and trace out the problem and decide within a week.

All The Opposition Members:— Sir, we accept this very good suggestion.

శ్రీ పి. శ్రీరామమూర్తి : —అధ్యక్షా వారి కార్మికుల సైడ్ తీసుకొని వచ్చారు. నేను అగ్రికల్చరల్ సైడ్ కూడా కొన్ని విషయాలు చెప్పాను.

Mr. Speaker:— That is why all the parties will be called for by him and they will discuss.

About the matter under Rule 329, regarding collapse of a Bridge, 8 members have given notice. Sarvasri M. Venkaiah Naidu, Ch. Vittal Reddy, D. Chinna Mallaiah; Poola Subbaiah, M. Omkar, Koratala Satyanarayana; P.Janardhan Reddy and Smt.Mallu Swarajyam These persons have already gone there and within half an hour, they will get the latest information and the Governmentwill make astatement at 12-30.

Sri M. Venkaiah Naidu:—Sir, which Minister will make a statement on behalf of the Government ?

Mr. Speaker:— Whoever is available, on behalf of the Government, he will make a statement.

## PAPERS LAID ON THE TABLE

### A. P. Land Revenue (Enhancement) Amendment Ordinance, 1980.

Sri K. Rosaiah:(Minister for Transport):—Sir, with your permission, on behaif of the Minister for Revenue, I beg to lay on the Table of the House, a copy of the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Ordinance, 1980 (Andhra Pradesh Ordinance No. 13 of 1980) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitutiou of India.

### A.P., (Agricultural Produce & Livestock) Markets (Amendment) Ordinance, 1980.

Sri Ch.Hanumaiah (Minister for Marketing, Warehousing and Weights and Measures):—Sir, I beg to lay on the Table of the House a copy of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 1980 (Andhra Pradesh Ordinance No: 11 of 1980) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

First Annual Report and Accounts on Working of Proddutur Milk Food Ltd.,

Sri B. Ramdev (Minister for Animal Husbandry & Dairy Development):—Sir, I beg to lay on the Table of the House, a copy of the First Annual Report and Accounts on the working of the Proddutur Milk Foods Limited together with the Auditor's Report and the Report of the Comptroller and Auditor-General of India for the period ended 30-9-1979 in pursuance of section 619-A of the Companies Act, 1956.

Annual Accounts of 1979-80 of A.P. State Meat & Poultry-Development Corpn.

Sri B.Ramdev:—Sir, I also beg to lay on the Table of the House, a Copy of the Annual Accounts of 1979-80 of the Andhra Pradesh State Meat and Poultry DevelopmentCorporation together with the Auditor's Report and the Report of the Comptroller and Auditor General of India for the period ended 30-9-1980 in pursuance of section 619-A of the Companies Act, 1956.

Mr. Speaker:—Papers laid.

## PAPERS PLACED ON THE TABLE.

1. Report on decision of the Business Advisory Committee on 24-2-81.

Sri G. Rajaram (Minister for Finance):—Sir, with your permission, on behalf of the Leader of the House, I beg to place on the Table of the House, a copy of the Report on the decisions ofthe Business Advisory Committee taken at its meeting held on 24-1-81

2. Enquiry Report on wrong Medical Certificates.

Sri G. Rajaram:—Sir, on behalf of the Minister for Health & Medical I also place on the Table of the House, a copy of the enquiry Report relating to the issue of wrong medical certificates at the Govt General Hospitals, Guntur and Rajahmundry, in pursuance of the assurance given by the former Minister for Medical and Health. while answering short notice question No: 2395-G of the Fourth Legislative Assembly.

Mr. Speaker:—Papers Placed.

## PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE
## LEGISLATIVE ASSEMBLY

(Vide assurance No. 1912 given by former Minister (Health & Medical) while answering Short Notice Question No. 2395-G of the Vth Session put by Sri Vavilala Gopalakrishnaiah, M.L.A.).

Sub:—Assurance—Legislative Assembly Assurance No. 1912—Regarding issue of wrong medical certificate at Govt. Hospitals Guntur and Rajahmundry—Enquiry report—Submitted.

Ref:—1. Govt. D.O.Lr.No.3474-B2/77-11, Health, dt.7-7-78.

2. D.O.Lr.No. 23201/C10/A/78, dt. 30-7-78 of the Director of Medical & Health Services, A. P. Hyderabad.

Sri Sadu Sambamurthy. M. A., L.L.B., B.E.D., Advocate, Sattenapalli has been requested to attend the enquiry in support of his allegations against certain medical officers for issuing wrong medical certificates both at Government General Hospital, Guntur and Rajahmundry in this office references Rc. No. 2696/B4/Regl./78, dt.31-1-1979, 27-2-1979 & 2-4-1979. For one letter on 31-1-1979, he replied on 9-2-79 in which he stated he did not remember in what context and the subject for which he was called for the enquiry and he wanted me to send the copies of letters of D. O. Lr. No.3474-B2/77-11, Health, dated 21-11-1978 of Joint Secretary to Government, Medical and Health Department and D.O.Rc.No. 186525/E2A/76, dt. 4-12-1978 of Director of Medical and Health Services. Accordingly he was furnished in this office letter Rc.No.2695-B4/Regl./78, dt. 27-2-79 all the records which he wanted. Even then he did not attened the last enquiry which was posted on 17-4-1979. I do not think any useful propose will be served in prolonging this enquiry. The following doctors who are involved in the case were enquired and their statements were recorded.

1. Dr. N. Venkateswara Rao, M.S., Additional Professor of Surgery, Guntur General Hospital, now Professor of Surgery, Guntur General Hospital, stated that Sri Veluguri Venkateswarlu the prisoner, was admitted on 18-8-1970 by his, the then Unit Assistant Dr. C. Muni Reddy for some abdominal complaint, and sensation of vomitting, and hiccup. Dr. N. Venkateswararao denied personal knowledge of the circumstances under which Sri Veluguri Venkateswarlu was admitted. The patient was admitted in a routig way when he was referred by the Jail Medical Officer and investigations were carried out. The patient was discharged on 31-8-1970 after 12 days in the Hospital. He denied that he admitted the case and he did not keep the patient in the hospital with any corrupt conscience or ulterior motive, by his assistants or himself. The Ex.Prisoner was treated as human being not as a prisoner.

2. I recorded statement from Dr. P. Kannaiahpanthulu who was Ex Jail Medical Officer and presently working as Deputy Civil Surgeon & Resident Medical Officer, Government General Hospital, Guntur. He stated in his statement that at the time of admission of prisoners into Government General Hospital, Guntur he was working as Civil Assistant Surgeon and Blood Bank Medical Officer, Government Hospital, Guntur and during that period he was also incharge Superintendent, Sub-Jail, Guntur. He stated in his statement that as incharge Superintendent of the Sub-Jail he had no authority to admit any patient in the Government Hospital. He used to refer the cases to the Government General Hospital to the various departments and the concerned medical officers on examinations were competent to admit the cases into the hospital if pationt deserve admission. On 18th August, he referred 14 prisoners to the hospital under escort. Sri Veluguri Venkateswarlu and Ch. Krishnabrahmam were among the 14. One was admitted by the Surgeon and the other by Cardiologist respectively. In conclusion he stated that he performed the duties of Superintendent of Sub-Jail and not beyond, and the prisoners whenever fall sick had to be referred to the Government General Hospital, Guntur for treatment as there were no in-patient facilities in the Sub-Jail at that time.

3. Dr. Y. Veerabhadrarao, Ex. Superintendent, Headquarters Hospital, Rajahmundry presently working at Elur Government Headquarters Hospital as Superintendent. He stated in his statement on 4-2-1979 at Guntur, that a patient Sri Veluguri Venkateswarlu was referred by the Jail Medical Officer on 3-9-1970 at 5-45 p.m. to the Government Headquarters Hospital, Rajahmundry. The then Duty Medical Officer admitted the case in the prisoners ward and on the next day when he went for rounds he was shown the patient. He referred the patient to the then Assistant Physician Dr. K. L. Kanth, who ordered for certain investigations and the investigations were carried out as per the Assistant Physician's instructions. Later the prisoner was also referred to the Surgical Assistant who advised some more investigations which were also carried out and the patient was discharged on 21-9-1970 after 18 days in the hospital. He stated that he was completely guided by the Assistants-one on medical side and another on surgical side, who were working under control at that time, and he was not at all responsible for the admission of the case.

4. I could not hold enquiry against Dr. P. Lakshman Rao, Superintendent of General Hospital, Guntur who was also involved in the case as he is now holding the rank of Addl. Director. As to the loss of records, I requested the present Superintendent Dr. Lakshman Rao, Government General Hospital, Guntur to send the file No. 148380/M/ 70. He gave a reply in his D.O. No. 1826-B/79, dt. 17-2-1979 in which he stated that responsibility cannot be

fixed on anybody at this stage since it is the suject concerning to the year 1970.

5. So in view of these explanations given by the doctors and also in view of the fact that Sri Sadu Sambamoorthy son-in-law of the deceased (Cheturvedula Seetharama Sastry) Ex. Surpanch, did not come to the enquiry and helped to prove that these doctors had given false certificates. I am of the opinion that the entire action in the matter can be dropped. Previously also Sri Sadhu Sambamoorthy was invited by the previous enquiry officers and he has not attended enquiry.

## ANNOUNCEMENT

### re: Panel of Chairmen

Mr. Speaker:—I am to announce to this House, that I am nominating the following members to the panel of Chairmen during this 8th Session.

Sri A. Eswara Reddy.

Sri Koratala Satyanarayana.

Sri V. Shobhanadreeswar Rao.

Sri N. Yethiraja Rao.

Srimathi Jeevaratnam Naidu.

Sri B. Seetharamaiah.

## DISCUSSION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :-అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం చాలా 10.00 a.m.
సమస్యలను లేవనెత్తి వాటి పరిశీలన కూడా చేసి చివరకు వాటి పరిష్కార మార్గాలు స్పష్టంగా, ప్రయోజనకరంగా చెప్పనందుకు చాలా విచారపడుతున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల సమస్యలను ఉటంకించడంలో, ఆ సమస్యల లోతు పాతులు చర్చించడంలో కన్నా వాగ్దానాలుచేసి పరిష్కారం చేస్తామని చెప్పడంలో చాలా స్పష్టంగా అలవాటుగానే తయారైపోయింది. ఇంతకు సమస్యల పరిష్కారం గురించి పరిశీలనచేసి ఒక శాస్త్రీయమైనటువంటి, న్యాయమైనటువంటి ప్రజలందరికి ఆమోద యోగ్యమైనటువంటి పరిష్కార మార్గాన్ని ముందు పెట్టిదానిపైన ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని కదలించి సమస్యలను పరిష్కారం చేయబోతున్నాము అని ప్రజల మనస్సులలో కలిగించే ప్రయత్నం గవర్నరుగారి ప్రసంగంలో దాదాపు మృగ్యం అని చెప్పడానికి చింతిస్తున్నాను. ప్రభుత్వ విధానాలు ఈ విధంగా కొనసాగుతూ ఉంటే ప్రభుత్వం అనేది ఉన్నది అని చెప్పడానికి వస్తుంది కాని ప్రజల దీర్ఘ కాలిక సమస్యలను, జటిలమైన సమస్యలను బాధ్యతాయుతంగా పరిశీలనచేసి పరిష్కార మార్గాలను కనుగొంటున్నామనే విషయాన్ని ప్రజల మనస్సులలో కలిగించడానికి ఈ ప్రభుత్వం పని చేయడంలేదు. ఫలితాలు మనము చూస్తున్నాము. ప్రజలలో

నైరాశ్యం. అసంతృప్తి రోజురోజుకు పెరుగుతున్నది. దీనిలో అధికార పార్టీ సభ్యులు భేదించడానికి వీలులేదు. ఇక్కడ కూడా సంఘంలో, సమాజంలో విపరీతమైన అసంతృప్తి ఒక విధమైన నైరాశ్యము ఒక అపనమ్మకం ప్రభుత్వంపైన, మంత్రులపైన రాజకీయాలపైన పెరుగుతూ ఉంది. ఇటువంటి మానసిక ప్రవృత్తి ప్రజలలో పెరుగుతూ ఉంది. అందులో ముఖ్యంగా యువకులు అంతా ఈ ప్రవృత్తితో ముందుకు వస్తూ ఉన్నప్పుడు మన దేశాభివృద్ధికి ఏ విధమైన పరిణామాలు కలుగుతాయో ఆలోచించ వలసిన అవసరం కూడా ప్రభుత్వానికి ఉంది. అయితే ఈ సమస్యలకు పరిష్కార మార్గాలు చెప్పడం కేవలం ఒక్క ప్రతిపక్షాలే చెబుతున్నాయి అని మేము చెప్పడం లేదు. అధికార పార్టీ సభ్యులు కూడా చక్కని న్యాయమైన పరిష్కార మార్గాలు ఆలోచించేవారు ఉన్నారని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఉదాహరణకు గవర్నరుగారి ప్రసంగంపైన మాట్లాడిన ఆంజనేయశర్మగారి ఉపన్యాసము పరిశీలిస్తే ఆ విషయం తెలుస్తుంది. నేను వారికి ధన్యవాదాలు చెప్పడానికి సంతోషాన్ని ప్రకటిస్తున్నాను. వారు నిజంగా చాల చక్కగా చెప్పారు. కొన్ని మౌలికమైన మార్పులు కావాలని చెప్పారు. వారు భూమి శిస్తు లేకుండా చేయాలని చెప్పారు. అది న్యాయమైనదికాదు. శాస్త్రీయమైనది కాదు దానిని తొలగించాలి అని అన్నారు. గ్రామీణ వ్యవస్థను గురించి మాట్లాడుతూ ఈ గ్రామాధికారుల వ్యవస్థ, ప్రభుత్వం చేసిన నిర్ణయాలను గ్రామాలలో అమలు పరిచే వవ్యస్థ అది ప్రజాస్వామికం అయితే తప్ప, అది పాత పద్ధతిలోనే ఉండి, విలేజి ఆఫీసర్స్ హెరిడిటరీ సిస్టములోనే అట్లాగే ఉన్నట్లయితే అక్కడ న్యాయం జరగదని చెప్పారు. దానిని సంస్కరించాలని చాల చక్కగా చెప్పారు. వ్యవసాయదారులపైన పన్నుల విషయం మాట్లాడుతూ ఒక వర్గం రైతాంగానికి ఏదో 5, 10, 15 ఎకరాలవారికి అని ఒక శాస్త్రీయమైన లిమిటు పెట్టి వారికి ఇన్‌కంటాక్సు పడకుండా చేసి ఆపైన ఉన్న భూస్వాములకు వారి ఆదాయాలపైన ఆదాయపు పన్ను వేయాలి అన్నారు. ఏదో విధంగా గ్రామీణ స్థాయిలో ధనవంతుల చేతిలోనికి వచ్చే ఆదాయంపైన పన్ను వేసి అది సమాజ అభివృద్ధికొరకు వినియోగించే పద్ధతిలో పన్ను విధానాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో పెట్టాలి అన్నారు. నేను కూడా వానిని బలపరుస్తున్నాను. గవర్నర ప్రసంగంలో గ్రామీణ ప్రజల ఆర్థిక సాంఘిక జీవన ప్రమాణాలను మెరుగ పరచేందుకు వారు మూడు మౌలికమైన ప్రతిపాదనలు చెప్పారు. కాని వాటిని ప్రవేశపెట్టి అమలు పరిచే పద్ధతిలో మార్పు రావాలని నేను ముఖ్యమంత్రిగారి మనవి చేస్తున్నాను. సమస్యలను చెప్పి పరిష్కార మార్గాలను చెప్పడం సులభమే గాని వాటి గురించి వాటికి కలిగే అడ్డంకులను వ్యతిరేకించి ఎదిరించి, ధైర్యంతో సాహసముతో దానిని వ్యతిరేకించి అడ్డంకులను అధిగమించి ముందుకు వచ్చినట్లయితే చాల సమస్యలు పరిష్కరించవచ్చు. మంచి అభిప్రాయాలు ఉన్నాయి. మంచి కోరికలు ఉన్నాయి. అట్లా చేస్తే తప్ప మార్గం లేదు అని మనకు తెలుసు. కాని ఆ దమ్ములేదు. ప్రభుత్వానికి ఆ ధైర్యము లేదు. ఇప్పటికైనా కూడా ప్రభుత్వానికి ఆ సంసిద్ధత వచ్చిందని చెప్పడానికి ఆస్కారము ఏమీ కనబడటంలేదు. గవర్నరుగారి ప్రసంగంలో మరొక చోట ఈ దేశంలో

దారిద్ర్య నిరుద్యోగాలను నిర్మూలన చేసి వాటిని రూపుమాపాలని ఆరవ పంచవర్ష ప్రణాళికలో మూడు మౌలికమైన పద్ధతులలో మేము తీసుకుంటున్నాము అన్నారు. మొట్టమొదటిది ఉన్న వనరులను ఉపయోగించుకోవడం ద్వారా గ్రామీణ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి పరచడం, నీటివనరులు, విద్యుచ్ఛక్తి సరఫరా విద్య, వైద్య ఆరోగ్య సదుపాయాలవంటి కనీస అవసరాల కార్యక్రమం ద్వారా సాంఘికాభివృద్ధి చేయడం, మూడవది గ్రామీణ పేద ప్రజలను స్వల్ప వ్యవసాయ ఉత్పత్తి విధానాల నుండి ముందు శ్రేణికి తీసుకురావడం గ్రామాలలో పారిశ్రామికీకరణ పెంచి కుటీరపరిశ్రమలను వ్యవసాయ ఆధార పరిశ్రమలను అభివృద్ధి చేయడం. ఈ మూడు కోరికలు నిజంగా చాల చక్కని కోరికలు. ఇటువంటి చక్కని కోరికలకు కొదువలేదు. అభిప్రాయాలకు కొదువలేదు. కాని వీటిని అమలు పరచడానికి మన ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? ఆరవ ప్రణాళికలో వీటికి కేటాయించిన మొత్తాలు ఏమిటి ? వాటిని అమలుపరచడానికి తీసుకున్న కార్యక్రమాలు ఏమిటి అని చూస్తే వాటిలో మాకు అనేకలోపాలు కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మౌలికమైన సమస్యలను పరిష్కారం చేయాలి. ముఖ్యమంత్రిగారు శ్రద్ధగా విని సహకరిస్తే నేను ఒకటి మనవి చేస్తాను. ఈ వేళ రాష్ట్రములో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము. కాని వాటికి ఆశించిన సత్ఫలితాలు రాని సంగతి చూస్తున్నాము. ఇన్ని వందల వేల కోట్లు ఖర్చు అవుతున్నా ప్రజలలో అసంతృప్తి, నైరాశ్యము పెరిగిపోతూనే ఇది ఎందుకు జరుగుతోంది అని ప్రశ్న వేసుకొని సమాధానము కొరకు చూస్తే ఒకేఒక సమాధానం వస్తుంది. మనం నిజంగా 10-10 a.m.
అభివృద్ధి సాధించినాము. వ్యవసాయరంగంలో అభివృద్ధి సాధించినాము. అభివృద్ధి రెట్టింపు జరిగింది. పారిశ్రామిక రంగంలో నాలుగురెట్లు అభివృద్ధిసాధించాము. కాబట్టి పారిశ్రామిక వ్యవసాయరంగంలో అభివృద్ధి సాధించలేదు అనే వాదన నేను పెట్టడం లేదు. కాని సాధిస్తున్న అభివృద్ధి ద్వారా సత్ఫలితాలు అవి సక్రమంగా సరి అయిన పద్ధతులలో అందరికిడిస్ట్రిబ్యూటు కావడంలేదు. ఈవేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఇందిరాకాంగ్రెస్ పార్టీ అనేక అవకాశాలు చేతులో ఉన్న ఈ కాంగ్రెస్ పార్టీ సాంఘిక న్యాయాన్ని చేకూర్చే మౌలికమైన కార్యక్రమాన్ని వదలుకున్నది. సాంఘిక న్యాయంలేదు. జస్టిస్ లేదు. అభివృద్ధి కొంత జరుగుతున్న మాట నిజమే అయినా సాంఘిక న్యాయం తగు మోతాదులో జరగకపోవడంవల్లనే ప్రజలలో సదభిప్రాయం కలగడంలేదు. అందువల్లనే యువకులలో నిరాశ, నిస్పృహలు రావడం జరుగుతున్నది. ఈ కోణంలో ఆలోచించి చూస్తే తప్ప సమస్యలు సరిగ్గా పరిష్కారం కావు. లేకపోతే సమస్యలు క్లిష్టతరం అవుతాయి. హింసాపూర్వక పద్ధతుల ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలనే ధోరణులు పెరుగుతాయి. దానిని పెంచిన బాధ్యత ప్రభుత్వము పైన ఉంటుంది. దానిని వేరుగా పరిష్కారం చేయలేరు. ఎందుకు రైతులు కూలీలు పోరాడుతున్నారు? ఎందుకు ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు పోరాడుతున్నారు? ఆలోచించాలి. అంతేగాని వాటిని అణచివేత విధానాల ద్వారా ప్రభుత్వం పరిష్కరించాలనుకుంటే మాత్రం అది బండి పట్టాలు తప్పిన పరిస్థితి అవుతుంది. జబ్బు ఒకటి అయితే మందు వేరొకటి వేసినట్లు అవుతుంది

తప్ప సమస్య పరిష్కారం కాదు. వస్తున్న ఉద్యమాలను, పోరాటాలను వాటికి దారితీస్తున్న ప్రజలలో పెరుగుతున్న బాధలను, వారికి జరుగుతున్న సాంఘిక అన్యాయాలను గమనించకుండా వాటిని నిర్బంధ విధానాల ద్వారా ప్రభుత్వం పరిష్కారం చేయాలనుకోవడం పొరపాటు. పారిశ్రామిక వేత్తలు లే ఆఫ్ లు, లాకౌట్ లు ప్రకటిస్తున్నప్పుడు ఏమీ చేయలేకపోతున్నారు. పైగా కార్మికులనే నిర్బంధిస్తున్నారు. భద్రతా నిర్వహణ చట్టాన్ని ఉపయోగించుకొని న్యాయాన్ని కోరుతున్న వారిని అణచివేస్తామనే ధోరణి కనిపిస్తున్నది. కానీ అది పరిష్కార మార్గం కాదని తెలుసుకుంటే మంచిది. తక్షణమే ఎలాంటి జాప్యం లేకుండా సాంఘిక న్యాయం చేకూర్చవలసిన సమస్యలపైన ప్రభుత్వం ఆలోచిస్తే తప్ప, అందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడితే తప్ప సాధించిన అభివృద్ధిలో గాని, సాధించవలసిన అభివృద్ధిలో గాని మార్పులు తీసుకురాలేరు. అనేక కార్యక్రమాలు చేయడానికి వందల కోట్ల రూపాయలు అవసరం. కాని కొన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి డబ్బు అక్కరలేదు. అయిదు, పది కోట్లు కూడా అక్కరలేదు. కానీ ఆ కార్యక్రమాలు నిర్వహించినట్లయితే సంఘంలో చక్కటి అభిప్రాయాలు వస్తాయి. వ్యవస్థాపూర్వకమైన మార్పులు కానీ ఈ స్ట్రక్చరల్ ఛేంజెస్ గురించి ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. భూసంస్కరణల విషయంలో పెద్ద యంత్రాంగాన్ని తయారుచేసి భూ సంస్కరణల చట్టాన్ని అమలుపరిచే బాధ్యతను కలెక్టర్లకు, జిల్లాస్థాయి ఆఫీసర్లకు, తాలూకా స్థాయి ఆఫీసర్లకు అప్పగించారు. కానీ అనేక రోజుల నుంచి వారు పనులు లేకుండా ఉన్నారు. వేరే పనులు వారికి అప్పగించారు. ఎన్ని ఎకరాల మిగులు భూమి పంపిణీచేశారు ? 20 లక్షల ఎకరాల మిగులు భూమి పంపిణీచేసే అవకాశం ఉంది. చట్టం వచ్చి 7 సంవత్సరాలు అయింది. 10 సంవత్సరాలు జరిగిపోతున్నది. ఈనాటికి భూస్వామ్య వర్గాలు లక్షల ఎకరాలు ప్రభుత్వ దృష్టికి రాకుండా తగ్గించుకుంటూ, దాచేసుకుంటూ పోతూనేవున్నారు, ప్రభుత్వశాఖల అధికారులు వాటిని అంగీకరిస్తూ సవరణలు చేస్తామని అంటున్నారు. ఇలా జరుగుతున్నాకూడా ప్రభుత్వం ఏమీ బాధ్యతగా ప్రవర్తించడం లేదు. గవర్నరు ప్రసంగంలో ప్రభుత్వ విధానాల గురించి చెప్పినదాంట్లో ఒక్కముక్కకూడా ఈ భూసంస్కరణల గురించి లేదని చెప్పడానికి విచారంగా ఉంది. ఎందుకు లేదు ? భూసంస్కరణలు వచ్చేశాయా ? భూసమస్యలు పరిష్కారం అయిపోయాయా ? ఎన్ని భూములు పంపిణీచేశారు ? భూస్వామ్య వర్గాన్ని మట్టించడానికి, భూసంస్కరణలను చిత్తశుద్ధితో అమలుచేయడానికి ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం ఇష్టం లేదు. అందునా అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ విషయమే మరచిపోతున్నారు. ఆయన దీని విషయములో ఏమి చొరవ తీసుకోవడం లేదు, సలహాలు ఇవ్వడం లేదు. చెన్నారెడ్డి కాలంలో వారితో ఈ విషములో ఈ విషయాలు చెపితే, మీ సలహాలు ఇవ్వండి అంటే, మేము ఒక డ్రాఫ్టు బిల్లు ఏవిధంగా భూసంస్కరణల చట్టంలో సవరణలు చేస్తే అది పేదప్రజలకు ఉపయోగపడుతుందో తయారు చేసి ఇచ్చాము. కాని ఆ సవరణ బిల్లును తీసుకురాలేదు. రెవిన్యూ శాఖకు ఇచ్చారు. న్యాయ శాఖకు ఇచ్చారు, వారంతా పరిశీలన చేసి బాగుంది అన్నారు. ఆ డ్రాఫ్టు బిల్లును క్యాబినెట్ లో కూడా పెట్టారు.

కానీ ఇప్పటికి ఆ బిల్లును సభలో ప్రవేశపెట్టలేదు. ఆ సమస్యలు లేవదీస్తే భూస్వాములతో, ధనవంతులతో పేచీ వస్తుందో అని సంకోచిస్తే సమస్యలు పరిష్కారం చేయజాలరు, ఎన్ని కోట్లు, ఎన్ని లక్షలు ఖర్చుచేసినా గాని ఈ వ్యవస్థాపూర్వకమైన మార్పులు తీసుకురానిదే.........

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి):— మూడు నాలుగు లక్షలు ఇస్తాము. మీరు చేయండి చూద్దాం.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—మీరు చట్టాన్ని అమలువరచాలి అంటున్నాను. భూములున్న వారి నుండి తీసుకుని, దాని అవసరమైన నలుగురు ఆఫీసర్లను పెట్టి చట్టాన్ని అమలువరచమంటున్నాను. దానికి సంకల్పం కావాలి. ఖచ్చితంగా అమలుపరిచే సంకల్పం కావాలి. మీ 20 అంశాల కార్యక్రమంలో ఇదిముఖ్యమైన అంశము, మీరు రోజు చెప్పే ఆ 20 అంశాల్లో మిగతా 19 అంశాలు పనికిరాని అంశాలే. ప్రభుత్వానికి ఖచ్చితంగా మనవిచేస్తున్నాను. వ్యవస్థాపూర్వకమైన చట్టాలు తీసుకురాకపోతే మీరు ఎన్నిరోజులు పరిపాలన చేసినప్పటికీ ప్రజల మనసుల్లో అవసరమైన విశ్వాసాన్ని సంపాదించుకోలేరు, మీరు ఆ కొరత తీర్చుకోవాలి. బలం మీద ఆధారపడి ఏ రాజకీయపార్టీ శాశ్వతంగా బ్రతకలేదు, వారి పార్టీ ఇంకా బలాన్ని పరిపుష్టం చేసుకోవాలి. వారు సరైన కార్యవిధానాన్ని రూపొందించుకోవాలనే ఉద్దేశంతో ఈ సమస్య యొక్క లోతుపాతులను వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదీ చేయకపోతే దేశానికి ద్రోహం చేసినట్లు అవుతుంది.

శ్రీ టి. అంజయ్య :—వారు 1948లో ఉన్న స్థితి గురించే చెపుతున్నారు ల్యాండు రిఫారమ్సు రాకముందు కొంతమంది అమ్ముకున్నారు, కొంతమంది పంచుకున్నారు. 1948లో వచ్చిన తెలంగాణా భూమి ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుని వారు చెపుతున్నారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—ముఖ్యమంత్రిగారి విలువైన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. 1948లో ఉన్న పరిస్థితి ఇప్పుడు లేదు. అనేకసార్లు భూసంస్కరణ చట్టాలు రావడం వల్ల భూస్వాములు పెద్దవారు లేనే లేరు. కాని మన సీలింగు చట్టం ఏమిటి ? 10, 15, 20 ఎకరాలు, 40 ఎకరాలు అన్నారు. సీలింగు చట్టంక్రింద 10 లక్షల ఎకరాలు, 20 లక్షల ఎకరాలు స్వాధీనము అవుతుందని చెప్పారు. ఈ భూములు తీసుకోవడం లేదు. మీరు 10 లక్షల ఎకరాలు తీసుకున్నా సమస్య పరిష్కారం కాదు. అసలు దీనిని చేపట్టడం లేదు. సాంఘిక వ్యవస్థలో మార్పు రావడంలేదు. భూస్వామ్య వర్గాలు, గ్రామాలలో పెత్తనం చెలాయించే పెద్ద రైతులు లేరని ప్రజలలో విశ్వాసం రావడం లేదు. ఈ సాంఘిక సంస్కరణ రావడానికి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలి. దానిని అమలుపరచాలి, దేశములో పెట్టుబడిదారీ వర్గాలు, మోనోపలీ కేపిటలిస్టులు ఉంటూనే ఉన్నారు. అన్ని రంగాలతోపాటు వ్యవసాయ రంగాన్నికూడా వీరు కంట్రోలు చేస్తున్నారు. మేము అనేకసార్లు ఈ విషయం చెప్పాము. నేను 10-20 a. m.

ముఖ్యమంత్రిగారి అభిప్రాయముతో ఏకీభవిస్తూ ఇప్పటికి ఒ యినా భూసంస్కరణల ప్రాతినిధ్యాన్ని గుర్తించి ఈ భూస్వాములు లేకుండా సంస్కరణచేసి ఆ చట్టాన్ని మనము ఖచ్చితముగా అమలు చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక విద్య విషయములో "విద్యావ్యవస్థను సాంఘిక పరివర్తనకు, ఆర్థికాభివృద్ధికి, ఆధునీకరణకు అనుగుణంగా తీర్చిదిద్దడమే విద్యావిధానంయొక్క ఆశయం" అని గవర్నరుగారి ప్రసంగములో చెప్పారు. ఇది చక్కని ఆశయమని చెప్పడానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు. ఈ ఆశయాన్ని పైనుంచి క్రిందివరకు అమలుపరిచి విద్యా విషయములో మౌలికమైన మార్పు తీసుకువచ్చి సాంఘికాభివృద్ధికి ఉపయోగపడేదానికి తీసుకునే చర్యలు ఏమిటి ? విద్యాబోధన ఏమిటి ? ఏ విధంగా 10, 12 ఏళ్లల్లో విద్యార్థులు దేశానికి ఉపయోగపడే యంత్రాలుగా, వ్యక్తులుగా, దేశ పునర్నిర్మాణము చేసే ఏజన్సీస్‌గా తయారుచేయడములో దాని గురించి మనము కల్పించవలసిన పరిస్థితులు ఏమిటి, విద్యావిధానములో ఎడ్మినిస్ట్రేటివ్ సంస్కరణలకు సంబంధించిన అంశాలు ఏమిటి అన్నవి ఇందులో లేవు. వాటిమీద ఆల్ ఇండియా లెవెల్‌లో ఎడ్యుకేషన్ రిఫారమ్స్‌మీద అప్పాయింటు అయిన కొన్ని కమిటీల రిపోర్టులు వచ్చాయి. ఈ రాష్ట్రములో ప్రత్యేకంగా ఏ విధంగా విద్యా విధానాన్ని సంస్కరించాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది అన్నది ఇందులో లేదు. గవర్నరుగారి ప్రసంగములో దీని ప్రాక్టికల్ బాధ్యతలు ఏమిటి అన్నది ఏ మాత్రము వివరించకపోవడం శోచనీయం.

పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ గురించి ఒక విషయం చెప్పి నేను ముగిస్తాను సిమెంటు కాని, చక్కెర కాని, ఇంకా నిత్యావసర వస్తువులయిన 5, 6, 10 వస్తువుల పంపిణీ సక్రమంగా జరగడానికి ప్రభుత్వ ఏజన్సీల ద్వారా—యన్.టి.సి. కాని, యఫ్.యఫ్.యన్‌లు కాని—ఇండిపెండెంటు డీలర్స్ లేకుండా ఈ నిత్యావసర వస్తువులు పంపిణీ చేయుడానికి మీరూ అంగీకరిస్తున్నారు, మేమూ అంగీకరిస్తున్నాము అందులో అభ్యంతరము లేదు. కాని ఆచరణలో మాత్రము క్రింది నుండి పైవరకు సక్రమంగా జరగడం లేదు. మధ్య దళారీలు అమ్ముకుంటున్నారు. చక్కెర బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముడుపోతోంది. వీటిని అరికట్టడానికి జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో, గ్రామ స్థాయిలో అన్ని రంగాల ప్రజలతో—రాజకీయ పార్టీలు, సాంఘిక కార్యకర్తలు—కూడిన సంఘాలు ఏర్పరచి ప్రభుత్వ పంపిణీకి సహాయపడే విధంగా ఏర్పాటు చేస్తే తప్పనిసరిగా బ్లాక్ మార్కెటింగు, లంచగొండితనము అరికట్టడానికి అవకాశం ఉంటుంది. ఇందులో మిడిల్ మెన్ లేకుండా, మధ్య దళారీలు లేకుండా ప్రభుత్వం ఈ సంఘాలను నియమిస్తే వీటిమీద కంట్రోలు ఏర్పడి, బ్లాక్‌మార్కెటింగు జరక్కుండా కట్టెయిల్ చేయడానికి చర్యలు తీసుకుంటేనే తప్ప, ప్రజల సహకారం తీసుకుంటూనే తప్ప ఈ ఇబ్బందులు పరిష్కారము కావు. ఇది తప్ప వేరే మార్గం లేదు.

నేను గవర్నరు గారి ప్రసంగము పైన స్వయంగా చెప్పాలంటే కాంగ్రెసు (ఐ) పార్టీ తరపున అభినందన తీర్మానము ప్రవేశపెట్టిన వారి అభిప్రాయాలతో ఏకీభవిస్తూనే, వాటిని అమలు పరిచే గ్యారంటీ, గవర్నరు గారి ప్రసంగములో

చెప్పిన దానికి ప్రభుత్వ పాలసీ కనపడడం లేదు. మా అభిప్రాయాలు అమలు పరచడానికి తీసుకోవలసిన కొన్ని ముఖ్యమైన చర్యలు-పొలిటికల్ దృక్పథముతో మార్పు తీసుకురావాలని చెప్పి ప్రభుత్వానికి తమద్వారా చెపుతూ, అలా తొందరగా మార్పు తీసుకురావడం జరకపోతే ప్రజల మనస్సులలో ఆత్మవిశ్వాసం లేకపోతే వారిలో నిరాశ, నిస్పృహ కలుగుతాయని హెచ్చరిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మచ్చీంధర్ రావు :—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగముపై ఆంజనేయశర్మగారి తీర్మానాన్ని బలపరుస్తూ తమ ద్వారా కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. గత సంవత్సరం గవర్నరుగారి ప్రసంగములో స్థానిక సంస్థలకు, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరువుతామని చెప్పడం జరిగింది. అదే విధంగా పంచాయితీలకు కూడా ఎన్నికలు అమలుజరపలేదు. ఇప్పుడు గవర్నరుగారి ప్రసంగములో దాని విషయం ఏమీ లేదు. ఇది విచారకరమైన విషయం. ఆరవ ప్రణాళికలో ఎంతో డబ్బు కేటాయించారు. రూరల్ రికనస్ట్రక్షన్‌కు ఎక్కువ ఇచ్చి ప్రాధాన్యం ఇచ్చారు. హరిజన వెల్ఫేర్‌కు, హరిజనోద్ధరణకు ఎక్కువ డబ్బు కేటాయించలేదు. అది సక్రమమైన పద్ధతిలో అమలు జరగాలి. దీని గురించి గవర్నరు గారి ప్రసంగములో చెప్పలేదు విశాఖపట్టణం ఉక్కు కర్మాగారానికి నిధులు కేటాయిస్తామని చెప్పారు. అదే విధంగా అల్యూమినియం, స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలకు చేస్తున్నారు. ప్రభుత్వం బాగానే కేటాయిస్తోంది. ఎలక్ట్రిసిటి విషయములో అధిక ఉత్పత్తి అవుతున్నా దానిని సక్రమంగా సరఫరా చేయడం లేదు. దానిని సక్రమంగా సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేయాలి. ప్రతి గ్రామానికి ఎలక్ట్రిసిటి, ఇంటింటికి బల్బు కార్యక్రమం సక్రమమైన పద్ధతిలో జరగడానికి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను, ప్రతి జిల్లాలో కనీసం 5,000 మంది హరిజనుల కుటుంబాలకు యస్‌సి ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా కృషి సల్పడం జరుగుతూ ఉందని చెప్పారు. కాని మార్జిన్ మనీ ఇవ్వడమనేది సక్రమమైన పద్ధతిలో జరగడం లేదు. 5,000 మంది కుటుంబాలకు సహాయం చేసే కార్యక్రమం కలెక్టర్లు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంతవరకు కేటాయించిన డబ్బు సక్రమమైన పద్ధతిలో ఉపయోగం జరగడం లేదు. ఇంతవరకు ఈ 5,000 హరిజన కుటుంబాలకు సహాయం అన్న కార్యక్రమం రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో 200, 300 కుటుంబాలకే లభించింది. బ్యాంకు రుణాలు కేటాయించడం లేదు. ప్రభుత్వం బ్యాంకులతో ఈ విషయం తీసుకొని రుణాలు కేటాయించేలా చూడాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. చిన్న గృహాల నిర్మాణానికి ఇస్తున్న రు. 400 సరిపోవు. 1,000 రూపాయలు చేయడం మంచి చర్య. దీనిలో సక్రమమైన పద్ధతిలో ఇళ్ళ స్థలాలు కేటాయించి ఆ డబ్బుతో యస్.సి, యస్.టి, బలహీన వర్గాల వారికి సక్రమంగా ఇళ్ళు కట్టించడానికి కలక్టర్లు తగు చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం ఉత్తరువులు ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి విషయంలో చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించిన డబ్బు సరిపోదు. ఆ డబ్బు సక్రమంగా ఖర్చుఅవుతున్నది అని

చూడడానికి సికింద్రాబాదులో సిటిజన్స్ కమిటి ఏర్పాటయింది. హైదరాబాదులోని పాత నగరం అభివృద్ధికి (ఓల్డ్ సిటి) గత సంవత్సరం గవర్నరు గారి ప్రసంగములో చెప్పిన సీడ్ మనీ విషయం ఇప్పుడు గవర్నరుగారి ప్రసంగములో చెప్పలేదు. ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి, మున్సిపాలిటికి కేటాయించిన డబ్బు ఏ డివిజన్‌కు కేటాయించిన డబ్బు ఆ డివిజన్‌లో సక్రమంగా ఖర్చు కాకపోతే ప్రజలలో ఆందోళన కలుగుతుంది. ఎన్నికలు కూడా లేవు. ఒక డివిజన్‌ది ఇంకొక డివిజన్‌లో కాకుండా సక్రమమైన పద్ధతిలో అది వాడకపోతే ఆందోళన జరిగే అవకాశం ఉంది. శానిటేషన్ బాగాలేదు, నీటి కొరత ఉంది, ట్విన్ సిటీస్‌లో మంచి నీటి కొరత ఎక్కువగా ఉన్నది. ఇకపోతే జంటనగరాలలో మంచినీటికొరత నివారణగురించి గవర్నరు
10-30 a. m. గారిప్రసంగంలో చెప్పలేదు. జంటనగరాలలో మంచినీటి కొరత తీవ్రంగా వుంది. రాయలసీమలోనే కాకుండా తెలంగాణా ప్రాంతంలోకూడా ఈ అనావృష్టి పరిస్థితులవల్ల రాబోయే ఏప్రిల్, మే మాసాలలో చాలా ఇబ్బంది కలుగుతుంది. నా నియోజక వర్గంలో కూడా మంచినీటి కొరత వున్నది. కాబట్టి కలెక్టరుగారు ప్రతి నియోజక వర్గం యొక్క శాసన సభ్యులతో మాట్లాడి మంచినీటి కొరత నివారణకు తగిన విధంగా డబ్బు కేటాయించినట్లయితే ప్రయోజనం కలుగుతుంది. బోర్-వెల్స్ వల్ల లాభంలేదు కాబట్టి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్సు అమలు చేయాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ (ఐ) కి 78 ఎన్నికలలో ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీని ఇచ్చారు. మమ్ములను ఎన్నికలలో ఓడించారు. మేము ఎన్నికలలో ఓడిపోయిన తరువాత పరిపాలనా దక్షత కలిగిన అనుభవజ్ఞులైన డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. వారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత 20 సూత్రాల కార్యక్రమమో లేక 6 సూత్రాల కార్యక్రమమో సక్రమంగా అమలుజరిపి రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకు తోడ్పడతారని మేము ఆశించాం. కాని మీకందరకూ తెలుసు, చెన్నారెడ్డిగారి ప్రభుత్వం విఫలమైన తరువాత అంజయ్యగారు ముఖ్యమంత్రి అయ్యారు. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పుడు మొదటిసారిగా శాసన సభా సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంలో నేను కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను.

(ఇంటరప్షన్స్)

నేను ఈ గవర్నరు ప్రసంగంపై కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. వారు మొదటిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి నేను చెప్పిన విషయాలను పరిగణనలోకి తీసుకొని తమ పరిపాలనను మార్చుకొనే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ప్రజకు కావలసింది చెన్నారెడ్డిగారో లేక అంజయ్యగారో కాదు. 1978లో ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్-ఐ తరఫున 175 మంది సభ్యులు శాసన సభకు ఎన్నికైనారు, తరువాత ఈ ప్రక్క నుంచి చేరినవాళ్ళు సుమారు 75 మందితో కలుపుకొని మొత్తం 250 మంది సభ్యుల బలం కలిగిన పార్టీ రెండుసార్లు ముఖ్యమంత్రులను ఎందుకు మార్చుకోవ

వచ్చిందో. అది కాంగ్రెస్—ఐ పరిపాలన ఏ విధంగా వుందో తెలియజేస్తోంది. For the last two years there is no Government in the State. Dr. Channa reddy's Government was having paralysis for some time. This Anjaiah's Government is under a starting trouble. It has yet started functioning according to me, ఎవరు ఎప్పుడు ఉంటారో పోతారో తెలియకుండా వుంది. చెన్నారెడ్డిగారు ఉంటారో తీసివేస్తారో అనే విధంగా వుండింది. విమానం ఎక్కినప్పుడు ఉంటాడనీ, దిగినప్పుడు పోతాడనీ - ఈ విధంగా డైరెక్షన్స్ ఇవ్వడం వల్ల 1979 నుండి రాష్ట్రంలో పరిపాలన కుంటుపడి రాష్ట్రంలో అస్తవ్యస్థ పరిస్థితికి దారి తీసింది. చెన్నారెడ్డిగారు పోయారు. అంజయ్యగారు వచ్చిన తరువాత మళ్ళీ పరిపాలన సక్రమంగా సాగగలదనీ, ప్రజలయొక్క ఆకాంక్షలు వారు నెరవేర్చగలరనీ మేము ఆశించాము. ఎందువల్లనంటే వారు సామాన్యమైన కార్మికుడి స్థాయి నుంచి పైకి వచ్చారు. తాను సామాన్యమైన కుటుంబం నుండి పైకి వచ్చానని అంజయ్యగారు కూడా చెప్పారు. వారి హయాములో ప్రతిపాదించి ప్రజల శ్రేయస్సుకు పాటుపడతారని నాలాంటి వారెందరో ఆశించారు. కాంగ్రెస్-ఐ ప్రభుత్వాలుగల ఏ ఒక్క రాష్ట్రంలోగాని పరిపాలన సక్రమంగా నడిచిందని, ఈ రాష్ట్రంలో గత మూడున్నర నెలలుగా సక్రమంగా పరిపాలన నడిచిందని ఎవరైనా చెప్పగలరా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో పెద్ద సమస్య లేదు, ఈ కేబినెట్ ను ఏర్పాటు చేయడంలో నాకు సమస్య లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఫ్రీ హాండ్ తీసుకొన్నా ముఖ్యమంత్రిగారు ఫ్రీ గా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం 8 నెలలు పట్టిందా ? 20 పాయింట్స్ ప్రోగ్రామో లేక 5 పాయింట్స్ ప్రోగ్రామో నాకు తెలియదు గాని అంజయ్యగారికి మాత్రం 2 పాయింట్స్ ప్రోగ్రాం వుంది. అదేమిటంటే వేసుకోవడం తీసుకోవడం. మంత్రులను తీసుకోవడంలోనే మూడు నెలల కాలం గడిచిపోయింది. ఎక్కడా పరిపాలనలో ఏ ఇబ్బంది రాలేదు, రాజారాంగారు పర్యటనలో వున్నారని చెప్పారు. ఈ రాష్ట్రంలో మీరు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను, హృదయ పూర్వకంగా చెప్పమనండి. శ్రీకాకుళం జిల్లాలో వరదలు వచ్చినప్పుడు అక్కడికి ముఖ్యమంత్రిగారు వెళ్ళారు కాని నెల్లూరులోనూ, రాష్ట్రంలోని పెక్కు జిల్లాలలో కరువు విలయతాండవం చేస్తుంటే అక్కడ ప్రజల పరిస్థితిని తెలుసు కొనడానికి ఎందుకు పర్యటన చేయలేదు ? Is it not his minimum responsibility to go around Rayalaseema, Nellore and Prakasham districts ?

(Interruptions from Treasury Benches)

(Dr. V. Sivaramakrishnaiah and other Members rose to speak)

Sri M. Venkaiah Naidu :—(To Dr. V. Sivaramakrishnaiah) You need not come to the rescue of Mr. Anjaiah. He is capable of defending himself.

మిస్టర్ స్పీకర్ :—ఎవరికైనా పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుంటే నేను అనుమతిస్తాను.

Sri A. Veerappa :—What he says is not correct.

Sri M. Venkaiah Naidu :—According to me it is correct and according to Mr. Veerappa it is not correct.

డాక్టరు ఆర్. యం. మనోహార్ :— తెలంగాణాలో పర్యటించ లేదని ఎట్లా చెపుతారు? మహబూబ్ నగర్ వెళ్ళారు.

Sri S. Jaipal Reddy :—He went to Delhi more times than any other part of the State.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రతిపక్ష సభ్యులు తమరు ఇచ్చిన సమయంలో మాట్లాడుతున్నప్పుడు పాలకపక్షం వాళ్లు జోక్యం కల్పించుకున్నట్లయితే సభ జరగదు కాబట్టి దయచేసి మీరు స్ట్రిక్టుగా ఆర్డర్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :—ప్రతిపక్ష సభ్యులు కూడా ఇన్సినుయేషన్ చేయవద్దు.

శ్రీ యం. ఓంకార్ :—ముఖ్యమంత్రిగారి పేరు ఎత్తకుండా, పర్యటన చేయలేదని చెప్పకుండా, పరిపాలన విఫలమైందని చెప్పకుండా ఇంకేమి చెప్పాలి?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—పార్లమెంటరీ భాషను నేను ఉపయోగించనప్పుడు వారు అభ్యంతరం తెలపవచ్చు. వారు బయట చెన్నారెడ్డి గారి మీద వాడిన మాటలు మేము వాడడంలేదు. I am within my limits. I am also from a drought-affected area, I am also having contacts with Ongole which is more drought-affected. మీ ఊరికి వచ్చి ఉండవచ్చు. మీ ప్రాంతానికి వచ్చి వుండవచ్చు. నేను చేప్పేది ఏమిటంటే At the same time there are certain parts in Telangana and Rayalaseema where the Chief Minister has not gone. Delhi is more important than Rayalaseema and Prakasam districts. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే ఇట్లా కాలక్షేపం జరిగింది, ఇప్పుడు మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసారు, సైజును తగ్గించారు. I am appealing to the Chief Minister to search his conscience whether he has gone to all areas which are affected by drought. After all he is like father of a family. Every children expects the father to come and console him. The Chief Minister has miserably failed in his responsibility.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పారు గర్వంగా, నా మంత్రివర్గం ఎయిర్ బస్ అని. ఎయిర్ బస్కు కావలసిన రన్ వే ఆంధ్రప్రదేశ్ కు ఉన్నదా లేదా అని ముఖ్యమంత్రి ఆలోచన చేయవలసిన అవసరం లేదా? ఢిల్లీలో వారు చెప్పారు కాబట్టి తగ్గించారు అని మళ్లీ చెప్పారు. He is more charitable to his colleagues. I am happy, but at the same time ఎయిర్ బస్ పోయి సూపర్ డీలక్స్ తయారైంది. Andhra Pradesh cannot affored Super Delux bus ఆంధ్రప్రదేశ్ లో ఉన్న

కరువు పరిస్థితులకు, మనకు ఉన్నటువంటి యిబ్బందుల దృష్ట్యా ఆర్డినరి ఎక్స్ ప్రెస్ బస్సును మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితులే లేని సమయంలో 61 నుంచి తగ్గించినా 45 మంత్రులను కూడ ప్రస్తుతం భరించలేరు. ఆంధ్రప్రదేశ్‌లో తాజా అంచనాల ప్రకారం ఒక్కొక్క మంత్రికి నెలకు 40 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది. 10-40 a. m. మూడు టెలిఫోన్లు, ముగ్గురు పి. ఎ. లు. డ్రైవర్లు, మాలీలు, ఝుంకా యితర స్టాఫ్ మొత్తం 25 మందికి 40 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది. దీనితోపాటు 1500 రూపాయలు రెంట్ ఫ్రీ ఎకామడేషన్, ఫర్నిచర్. ఎంత ఖర్చు పెట్టుకున్న దాని గురించి సీలింగ్ లేదు. ఈ పరిస్థితిలో శాలరి, ఎలవెన్స్‌లు, పెట్రోల్ యివన్ని 5 వేల రూపాయల వరకు పోతుంది. టెలిఫోన్ బిల్, స్టాఫ్ మీద పెట్టే ఖర్చు 40 వేల రూపాయలు పర్ హెడ్ ఖర్చు పెడితే 42 మంది మంత్రులను భరించగలమా లేదా అని ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను. అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటి స్పష్టంగా చెప్పింది అది వారు చూశారో లేదో తెలియదు. The Running of the Government involves the interest of millions of people. The team which constitutes the ministry should, therefore, be comprised of ablest persons available in the party which has to form the Government. Great discretion and judgement have to be exercised in the constitution of Council of Ministers. In view of the group rivalries there is a tendency to accommodate as many partyman as possible without reference to the quality of persons and the needs of administrations. This leads to deterioration in standard and unwieldiness of ministry adversely affects the administration. The Chief Minister should, therefore, accommodate all legitimate interests subject, only to the overall consideration of merit, ability and experience of the persons. అని స్పష్టంగా ఎడ్మినిస్ట్రేషన్ రిఫారమ్స్ కమిటి. హనుమంతయ్య గారి కమిటిగాని వై బి. చవాన్ కమిటి వారు గాని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ విషయాలు మంత్రివర్గం ఏర్పాటు చేసేటప్పుడు పరిగణనలోకి తీసుకొన్నారా? ఎవరిని మంత్రిగా వేసుకుంటారో ముఖ్యమంత్రిగారి యిష్టం. According to the Constitution also, he is entitled to appoint people of his choice, but as an Opposition leader I have every right to comment that there are shortfalls and shortcomings in his ministry ఇంత టైమ్ ఎందుకు పట్టిందని ఆలోచనచేస్తే మార్గదర్శక సూత్రాలు, గైడ్‌లైన్స్ కాదు. ఈ మంత్రివర్గంలో కొద్దిగా నీతి నిజాయితీతో ఎవరైన ఉన్నారేమోనని తెలుసుకొని తీసివేయడం జరిగింది. అందు కోసం యింత టైమ్ పట్టింది. వై. వెంకటరావు, నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి వారి పట్ల మాకు మోజు లేదు. కాంగ్రెస్ వారు కాంగ్రెస్‌వారే. విమర్శ లేకుండా హౌస్‌లో నడుపుకొనే మంత్రులను తీసివేశారు. స్టాండర్డ్ ప్రకారం ప్రూవ్ చేశామని నమ్ముమంటారా? ముఖ్యమంత్రిగారు చెప్పారు. They have either sub-standard or double-standard. The Chief Minister said that he will provide a corrupt-free Government ఏనంటించాము, కన్‌గ్రాట్యులేట్ చేశాము. ఫాలో అప్ యిచ్చినారా.

You take the follow up action, Institute an inquiry against Dr. Chenna Reddy and his colleagues చెన్నారెడ్డిగారిపైన, వారి మంత్రివర్గ సహచరులపైన మీ పార్టీ వారి రాష్ట్రపతికి ప్రధానమంత్రి ఇందిరాగాంధిగారికి 51 ఆరోపణలు చేసి వ్రాసి యిస్తే వాటిని త్రొక్కి పెట్టుకొన్న వారు న్యాయమైన పరిపాలన యిస్తారని అంటే నమ్ముతుంటారా? విచారణ వేయలేదు. వారి మీద ఆరోపణలు ఉన్నాయి. లక్షల లక్షల రూపాయలు కాజేసినట్లు వారి పార్టీ సభ్యులే యిచ్చినారు. They are ruling the State. It is not Mr. Anjaiah who is ruling the State. It is the coterie around Chief Minister that is ruling the State. It is some vested interests who are around the Chief Minister they are ruling the State. ఒక ఉదహారణ యిస్తాను. ముఖ్యమంత్రిగారికి తెలిసి ఉండదు నెల్లూరులో సింహపురి సూపర్ బజార్‌లో ఆయిల్‌లో 75 పర్సెంట్ కల్తీ చేసి అమ్ముతున్నారనే ఆరోపణ వచ్చినది. విచారణ చేశారు. కెమికల్ ఎగ్జామిన్ చేశారు. కన్‌ఫరమ్ అయింది. ఒక మంత్రిగారు కేస్ విత్‌డ్రా చేయాలని విత్‌డ్రాయల్‌కు అప్లికేషన్ పెడితే జడ్జిగారు ఒప్పుకోలేదు. నేను కాల్ ఎటన్షన్ పెడితే హామి యిచ్చారు. విత్‌డ్రా చేయమని. G. O. Rt. No. 347 dt. 24—11—1980. C. C. No. 22/80. నెల్లూరు మహిళా సూపర్ బజార్‌లో కల్తీ నేరం యొక్క కేసు ఉపసంహరించుకొన్నారు. ప్రభుత్వ ఉత్తరువులు జారీ చేయడం అయింది. కల్తీ కేసును ఉపసంహరించుకొని లంచగొండితనాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తూ ఉన్నారు. ఇది ముఖ్యమంత్రిగారికి తెలిసి నడుస్తున్నదా? తెలియక నడుస్తున్నదా? Let the Chief Minister clarify whether the G.O. was issued in consultation with him? If he says yes, he is guilty of corruption; If he says no, it amounts that the Administration is running without his knowledge. ఇంకొక ఉదహారణ చెపుతాను. సింగరేణి కాలరీస్‌లో అతనిని మార్పించమని చెప్పాము, ఆయన ఐ.ఎ.ఎస్ ఆఫీసర్. కోర్టు క్రిమినల్ కేసులో కన్‌విక్టు చేసినది. బొంబాయిలో ఆయన తనయొక్క కూతురు ఎగ్జామినేషన్ పేపర్స్ టాంపర్స్ చేశారని కన్‌విక్టు అయినారు. This Government have given instructions not to proceed with the case. అధికార దుర్వినియోగాన్ని, లంచగొండితనాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అనుకోమంటారా, ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని అనుకోమంటారా? నేను చెప్పడమే కాదు, రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా లేదా? 45 మందిని మంత్రులను చేశారు. Pople are satisfied. Mr. Amruth Rao announced that he is going on fast if he is not appointed as Minister. Immediately, the Chief Minister announced that he will make him as Chairman of a Corporation.

శ్రీ టి. అంజయ్య :—ఇవన్నీ పద్యాలా? ఏ కార్పొరేషన్‌కు చేసినాను, ఎక్కడ చేసినాను ?

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—నేను చెప్పినది వారికి అర్థం కాలేదు, ఈనాడు డిశంబరు 14, 1980 లో వార్త వచ్చినది. అర్హతలు ఉన్నా తాను హరిజనుడు కావడంవల్లే తనకు ముఖ్యమంత్రి పదవి లభించలేదని

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అన్నారు. అని. దామోదరం సంజీవయ్య హరిజనుడు అని మనవి చేస్తున్నాను. జగన్నాథపహాడియా హరిజనుడు. ఆయన సర్టిఫికెట్స్ ఏవో వీరు చెప్పినది నాకు అర్థంకాలేదు వెంకటస్వామి గారు అవిధంగా చెపితే రాజారామ్‌గారు యింకో విధంగాచెప్పారు. Where is the Cabinet? The Chief Minister himself is the Cabinet. We have been made a laughing stock. Let the people draw their own conclusion. Is there any Governement? Is there any party disciplinel is there any Cabinet discipline? Is a Minister not subordinate to the Chief Minister? వారు యింకా దారుణంగా విషయాన్ని చెప్పడం జరిగింది. రాజారాంగారి విషయం చెప్పి యింతటితో వదలి వేస్తాను. వారు భువనగిరిలో మున్నూరుకాపు మహాసభలో మాట్లాడుతూ చెప్పారు. అధికారం చెన్నారెడ్డి, వెంగళరావు చేతులలో యిప్పుడు రామకృష్ణారెడ్డి చేతులలో పెట్టి నాకేమి యిస్తావు నాకేమి యిస్తావు అని తిరిగితే లాభం లేదని అన్నారు. ఈ రామకృష్ణారెడ్డిగారు ఎవరో తెలియదు. ఆంధ్రపత్రిక — భువనగిరి— జనవరి 11 వతేదీన పేపరులో వచ్చినది. రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి మీద ఏ విధమైన అభిప్రాయం ఉంటుంది there are many Minister who are talking like this. Nobody is controlling them. This is the disipline. ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందరు ఢిల్లీ రావద్దు అని, వారు విమానం ఎక్కుతమందే ముందు సీట్లలో వీరు కూర్చుని ఉన్నారు.

అధ్యక్షా, మిగతా విషయాలలోకి పోకుండా అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఏమి చెప్పారో మీ దృష్టికి తీసుకువస్తాను. అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే కొత్త సాంప్రదాయాన్ని ప్రవేశ పెడతామన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రిగా వున్నవారు సంజయ్‌గాంధి మరణించిన సమయంలో అసెంబ్లీని వాయిదా వేస్తే, అంజయ్యగారు కిసాన్ ర్యాలీ సందర్భంగా అసెంబ్లీని వాయిదా వేశారు. ఇదేనా వారు ప్రవేశపెట్టదలచుకున్న కొత్త సాంప్రదాయం? అని నేను అడుగుతున్నాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అనేకమంది మంత్రులు గైరుహాజరు అవుతూవుంటే, వీరు వచ్చిన తరువాత రెవిన్యూ మంత్రి జనార్ధనరెడ్డిగారు హౌస్‌లో వుండికూడా. టేబుల్ పై పేపర్ ప్లేస్ చేసే సమయంలో లేకపోవడం జరిగింది. ఈ విధంగా కొత్త కొత్త సాంప్రదాయాలు అమల్లోకి వస్తున్నాయి. 'Is it a good beginning you want to make? Is it the way to provide administration to the people? ఇంక పత్రికా స్వాతంత్ర్యం గురించి వీరి వైఖరి ఏ విధంగా వుందో కూడ మీకు మనవి జేస్తాను. వెంకటస్వామిగారు ఈనాడు పత్రిక విషయంలో చేసిన గలాటా మీకు తెలుసు. పత్రికా స్వాతంత్ర్యంపై చాలా విధంగా దాడి చేసి, దెబ్బ తీస్తుంటే కార్మిక నాయకులయి వుండిన ముఖ్యమంత్రిగారు దానిని నిర్ద్వంద్వంగా 10-50 a. m.
ఖండించి, పత్రికా స్వాతంత్ర్యం, కార్మికుల హక్కులు కాపాడడానికి చర్యలు తీసుకోవడంపోయి వారి వైఖరి పత్రికా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగాను, పత్రికా స్వేచ్ఛను దెబ్బతీసే విధంగా వుండడం. అన్ని పత్రికలలోను వారి

విమర్శ వచ్చింది, ఇది ఏ విధంగా వున్నదో ఆలోచించవలసి వుంది. It is a very bad tendency more especially for a person like the Chief Minister I just want to warn the Chief Minister about this particular tendency ఇది మీకుగాని, రాష్ట్ర ప్రజలకుగాని, ఎవరికిగాని క్షేమకరం కాదు. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత నాసా-నేషనల్ సెక్యూరిటీ యాక్టును దుర్వినియోగం చేయ్యం అన్నారు—But it is the same Government which has misused the NASA and arrested the N.G.Os, leader under NASA for two days అంటే భయపెట్టి బెదిరించి జైల్లో పెట్టి నేషనల్ సెక్యూరిటీ యాక్టు ఉపయోగిస్తేతప్ప మీతో చర్చలకురారని అనుకున్నారా? కార్మిక నాయకులై వుండి, ఎన్.జి.ఓ. యూనియన్ లీడరుపై యీవిధంగా ప్రయోగించారంటే మీరు ఎటు వంటి సాంప్రదాయాలు తీసుకువస్తున్నట్లు ? చెన్నారెడ్డిగారి కంటే భిన్నంగా వెళ్ల దామని అనుకుంటె అది మార్గంలో పయనించదలచుకున్నారా? ఇంక, మీరు ముఖ్యమంత్రిగా వచ్చిన వెంటనే చేపట్టిన కార్యక్రమమేమిటో కొంత ఆలోచించండి. ఫస్ట్ ప్రోగ్రాం. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫార్మేషన్ సెలబ్రేషన్స్, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణోత్సవమో అంజయ్యగారి ముఖ్యమంత్రి అవ అవతరణోత్సవమో నాకు అర్థం కావడం లేదు. (ఒక పుస్తకంచూపిస్తూ) ఈ పుస్తకం చూడండి. పశ్చిమ గోదావరి జిల్లా రజతోత్సవాలకు సంబంధించినది, ఆహ్వాన పత్రం. ఇంటర్ మీడియేట్ టెక్స్టుబుక్ కాదు, రజతోత్సవాల కొరకు ఒక పుస్తకం వేశారు. మీకు అందజేస్తున్నాను చూడండి. మిగతా జిల్లాలు మరి ఇదేవిధంగా వెయ్యడానికి పోటీపడ్డాయి. కాని పైజు కూడా చూడండి. ఆంధ్రప్రదేశ్ కొరకు అహర్నిశలూ కృషిచేసిన. రక్తం కార్చిన కాస్త తగ్గింది, ఇంక యిందులో ఏమేమి వున్నాయో, ఎవరెవరి గురించి వుందో జీవితాలు ధారపోసిన, ప్రాణాలర్పించిన వారెవరయినా వున్నారేమో చూడండి, టంగుటూరి ప్రకాశం పంతులుగారు, పట్టాభి శీతారామయ్యగారు మొదలయిన వారు తమ రక్తాన్ని చిందించిన వారెవరయినా వున్నారా? వారెవరి సంస్మరణా జరగలేదు, 25 రోజుల పాటు జరిపారు, For 25 days in every taluk head-quarters and in every district-headquarters there was no administration. Everybody was busy with the formation day. మంది పూర్వులం అంతా దీనికే తరలించి వేశారు, కార్లు, వ్యాన్లు, జీపులు అంతా దీనికి వినియోగించారు, మొత్తం డిపార్టుమెంట్సు, జిల్లా పరిషత్తు ఆఫీసుకు వెడితే, అక్కడ అంతా కూడా, ఈ ప్రోగ్రాం హడావిడిలో వున్నారు, దీపాలు వెలిగించడం, బాణా సంచా కాల్చడం, ఎందుకుబాణాసంచా కాల్చడం ; కరువు వచ్చిందనా ? మంత్రి వర్గం మారిందానా ? ఏందుకు బాణాకాల్చడం ? ఇంక, మీరు రిలీజ్ చేసిన ఎడ్వర్ టైజ్ మెంట్సు చూడండి, ఇన్ఫరమేషన్ డిపార్టుమెంటు ఈ డిపార్టుమెంటు ఎందుకు వున్నది ? అన్ని పత్రికలలోను పెద్ద పెద్ద ఎడ్వర్ టైజ్ మెంట్స్ ఇచ్చారు, అంజయ్యగారి ఫోటోలు, ఇందిరాగాంధి గారి ఫోటోలు వేసుకున్నారు, వేసుకోవచ్చు పబ్లిసిటీ లేకపోతె రాజకీయం లేదు, సరే, దీనికి ఎంత డబ్బు ఖర్చయింది ? ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఎలావుంది ? ఒకవైపు కరువుతో తీవ్రంగా బాధపడుతూ వుంది. Is this the galaxy of advertsements

Even in a paper like 'THE HINDU' it appeared. పదివేల రూపాయిలు ఒక ఇన్‌ఫర్షన్‌కు అవుతుంది. అలాంటిది, ప్రతి రోజూ ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, యువ మొదలయిన అన్ని పత్రికలలో నూ బ్రహ్మాండమైన ఎడ్వర్ టైజ్‌మెంట్సు ఇచ్చారు. పేపర్సు బాగువున్నాయి. సంతోషం.

శ్రీ టి. అంజయ్య :—ప్రజలను మీరు రెచ్చగొడుతుంటే మేము ఎడ్వర్ టైజ్‌మెంట్ ఇవ్వవలసి వస్తున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక ప్రకటన ఇచ్చారు. ఈ ప్రకటన కూడా మోసం, దగావున్నది. For the first time in the history of Andhra Pradesh he is the Chief Minister without portfolio. He is not answering in this House. Why this peculiar situarion ? Why you have given such powers to all the people ? వీరి తరపున ఒక మంత్రి జనార్ధనరెడ్డిగారు, మరొక మంత్రి అయ్యపు రెడ్డిగారు, మరి ముఖ్యమంత్రిగా వీరు ఏమి చేస్తారో తెలియదు. వీరు వారి తర పున సమాధానాలు చెబుతూవుంటారు. పరిపాలన చేసేది వేరొకరు, ఆర్డర్సు ఇచ్చేది క్రింది స్టాఫ్. ఈ విధంగా పరిపాలన జరుగుతూ వుంటే, యింక వీరు ఎందుకు? 'Why can't he be the Chief Minister. You were a labour leader and a Central Minister. Why can't he himself deal with all these subjects? ఇంతకుముందే మహిళా సూపర్ బజార్, సింహపురి గురించి మీకు మనవి చేశాను మరొక ప్రక్కన ప్రకటనలు యిస్తున్నారు, సందేశాలు ఇస్తున్నారు, పాపం, వీరి ప్రస్తుతం ఫొటో కూడ వారికి దొరకడం లేదనుకుంటాను—చిన్నప్పటి ఫొటో వేస్తున్నారు. అమలు జరుగుతున్న కొన్ని సంక్షేమ చర్యలు అని వ్రాశారు. ఇవి వరసగా చదివితే చాలా కాలం పడుతుంది. స్కాలర్ షిప్పుల మంజూరు అన్నారు, ఏప్రిల్ మొదటి తేది అని కూడ అనౌన్స్ చేశారు. దాని అమలు, అది అమలు జరుగుతుందా ? వృద్ధాప్య పింఛను అమలు జరుగుతున్నది అన్నారు, ఎక్కడ అమలు జరుగుతున్నది ? మీ నియోజకవర్గంలో, ఎక్కడ యినాసరే, ఏ జిల్లాలో, తాలూకాలో, ఎక్కడయినాసరే వృద్ధాప్య పింఛను పథకం ప్రస్తుతం ఎక్కడయినా అమల్లో వుందా ? 'Pension scheme was stopped for the last six months because of dearth of funds. దానిని మార్చి రెక్టిఫై చేసి ఉత్తర్వులు యిస్తామని చెప్పారు ముఖ్యమంత్రిగారు, ఇంక, ఈ సహకార సంఘాలకు సంబంధించి ఇచ్చిన ఆదేశాలు క్రిందకు వెళ్ళలేదు. పౌర సంఘాలు ఏర్పాటు చేశాము అన్నారు. ఎక్కడ ఏర్పాటు చేశారో మాకైతే తెలియదు, మమ్మల్ని తీసుకోలేదు, ఎక్కడ ఏర్పాటు చేశారో కూడ మాకు తెలియదు.

తరువాత, పంటల భీమా పథకాన్ని కూడా ప్రవేశపెట్టారట. అది ఎప్పుడు రూపకల్పన జరిగిందో, ఎప్పుడు అమలులోకి వచ్చిందో, దాని వివరాలేమిటో తెలియదు. ఎవరికి దాని గురించి తెలియదు. ముఖ్యమంత్రి గారికి తెలుసేమో మాకు మాత్రం తెలియదు. పేపర్సులో అమలుజరుపుతున్నట్లుగా వేశారు, ఈ విధంగా ముఖ్యమంత్రిగారు యింకా అనేక విషయాలు చెప్పారు. అందులో,

మరొక ముఖ్యమైనది—ప్రతి మంత్రి తమ ఆదాయ వివరాల ప్రకటన అంద జేయాలి అన్నారు. ఎంతమంది ఆవిధంగా తమ ఆదాయం వివరాలు అందజేశారు? ఈ విధంగా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు, ప్రకటనలు చదివితే రెండు గంట లకు పైగా పడుతుంది. అందువలన ఆ హామీలన్నీ చదవడం లేదు, కొన్ని మాత్రం ఉదాహరిస్తాను. శాసనసభలో మీకు బాధ్యత తెలియజేసే ప్రతిపక్షం వున్నది కాబట్టి కొన్ని మాత్రం సభ దృష్టికి తీసుకువస్తాను. Housing for Industrial labour-- Industrialising the State—every inch of the land will be utilised for the benefit of the people. About the special cell, where is the cell Nobody knows. Traffic jam–Is–there any transport department in the State then elections to Municipalities and Panchayat. దీని గురించి ఎవరిని అడగాలి? ముఖ్యమంత్రి గారు చెబుతారా, శేషవతారం గారు చెబుతారా? వారిప్పుడు అవతారం మార్చి పంచాయితీరాజ్ అవతారంలో కనబడుతున్నారు. పంచాయితీరాజ్‌కి సంబంధించి–ఎన్నికలు మొదట జనవరి అన్నారు, ఫిబ్రవరి అన్నారు, ఇప్పుడు జూన్ అంటున్నారు. "The Officers and Ministers should not collect funds for Municipal Elections. I accuse that in the name of Kisan Rally funds were collected, I am writing to the Chief Minister where a B.D.O., steno and a lady typist and everybody have gone. Cabberet dances were carried on in irains for Kisan Rally. అదే విధంగా, యాంటిగుండా యాక్టును రిపీల్ చేస్తామన్నారు Cabinet will meet for every 15 days. అప్పటికి ఎన్నిసార్లు కేబినెట్ మీటింగ్సు జరిగాయి? పదిహేను రోజుల కొకసారి అన్నారు, ఇప్పటికి ఎన్ని పదిహేను రోజులు గడిచాయి? Every month—and a meeting with the Leaders of Opposition—ప్రతి నెలా కంపల్సరిగా సమావేశం జరుగుతుంది అన్నారు. జరుగు తున్నాయా? ఎక్కడ జరుగుతున్నాయి? The Chief Minister's assurance is to hold monthly meeting with the staff representatives and the employees to ensure speedy redressal of their grievances. Introduction of Crop Insurance Scheme in the State. ఇదిగో, ఇక్కడ డెబ్బు కూడ ఇచ్చారు కాబినెట్ మీట్ కావడం గురించి—ప్రతి నెలా ఫస్టున, పదిహేనవ తేదీన అన్నారు. ఆ విధంగా ఎక్కడ జరుగుతున్నాయి? తరువాత—వన్ ఫామిలీ, వన్ జాబ్–అన్నారు. from 1st of December Many people lost their jobs How can you give jobs to any body? There are many people by your side రైతులకు రు. 10 లు ఇన్సెంటివ్ బోనసు అన్నారు. డిసెంబరులో చెప్పారు.

-00 a. m. జనవరిలో ఉత్తరువులు ఇచ్చారు. కానిపౌర సరఫరా శాఖ మంత్రి వెంకటస్వామి గారు స్పష్టంగా చెప్పారు—మేము ఉత్తరవులు ఇచ్చినప్పటికి జరగడం లేదని. ఆంధ్రజ్యోతిలో జనవరి 1 వ తారీఖున వచ్చింది. మంత్రి వర్గ నిర్ణయానికి అనుగుణంగా చేయాలంటే అదనంగా రెండు కోట్ల రూపాయిలు చెల్లించవలసి ఉంటుంది. It is a bold step. I appreciate the Chief Minister on behalf of the garmers of Andhra Pradesh. డిసెంబరులో / నిర్ణయం తీసుకున్నప్పటికి ఇన్ని వారాలుగా ధాన్యం కొనుగోలు

కార్మిక శ్రీమాలు స్తంభించిపోయాయని వెంకటస్వామి గారే చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు స్తంభించపోవడానికి కారణం ఏమిటి ? అందుకు చెల్లించ వలసిన డబ్బు కేటాయింపు లేకపోవడమేనని వారే చెప్పారు. పౌర సరఫరా శాఖ మంత్రి, జాయింటు డైరక్టరు, డైరక్టరు మురళీకృష్ణ గారు కూడా ఉన్నారు ఆ సందర్భం లో. దీనినిబట్టి ప్రభుత్వం ఎట్లా నడుస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. పబ్లిక్ ఎమినెంటు పర్సన్స్‌తో ఎడ్వైజరీ కౌన్సిలు ఏర్పాటు చేస్తాం అన్నారు అంజయ్య గారు నోట్ చేసుకోకపోయినప్పటికి వారి సెక్రటరీ గారైనా నోట్ చేసుకుంటా రని అనుకుంటాను.

"To constitute an Advisory Committee of eminent men. Where are the eminent men? Where is the Advisory Committee? Where is the advise? Is it the advise to withdraw the Simhapuri Mahila Super Bazar case Session of the Assembly will be meeting in December for 15 days–D ccan Chronicle dated 7-11-1980. He said in the Press Conference. He also said about the faire insurence scheme in the State. కాజువల్ లేబరు తీసివేస్తాం అన్నారు. ఇంతవరకు లేదు People Committees at all levels - it has not taked shape upto now ఫిజికల్లీ హాండికాప్డ్‌కు ఉద్యోగాలు ఇస్తామని ఈ ఎడ్వర్టయిజ్‌మెంట్‌లో చెప్పారు. ఏమీ అమలు జరగడం లేదు. Job gaurantee for farm labour will be finalised implemented soon' Hindu d/21.11.80. Where are the workers in the Management? It is a good one but where is it implemented? Nobody knows. గాంధీ హాస్పటలును ముషీరాబాదు జైలుకు మారుస్తాం అన్నారు, ఆ విధంగా జరిగే అవకాశం లేదని నిన్న మంత్రి గారు కౌన్సిలులో చెప్పినట్లు ఈ వేళ పేపరులో వచ్చింది. లేడి హైదరీక్లబ్ గాంధీ మెడికల్ కాలేజికి ఇవ్వడం విషయం ఏమైనదో తెలియదు. ఆ అభిప్రాయంతో హనుమయ్య గారు ఏకీభవిస్తారో లేదో తెలియదు. ఉన్న మార్కెటింగు కమిటీలు డిజాల్వ్ అయిపోయి నో-మాన్స్ లాండ్‌గా ఉన్నాయి. "Ordinance will be promulgated to nominate Members to the Marketing Committees in stead of elections-Chief Minster said" Deccan Chronical dated 2-12-80. గుర్రపు పందేలను అదుపు చేస్తాం అన్నారు. గుర్రపు రేసుల సంగతి ఎట్లా ఉన్నా మంత్రి పదవులకు రేస్ జోరుగా ఉంది. ఈ పరిస్థితులలో రాష్ట్రంలో క్రమమైన పద్ధతిలో పరిపాలన జరుగు తోంది అంటే ఏమి అనుకోవాలి? నా దృష్టిలో పరిపాలన లేదు. శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. 7వ జనవరిలో ఆంధ్రప్రదేశ్‌లో 6 ఆర్. టి. సి. బస్సులను 4 ప్రవేటు బస్సులను దారిలో దోపిడీ చేసిన విషయం వారి దృష్టికి రాలేదా ? గుంటూరు హైవే మీద రాబరీ జరిగితే పోలీసులు ఏమిచేస్తున్నారు ? మహిళల మీద అత్యాచారాలు పెరిగిపోయాయి. అశ్వారావు పేటలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్కడ గెస్ట్‌హౌస్‌లో ఒక అమ్మాయిని రేప్ చేసాడు. బి. టి. ఎల్.ఎన్. చౌదరి గారి అనంతపురంలో శర్మ అనే ఎక్సైజ్ సూపరింటెండెంటు కుమార్తె, 18 సంవత్సరాల యువతిని, పోలీసు డిపార్టుమెంటు వారు తీసుకువెళ్లి,

మానభంగం చేసి వక్షోజాలు కోసి రైల్వే ట్రాక్ మీద పడవేస్తే రైలు ఆపి రైల్వే పోలీసు వారికి హాండోవర్ చేయడం జరిగితే పోస్టుమార్టం కూడా చేయకముందే శవాన్ని పోలీసువారు దహనం చేయించారంటే మహిళలకు రక్షణ ఎక్కడ ఉందని అడుగుతున్నాను. వరంగల్లు సభ్యులు యతిరాజారావు గారు స్టేటుమెంటు ఇచ్చారు. పోలీసువారు కంప్లయింట్ ఇచ్చినప్పటికి తీసుకోవడం లేదని.

శ్రీ ఎన్. యతిరాజారావు :— వారు వారు ఎడ్వర్టయిజ్ చేయనక్కర లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆ స్థితికి నేను ఇంకా దిగజారలేదు. I am just making a point out of your point. గోవర్ధన రెడ్డి గారు నల్గొండలో జరిగిన వాటి గురించి స్టేటుమెంటు ఇచ్చారు. వారిమీద జరిగితే అట్రాసిటి. మామీద జరిగితే అట్రాసిటీ కాదు. తగిలినప్పుడు కాని దాని వగతి తెలియదని సామెత ఉంది. ధరలు పెరుగుతున్నాయి క్రైమ్ రేటు పెరుగుతోంది. శాంతి భద్రతలు లేవు రాష్ట్రంలో పోలీసు డిపార్టుమెంటు పూర్తి పాలిటిక్సు తీసుకుంటున్నది. ఈ పరిస్థితి మారుస్తారా, మార్చడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.కరప్ట్‌గా ఉండి మీ చుట్టూ చేరిన వారిని అందరిని దూరంగా పెట్టగలరా?ఆ విధంగా పెట్టే విషయం ఆలోచిస్తారా? అట్లా మీరు చేయనినాడు మీకు కూడా, పైకి ఏమి చెప్పినప్పటికి, లంచగొండితనం నిర్మూలించే సిన్సియారిటీ లేదని అనుకోవలసి ఉంటుంది. మీ చుట్టు చేరిన జనంపట్ల జాగ్రత్త వహించాలని ముఖ్యమంత్రిగారికి ఈ మొదటి సమావేశంలో హెచ్చరిస్తున్నాను. గవర్నరు ప్రసంగంపై ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మానాన్ని బలపరుచలేనందుకు విచారిస్తున్నాను.

11-10 a.m. శ్రీ బి. సీతారామయ్య (సుజాత్‌నగర్) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై అభివందన తీర్మాన ప్రతిపాదనను బలపరుస్తూ తమ ద్వారా కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచాను. గవర్నరుగారి ప్రసంగంలో పొట్టి శ్రీరాములు, స్వామిరామానందతీర్థ, టంగుటూరి ప్రకాశంపంతులు పేర్లను ఉటంకించడం ముదావహం. చాలా రోజుల తరువాత ఆ మహానుభావుల గురించి గవర్నరు ప్రసంగంలో ప్రస్తావన రావడం స్వతంత్ర సమర యోధులకు సంతోషం కలిగించింది. ప్రైమరీ స్కూల్సును అప్పర్ ప్రైమరీ స్కూల్సుగా అప్‌గ్రేడ్ చేయడం గురించి ఇందులో వ్రాసారు. ఆ విధంగా చేసిన మాట నిజమే. కాని ఒక ఇబ్బంది ఉంది, ఆ విధంగా అప్‌గ్రేడ్ చేసినప్పుడు తగినంత స్టాఫ్ ఇవ్వడం కాని అన్ని స్కూల్సుకు తగినంత స్టాఫ్ కాని లేకపోవడం మేము చూస్తున్నాము. మేము గ్రామాలకు వెళ్ళిన ప్పుడు రూల్సు ప్రకారం ఎంతమంది ఉపాధ్యాయులుండాలో అంతమంది ఉపాధ్యాయులను నియమించడం లేదని కంప్లయింట్ మాకు సర్వత్రా వినబడుతోంది. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చాల పెద్ద ఎత్తున సేవ చేస్తున్నాయని చెప్పకతప్పదు. మిగిలిన

పాఠశాలలలో పోల్చి చూస్తే రెసిడెన్షియల్ స్కూల్సు చాలా ఔన్నత్యంగా ఉన్నాయి. పాల్వంచలో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు నడుపుతున్న రెసిడెన్షియల్ స్కూలులో వెనుకబడిన షెడ్యూల్డ్ ట్రైబ్స్ పిల్లల ప్రతిభ ప్రతిబింబిస్తున్నది. ఎంతోమంది ఫస్ట్ క్లాసులో వస్తున్నారు. అటువంటి స్కూలునే మరొకటి కిసరగుట్టలో పెడుతున్నందుకు అభినందిస్తున్నాను. ఎడ్యుకేషనల్ రిఫారమ్స్ విషయం చెప్పాలంటే విద్యా విధానం గురి అవుతున్నంతగా ఏ శాఖ ఒడుదుడుకులకు గురి కావడం లేదు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి విద్యా విధానంపై దాడి జరుగుతూనే ఉంది. ఒకసారి మల్టి-పర్పస్ అంటారు, మరొక సారి పి.యు.సి అంటారు. అది కాదని మరల ఇంటర్మీడియట్ అంటారు. రెండు సంవత్సరాలకు కలిపి ఒక పరీక్ష అన్నారు. మరల ప్రతి సంవత్సరం పరీక్ష అన్నారు. అంతా ఎక్స్‌పెరిమెంటేషన్ క్రింద నడుస్తున్నది. ఈ ఎక్స్‌పెరి-మెంటేషన్ అంతా మన బాల బాలికలపై బలవంతంగా రుద్ద బడుతోంది. ఎడ్యుకేషనల్ రిఫారమ్స్ గురించి ఒక సెమినార్ జరిపాము అన్నారు. అందులో వచ్చిన ప్రతిపాదనలను సూచనలను క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా నిర్ణయం తీసుకుని విద్యా శాఖకు న్యాయం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మెడికల్-హెల్త్‌కు సంబంధించి చాలా డబ్బు కేటాయించామని అంటున్నారు. మంచిది, చాలా సంతోషం. ప్రజలందరికి వైద్య సౌకర్యం అందాలి. కాని ఒక విషయం చాలా ఆవేదనతో చెబుతున్నాను. 6-పాయింటు ఫార్ములా క్రింద ఒక్క తెలంగాణాలోనే 800 స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ పోస్టులకు బైటనుంచి అప్పాయింట్ చేయడానికి వీలులేదు. ఆంధ్ర రీజియన్‌లో ఉద్యోగాలులేక బాధపడుతున్నారు. వారిని 6-పాయింట్ ఫార్ములా క్రింద తెలంగాణాలో స్టాఫ్ నర్సులుగా అప్పాయింట్ చేయడానికి వీలు లేదు. హాస్పటల్సులో స్టాఫ్ నర్సుల సేవ ఎంత ముఖ్యమైనదో ఎంత అమూల్యమైనదో తమకు తెలుసు. 800 మంది స్టాఫ్ నర్సులు లేకపోతే హాస్పటల్సులో రోగుల గతి ఏమిటి ? నేను లా మినిస్టర్ గారిని కోరుతున్నాను. తాత్కాలికంగానైనా సరే, ఒక ఎగ్రిమెంటు వంటిది తీసుకుని ఎప్పుడైనా తెలంగాణా ప్రాంతం నుంచి క్వాలిఫైడైన నర్సులు వచ్చినట్లయితే వారికి ఈ ఖాళీలలో ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిలో బైటవారిని తాత్కాలికంగానైనా సరే అప్పాయింట్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఒక వైపునుంచి తెలంగాణాలో నర్సులు లేరు అంటే ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో కేరళ నుంచి వచ్చిన బాలికలకు అడ్మిషన్స్ యిస్తున్నారు. ఈ ఇన్‌స్టిట్యూట్స్ నుంచి తెలంగాణా ప్రాంతానికి సరిపోయినంత మంది నర్సులు వచ్చేది ఎప్పుడు ? 800 వేకన్సీలు పూర్తి అయ్యేది ఎప్పుడు ? బయట నుంచి వచ్చినవారికైతే స్టయిపెండు యివ్వవలసిన అవసరం లేదని ఒక సాకు చెబుతున్నారు. ఎంతో డబ్బు మిగులుతుంది, నర్సులు తయారవుతున్నారని చెబుతున్నారు. నర్సుల ట్రెయినింగ్ అయిన తరువాత 8 సంవత్సరాలు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పని చేస్తాను అని బాండ్ యివ్వవలసివుంటుంది. ఆ ప్రకారం బాండ్ యిస్తారు. కాని వారికి 6 నెలలలోపల ఉద్యోగము యివ్వకపోతే ఆ

బాండ్‌లో వున్న కండిషన్స్ చెల్లవు. స్టయిపెండు యిచ్చి ట్రెయినింగ్ ఇవ్వడం ఏమిటి? 800 ఖాళీలు ఏమిటి? వారికి ప్రభుత్వ హాస్పిటల్స్‌లో 6 నెలల లోపల ఉద్యోగాలు యివ్వలేవనే కారణముతో బాండ్ చెల్లదని చెప్పి వారు ప్రయివేటు హాస్పిటల్స్‌లో చేరుతున్నారు. దీనికి సరయైన ఆలోచన చేసి ఏదైనా ఒక సరియైన విధానాన్ని అనుసరిస్తారని అనుకొంటున్నాను. బోర్ వెల్స్ ఫెయిల్యూర్ అయినట్లు ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తున్నది. ఓపెన్ వెల్స్‌ని ఎంకరేజ్ చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. ప్రాజెక్టుల విషయం. వెనుకపడిన ప్రాంతమైన భద్రాచలం, కొత్తగూడెం డివిజన్స్‌లో నీటి వనరులు చాల వున్నాయి. చిన్న చిన్న అనకట్టలు కడితే సంవత్సరములో తయారవుతాయి. వెనుకబడివున్న గిరిజనుల భూములు సేద్యానికి వస్తాయి. పెద్ద ప్రాజెక్టులు పూర్తి అవడానికి సంవత్సరాలు పడుతుంది, అవి కూడ అవసరమే అనుకోండి. కొత్తగూడెం డివిజనులో సర్వే అయిన చెరువులు ఎన్నో వున్నాయి. నా నియోజకవర్గములో ఒక అనకట్ట కట్టారు. అది ఫెయిల్ అయింది. అది రిజర్వాయరు చేస్తే తప్ప లాభము లేదు. 1400 ఎకరాలకు నిర్మిస్తే 300 ఎకరాల కన్న ఎక్కువ భూమికి నీరు సప్లయి కావడం లేదు. కనుక దీనిని రిజర్వాయరు చేయాలి. అగ్రికల్చరల్ మార్కెట్స్. ప్రతి 25 కి. మీటర్లకు ఒక మార్కెటుయార్డ్ నిర్మిస్తామని చెప్పారు. చాల సంతోషం రైతులకు ఎంతో ఆనందదాయకమైన విషయం. వీకర్ సెక్షన్స్ యిళ్లు కట్టుకొనడానికి యిచ్చే మొత్తము రు. 400/ల నుంచి రు. 1000/లకు పెంచినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. లోక్ అయుక్త, ఉప లోక్ అయుక్తల ఏర్పాటు చేస్తున్న బిల్లును ఈ సమావేశములోనే పెడతామని చెప్పారు. చాల సంతోషము. ప్రజలనుంచి అటు రాజకీయ కార్యకర్తలనుంచి ఈ అభిప్రాయం వుంది. ఈ బిల్లును తీసుకు రావడం చాల మంచిది. అది పాస్ అయిన తరువాత దీనికి మోరల్ శాంక్షన్ ప్రజలనుంచి ఎంత వుంటుందనేది చూడవలసిన అవసరం వుంది. దానిని వేచి చూడాల. లోక్ అయుక్త, ఉప లోక్ అయుక్త బిల్లు పాస్ అయిన తరువాత దాని వలలో పెద్ద జలచరాలే చిక్కుకొంటాయో, చిన్న జల చరాలే చిక్కుకొంటాయో చూడవలసిన అవసరం వుంది. కాలమే తీర్పు చెప్పాలి. చట్టమైన తరువాత వేచి చూడవలసిన అవసరం ఎంతైనా వుంది. లీగల్ ఎయిడ్ విషయం చాల ముఖ్యమైనది. ఈక్వాలిటీ బిఫోర్ లా అంటే కోర్టు ముందు అందరూ సమానమే అని కాదు. సమానమైన అవకాశాలను అందరికి కల్పించాలని. ఒక లక్షాధికారో, ఒక కోటీశ్వరుడో అడ్వకేటును పెట్టుకొని లిటిగేషన్ నడిపిస్తూవుంటే వారికి వ్యతిరేకముగా లేనివారు చిన్న అడ్వకేటును పెట్టుకొని కేసును గెలవలేరు. ఆర్టికల్ 14 క్రింద ఈ విషయం యిమిడి వుంది. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ బిల్లు వచ్చింది. వీకర్ సెక్షన్స్‌కి లీగల్ ఎయిడ్ యివ్వాలనేదానికి సమగ్రమైన రూపం యిచ్చారు. అది ఇందిరాగాంధిగారి నాయకత్వం క్రింద జరగడం ముదావహం. వారే దానిని చేయగలిగారని ధైర్యముగా చెప్పడానికి వెనుకాడడం లేదు. ఈక్వల్ జస్టిస్ మన దేశములో మనువు కాలమునుంచి వుంది. యు. యస్. ఎ. లో ఛార్టర్ ఆఫ్ లిబర్టీస్ వున్నాయి. 1962 లో జరిగిన యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్సులో

"It is the obligation of every State to provide legal aid to worthy persons, i. e. the poor persons." అని చెప్పారు. 1944 లో రస్లిఫ్ అధ్యక్షతన లీగల్ ఎయిడ్ కమిటీని వేస్తే వారు 1948 లో రిపోర్టును యిచ్చారు. బొంబాయి లీగల్ ఎయిడ్ సొసైటీ దీనిని ఇండియాలో అడాప్టు చేయాలని చెప్పడం జరిగింది. నాయుడుగారు కేసు ఉపసంహరణ గురించి చెప్పారు. కోర్టు పెర్మిషన్ వుంది. కోర్టు సంతృప్తి చెందిన తరువాత కేసు ఉపసంహరించబడుతుంది. సరియైన కారణాలు వుంటేనే కోర్టు కేసును ఉపసంహరించుకొనడానికి పెర్మిషన్ యిచ్చి వుంటుంది అని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా. గవర్నరుగారి ప్రసంగానికి అభినందనలు తెలియజేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తూ మన రాష్ట్రములో వున్న పరిస్థితి, కార్యక్రమాలను గురించి ఒక కార్యకర్తగా తెలియచేస్తున్నాను. శ్రీకాకుళం, జిల్లాలో వచ్చిన వరదలు, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల లోని కరువు పరిస్థితి గురించి గవర్నరుగారు తెలియచేశారు. ప్రతి 6 సంవత్సరాలకు శ్రీకాకుళం జిల్లాలో ఒక ప్రాంతములో అనావృష్టి పరిస్థితులు వున్నప్పటికి వరదలు రావడం వల్ల వేల కుటుంబాలు నాశనమవుతున్నాయి అప్పటి ముఖ్య మంత్రి చెన్నారెడ్డిగారు కొంత గ్రాంటు యిచ్చినారు. మరల ప్రభుత్వం మారి శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత అక్కడి శాసన సభ్యులను, అధికారులతో మీటింగ్ జరిపి నిధులను కేటాయిస్తామని చెప్పారు. హౌసింగ్ కాలనీలను నిర్మించడానికి, లాండ్ లాస్ట్ అయిన భూముల రిక్లమేషన్‌కు సబ్సిడీ పద్ధతిలో డబ్బు యిస్తామని ప్రకటించారు. కాని ఇప్పుడు అక్కడున్న రైతులు, లేబరు చాల నిరుత్సాహముగా వున్నారు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రిగారు గమనించవలసిన 11-20 a.m బాధ్యత వుంది. 6 వ ప్రణాళికా కాలములో ఆదాయాన్ని పెంచుకొని కావలసిన కార్యక్రమాలను అమలు జరపవలసిన అవసరం వుందని చెప్పడం చాల సంతోషించదగిన విషయం. అది ఏ రకముగా అమలు జరుగుతుందనేది పరిశీలించవలసిన బాధ్యత వుంది. సమన్విత గ్రామీణాభివృద్ధి ద్వారానే జరుగుతుందని చెబుతూ ఇట్లా అన్నారు. ప్రస్తుతం వున్న వనరులను వినియోగించుకోవడం మూలంగా గ్రామీణ ప్రాతిపదిక సదుపాయాలను అభివృద్ధి పరచడం, రక్షిత మంచినీరు, కుటుంబ సంక్షేమంతో పాటుగా విద్య, వైద్య ఆరోగ్య సదుపాయాలవంటి కనీసావసరాల కార్యక్రమంద్వారా సాంఘికాభివృద్ధి, గ్రామీణ పేద ప్రజలను స్వల్ప వ్యవసాయ ఉత్పత్తి ప్రమాణాలనుండి రెండవ, మూడవ శ్రేణుల్లోకి తీసుకురావడం అని చెప్పబడింది. ఏ గ్రామములో చూసినా ప్రాథమిక పాఠశాలలకు బిల్డింగ్స్ లేక చెట్టు క్రింద క్లాసులు పెట్టుకొని నడుపుతున్నారు. విద్యా పద్దు క్రింద 200 కోట్లు కేటాయించినా స్కూల్ బిల్డింగులకు ఎటువంటి అవకాశం యివ్వడం లేదు. స్కూలు బిల్డింగులకు ప్రాధాన్యం యివ్వవలసిన అవసరం వుంది. ఫెయిర్ ప్రైస్ షాప్స్ గురించి చెప్పాలి. రెండు వేల జనాభా గల ప్రతి గ్రామానికి ఫెయిర్ ప్రైస్ షాప్ పెడతామన్నారు. 2 వేల జనాభా అనే ప్రాతిపదిక పై

పెదకాపులంటే పట్టణాలకే అది వర్తిస్తుంది తప్ప గ్రామాలకు వర్తించదు. ఏ
గ్రామంలో చూసినా 500, వేయికి మించి జనాభా వుండదు మూడు నాలుగు
గ్రామాలను కలిపి ఒక డీలర్‌కు ఇవ్వడం వల్ల ఒక గ్రామం వారు మరో
గ్రామానికి ఒక కిలో పంచదారకు, ఒక కిలో నూనెకు వెళ్ళేటట్టప్పటికి దుకాణం
తాళం వేసివుంటుంది. అంత దూరం వెళ్లినా సరుకు దొరకని పరిస్థితి
వుంటున్నది. కనుక జనాభాలో నిమిత్తం లేకుండా ప్రతి గ్రామానికి ఒక డిపో
ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. తాలూకా లెవెల్ కమిటీలు వేశారు.
శాసన సభ్యులతో, అన్ని పార్టీల వారికి ఒక సమావేశం జరిపి సంపకం సక్రమంగా
జరుగుతున్నది లేనిదీ చూసే పద్ధతి పెట్టారు. ఇప్పుడు ఆ కమిటీలు సమావేశం
కావడం లేదు. అందు వల్ల సక్రమంగా పంపిణీ కావడం లేదని మనవిచేస్తున్నాను.
గవర్నరుగారి ప్రసంగంలో పంచదార గురించి ప్రస్తావించలేదు. రెండు దశల
నిర్మాణం జరకపోతే ఇప్పుడున్న వరద పరిస్థితులు తీవ్రమయ్యే ప్రమాదం వుంది.
పంచధారలోని వాటర్ లెవెల్ వల్ల శ్రీకాకుళం జిల్లాలో 66 గ్రామాలు దెబ్బ
తిన్నాయి, కనుక రెండవ దశ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. గత
సంవత్సరం షుగర్ లెవి పద్ధతి అమలు చేశారు. షుగర్ కేన్ షేర్ హోల్డర్
అయినా కాకపోయినా షుగర్ కేన్ ఏరియాలో ఎ:రానికి 14 టన్నుల సప్లయి
చేయవలసిన బాధ్యత రైతుపై వుంది. అలా సప్లయి చేయని వారిని
ప్రాసిక్యూట్ చేస్తున్నారు. వారు ఫ్యాక్టరీకి చెరకు తీసుకువెడితే ఇప్పుడు
కాదు, మేము మార్చిలోనో, ఏప్రెల్‌లోనో తీసుకు టాము అని చెప్పడం వల్ల
రైతులు తమ వద్ద వుంచుకోటానికి వీలు లేక అమ్ముకొంటే అటువంటివారిని
ప్రాసిక్యూట్ చేస్తున్నారు. ఇలా అముదాల వలసలో చాలామందిని
ప్రాసిక్యూట్ చేయడం జరిగింది కనుక అటువంటి ప్రాసిక్యూషన్ ఆర్డరును
12-30 p.m. విత్‌డ్రా చేసుకోవాలని మనవిచేస్తున్నాను. హౌసింగ్ కాలనీలకు ఇచ్చే డబ్బును
400 నుండి వేయి రూపాయలకు ముఖ్యమంత్రిగారు పెంచారు. కాని ఎక్కడ
కట్టాలనేది చూడకుండా రోడ్లుప్రక్కన మంత్రులు వెళ్ళేటప్పుడు కన్పిస్తాయని అటు
వంటిచోట్ల కడుతున్నారు. అలా కాక ఎక్కడ అవసరమో అక్కడ కట్టాలని కోరుతు
న్నాను. ఫల్గుణ వెరైటీని ముందు ఫైన్ వెరైటీగా డిక్లేర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం
ఉత్తరువు జారి చేసింది. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు అందువల్ల నష్టం
వస్తున్నదని కోర్స్ వెరైటీగా చేయాలనడం వల్ల తిరిగి రాష్ట్రప్రభుత్వం కోర్స్
వెరైటీగా డిక్లేర్ చేసింది. అందువల్ల రైతులకు నష్టం వస్తున్నది కనుక ఫల్గుణను
సూపర్ ఫైన్ వెరైటీగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. త్రవ్వించి బోర్
వెల్స్‌లో నీరు రాకపోయినా రైతుల నుండి లోన్ రూపంలో డబ్బు వసూలు
చేస్తున్నారు. నీరు వచ్చినప్పుడు వసూలు చేయడం బాగుంటుంది కాని నీరు
పడకపోయినా వసూలు చేయడం న్యాయం కాదు కనుక నీరు పడకపోతే వసూలు
చేయడం ఆపివేయాలని మనవిచేస్తున్నాను. లాండ్ రెవెన్యూకు సంబంధించి
అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే అయిదు ఎకరాల వెట్, పది
ఎకరాల డ్రై కిశిస్తు మినహాయింపు ఇచ్చామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో

ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు అవగానే అప్పటి గవర్నరుగారి ప్రసంగంలో కూడా రెండున్నర ఎకరాల మాగాణి, అయిదెకరాల మెట్టకు శిస్తు మినహాయింపు యిస్తామని ప్రకటించారు. రైతు మొత్తం అన్ని రకాల కట్టే టాక్స్‌లో 20 పర్సెంటు మాత్రమే తగ్గింది కాని 80 పర్సెంటు కట్టవలసివస్తున్నది. రైతు వివిధ రకాలైన పన్నులు కట్టవలసివస్తున్నది. వాటర్ సెస్ ఎంతో, లాండ్ రెవెన్యూ ఎంతో అతనికి తెలియదు. ప్రభుత్వం అన్ని విధాలైన పన్నులను ఎన్ని ఎకరాల లోపు అయినా పెట్టండి కాని మొత్తం పన్నును రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

స్మాల్ ఫార్మర్స్‌కు కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిర్వచనం రెండున్నర ఎకరాల లోపు వున్నవారు అని. మన రాష్ట్రప్రభుత్వం అయిదెకరాల లోపు వున్నవారు సన్నకారు రైతులు అని అంటున్నది. కేంద్రప్రభుత్వం ఇస్తున్న సబ్సిడి కాని, ఫండ్స్ కాని అయిదెకరాలలోపు వారందరకూ వర్తిస్తుందని డిక్లేర్ చేయాలని మనవిచేస్తున్నాను.

ఇక, విద్యుచ్ఛక్తి విషయం చూస్తే మనకు సెల్ఫ్‌సఫిషియంట్ కావడమే గాక మనం ఇతర రాష్ట్రాలకు కూడా సప్లయి చేస్తున్నాము. కాని మన రాష్ట్రం లోనే వసూలు చేస్తున్న చార్జిలో వేరియేషన్ వుంది. గరివిడిలో వున్న ఫెర్రో ఎల్లాయిస్ ఫ్యాక్టరికి యూనిట్ 16 పైసల చొప్పున సప్లయి చేస్తున్నాము. గ్రామ ప్రంచాయితీలలో వీధి దీపాలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున సప్లయి చేస్తున్నాము. అదే కన్‌స్యూమర్‌కు ఇంటిలో దీపాలకు యూనిట్‌కు 80 పైసల చొప్పున సప్లయి చేస్తున్నాము. పరిశ్రమలు అభివృద్ధి కావలసినదే. అంత మాత్రాన వారికి తక్కువ రేటుకు సప్లయి చేస్తూ పేదవారి నుండి అధికంగా వసూలు చేసి గ్రామాలను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు కనుక గ్రామ పంచాయితీలకు, కన్జ్యూమర్ వాడుకునే విద్యుత్తుకు కూడా కన్సెషన్ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో మన రాష్ట్రంలో అధిక భాగం కరువుకుగురిఅయినా ప్రసక్తి మాత్రం కొద్దిగా వచ్చింది. దానిపై శ్వేతపత్రం వస్తుందని చెప్పారు కాని ఇంతవరకూ రాలేదు. ఇవాళ మొత్తం 14 జిల్లాలలో పదమూడు వేల గ్రామాలు, పల్లెలను కూడా కలుపుకుంటే మొత్తం 20 వేల గ్రామాలు కరువుకు గురి అయితే అంతకంటే ప్రధానమైన విషయం ఏముంటుందో నాకు తెలియదు. మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానంగా ఇచ్చిన స్టేటుమెంటులో 61 లక్షల 75 వేల 665 ఎకరాలలో కరువు వల్ల పంటలు పోయాయని చెప్పారు. ఆ లెక్కలు తప్పని మనవిచేస్తున్నాను. నల్గొండ జిల్లాలోనే 8 లక్షల 88 వేల 7 వందల ఎకరాలకు నష్టం వచ్చింది. ఈనాడు పత్రికలో నల్గొండ జిల్లా వ్యవసాయశాఖాధికారి చెప్పిన లెక్కల ప్రకారం తెలియ 11-30 a.m. చేసింది పంట వేయనిది కాకుండా వేసిన పంటల్లో రెండున్నర హెక్టార్ల పంట ఎండి పోయింది అని. రెండున్నర లక్షల హెక్టార్లుఅంటే 6 లక్షల ఎకరాలవుతుంది. చినుకు పడక ఒక చెరువు క్రింద ఒక ఎకరం వేయలేదు. అనే సంగతి తమకు తెలుసు.

ఈ విధంగా 6,7 లక్షలు నల్లగొండ జిల్లాలోనే కన్పిస్తూవుంటే యీ లెక్కలు తప్పు అని తెలిపోతుంది. ఈ లెక్క ప్రకారం చూస్తే, 61 లక్షల 75 వేల ఎకరాలలో కనీసం ఎకరానికి మూడు వందలు లేక నాలుగు వందలు లెక్క వేసుకుంటే 250 నుండి 300 కోట్ల రూపాయల పంట నష్టము అయింది. మూడువందల కోట్ల పంట నష్టం అయితే 27 కోట్లు కేటాయించి పని తీరిపోయిందని అనుకుంటే ఎంత సబబుగా వుంటుందో ఆలోచించండి. అనంతపురం, నల్లగొండ లాంటి జిల్లాలు, పోయిన సంవత్సరం, యీ సంవత్సరం, అంతకుముందు సంవత్సరం యిట్లా వరుసగా మూడు సంవత్సరాలుగా కరువుకు గురై మంచినీరు దొరకక ప్రజలు మలమల మాడుతూ వుంటే, 120 అడుగుల లోతుకు వెళ్లినా మంచినీరు దొరకని పరిస్థితి వుంటే యీ కేటాయించింది ఏమూలకు సరిపోతుంది? సరిపోని పరిస్థితి వుంది. కరువుమీద సమాచార శాఖ సప్లయి చేసిన నోటులో ఏమి చెప్పారంటే మంచినీటి కొరకు రాష్ట్రంలో 4,269 కొత్త బోరింగ్సు తీసుకోబోతున్నామని. అంతకుముందు 2,290 పని చేస్తున్నవి. రెండు కలిపితే 7 వేలు కూడ కావు. 20 వేల గ్రామాలలో కరువు వుంటే 7 వేల గ్రామాల్లో మంచినీటి కొరకు వూరికి ఒక బోరింగు యిస్తే మంచినీటి సమస్య తీరిపోతుందా అని అడుగుతున్నాను కొన్ని ఓపెన్ వెల్స్ త్రవ్వుతున్నారు. నిరుడు త్రవ్విన వాటిలో యీ ఏడు నీరులేదు. ఈ రోజు 6 అడుగుల నీరు వుంటే నెల తిరిగేలోపల నీరు లేకుండా పోతున్నది. ఇట్లా రోజురోజుకు వాటరు టేబుల్ విపరీతంగా పడిపోతున్న పరిస్థితిలో మంచినీటిని ఎట్లా సప్లయి చేస్తారని అడుగుతున్నాను. 200 అడుగులు లోతు వేస్తే తప్ప మంచినీటి దొరకని పరిస్థితి వుంది. ఇంకా ఎక్కువ బోర్సు ఎక్కువ గ్రామాలలో వేసి వార్ ఫుటింగు మీద చర్య తీసుకుంటే తప్ప యీ సమస్యను పరిష్కరించలేరని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

ఇక పశు గ్రాసం. 50 పర్సెంటు సబ్సిడి ట్రాన్స్పోర్టు యిస్తున్నామన్నారు. ఇప్పటికి యిచ్చిందిఎంత? చల్లకుండలో పాయశంచేసి శతకోటిలింగాలకు పెట్టారనే పద్ధతిలో పోతున్నారు. ఆ గడ్డి నల్లగొండ జిల్లాలో 5 ఎకరాల లోపు వారికి యిస్తామని చెప్పారు. అదికూడ అందరికి యివ్వలేదు. మిగతా జిల్లాలలో కూడ అదే పద్ధతిలో పంపకం అవుతున్నదని వారు యిచ్చిన నోటుద్వారా తెలుస్తున్నది. మహానంది, మున్ననూరు రెండు చోట్ల గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. సప్లయి అవుతుందని చెప్పారు. గడ్డి కొనిపెట్టాలని కోస్తా జిల్లాల కలక్టర్లకు ఆదేశాలు యిచ్చామన్నారు-రాయలసీమకు తరలించడానికి-పశువులు అన్ని కబేళాలకు పోయిన తరువాత గడ్డి యిస్తామన్నా తీసుకోలేము అని చెప్పే పరిస్థితి వచ్చే విధంగా వుంది. ఇంతవరకు మీ ప్రిపరేషన్సు ఏమిటి అని అడుగుతున్నాను, ఎందుకంటే 70 లక్షల ఎకరాలలో వేసిన పంట పోయింది, మరి ఆ 70 లక్షల ఎకరాలలో పశువుల మేత కూడ పోయినప్పుడు ప్రభుత్వ ప్రిపరేషన్సు ఏమిటి? అదే నోటులో చెప్పారు. ఈ గడ్డి కొరకు కొత్త తరహా సాగు అమలులోకి వస్తుంది, రైతులకు వ్యవసాయ కార్మికులకు ఉపాధి లభిస్తుంది, రైతులకు గిట్టుబాటు ధరలభిస్తుంది, అవసరమైన ప్రాంతాలలో పశువులకొరకు పోషకాహారం వున్న పశు గ్రాసం సరఫరా అవుతుంది. రద్దును తొలగించి గ్రాసాన్ని సరఫరా

చేయడం ద్వారా ఎక్కువ మొత్తాన్ని రవాణ చేయగలుగుతారు, తద్వారా రవాణ ఖర్చులు కలిసి వస్తాయి, పశు గ్రాసం దుబారా తగ్గుతుంది. ఆయా ప్రాంతాలలో చొప్ప పెంచే ప్లాను వేస్తున్నారట-ప్రాజక్టు ఏరియాలో-ఉదాహరణకు నాగార్జునసాగరు కుడి కాలవ ప్రాంతం వుంది. హై లెవలు కె.సి. కెనాల్ వున్నాయి. అటువంటి కాలవలు వున్నప్పుడు ఆయా జిల్లాలలో ఎంత అవసరం వుంది, ఎంత సేద్యం చేయాలి అనేది ప్రభుత్వం ముందు ప్లాను వుంటే యింతవరకు చొప్ప వేయించి పశు గ్రాసం కావలసింది ఎక్వయిర్ చేసి వుండేవారు ఇప్పటికి ఆలోచన చేస్తున్నారట. వర్షా కాలం వచ్చేవరకు ఆలోచన వుంటుంది. ఆచరణ సాధ్యం కాదు. ఇంతవరకు నాగార్జునసాగరు ప్రాంతములో గాని అటు రాయలసీమ కె.సి. కెనాల్, హైలెవలు కెనాల్ ప్రాంతాలలో గాని యింతవరకు పశు గ్రాసం పెంచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు వివరించ లేదు. అలా వివరించి వుంటే అప్పుడు అర్థం చేసుకోడానికి వీలుంటుంది. ఇంతవరకు ఏమి చేశారు? వెస్టు గోదావరి నుండి రాయలసీమకు గడ్డిని తరలిస్తారట. దానిని రైలుకు ఎక్కించి దించేవరకే టైము అయిపోతుంది. అయినా ఆ గడ్డి ఏ మూలకు సరిపోతుంది. ట్రాన్సుపోర్టు పెద్ద సమస్యగా వుంటుంది. లోకల్‌గానే వుత్పత్తి చేస్తే బాగుంటుంది. గడ్డిని ట్రాన్సుపోర్టు చేయడం అంటే తేలిక అయిన అంశం కాదు. అసలు దీనికి కేటాయించిన డబ్బు ఎంత? 14 జిల్లాలకు 219 లక్షలు కేటాయించారు. ఏ మూలకు సరిపోతుంది? ఈ సమస్య చాలా తీవ్రమైనటువంటి సమస్య. ఎన్ని పశువులకు యీ గ్రాసం సరిపోతుంది? రోజుకు పశువుకు రూపాయ గ్రాసం అయినా వుండాలా? మరి ఏ మూలకు సరిపోతుందో ఆలోచించండి.

పోతే కూలీలకు పని అని చెబుతున్నారు. కేటాయించింది ఎంత? మొత్తం 14 జిల్లాలకు 16 కోట్ల 80 లక్షలు కేటాయించామని చెప్పారు. జిల్లాకు ఒక కోటి చిల్లర. దీనితో ఎంత కాలము వారికి పని కల్పిస్తారు అనేది ఒకటి, రెండవది, పని కల్పించడమనేది కాంట్రాక్టర్సుకు కల్పిస్తారు. అసలు కూలీలను గుర్తించరు. చేస్తున్న పనులు చాలావరకు నార్మల్‌గా వచ్చేవి కరువు క్రింద పెట్టి కాంట్రాక్టర్సుకు ఇస్తే ఆ కాంట్రాక్టర్సు సాధారణ కూలీలకు పని కల్పించక పోవడం జరుగుతున్నది. ప్రొఫెషనల్ లేబరుకు పని దొరుకుతుంది. ఈ పనులు కల్పించే పద్ధతి ఈ తీరులో జరిగితే ఆకలి చావులు తప్పవు అని ప్రభుత్వం గుర్తించాలి. పని చేయలేని శక్తి లేని కూలీలకు డిస్ట్రెస్ తక్కావీలు యివ్వాలి. ఇంతవరకు ఒక్క పైస కూడ కేటాయించ లేదంటే ఈ పరిస్థితిని ప్రభుత్వం ఏ విధంగా గుర్తిస్తుందో దీనినిబట్టి అర్థం చేసుకోవచ్చు. కేవలం కూలీలే కాదు. రైతులకు పనులు లేకుండా పోయిన సందర్భాలు వున్నాయి. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో రైతులు వున్నారు. సగానికి సగం పశువులను కబేలాలకు అమ్ముకుంటున్నారు. అటువంటి రైతాంగానికి బావులు త్రవ్వకోడానికి వున్న బావులను లోతు చేసుకోడానికి తక్కావీ రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. రీషెడ్యూల్ చేయుమని బ్యాంకులను ఆదేశించామని చెప్పారు. ఎన్ని బ్యాంకులు పశువుల కొరకు రైతులకు అప్పులు ఇస్తున్నాయి అనేది తెలుసుకున్నారా? ఎంత మొత్తం ఈ జిల్లాలకు యివ్వాలని ఆదేశించారు? ఆదేశించలేదు. తెలుసుకోలేదు, అసలు మీకు పట్టనే లేదు. నాయక 11-40 a.m.

27 కోట్లు కేటాయించాము, అయిపోయింది అనే పద్ధతిలో వున్నారు. కరువును వార్ ఫుటింగ్ పద్ధతిలో ఎదుర్కొంటామని అందుకు తగిన కేటాయింపులు చేస్తే అర్థము చేసుకుంటాము.

పోతే బడి పిల్లలకు ఫీజు మాఫీ చేశామన్నారు. ఇక్కడ ఒక విచిత్రం వుంది. ఆయా జిల్లాలలో అయితే ఫీజు మాఫీ చేస్తారట. ఆ జిల్లాల నుండి హైదరాబాదుకు చదువుకోడానికి వస్తే ఇక్కడ మాఫీ చేయరట. హైదరాబాదులో, టౌన్స్‌లో, సిటీస్‌లో చదువుకుంటే వారికి మాఫీ చేయరట. అదే కుటుంబాల పిల్లలు, అదే చోట నుండి వస్తారు. అలాంటప్పుడు వారికి మాఫీ చేయకపోవడములో ఏమి ఔచిత్యం వుందో కన్పించడం లేదు. జిల్లాలలో మాఫీ అవుతుంది. అదే కుటుంబాల వారు తమ పిల్లలను ఇక్కడకు పంపితే ఫీజు మాఫీ లేదు అంటే ఏమి ఔచిత్యం వుందో ప్రభుత్వం చెప్పవలసి వుంది. వారి ప్రాంతంనుంచి ఎక్కడకు అయినా పోయి చదువుకునే విద్యార్థుల యొక్క ఫీజును మాఫీ చేయాలని కోరుతున్నాను.

రైతులు బావులు లోతు చేసుకొనడానికి, బావులు త్రవ్వుకొనడానికి ఇదివరకటి అప్పులు ఉన్నాయని బ్యాంకులవారు లోన్సు ఇవ్వడంలేదు. అటువంటివారికి ఇవరకు ప్రభుత్వం రుణాలు ఇచ్చినట్లు ఇప్పుడుకూడా ఇవ్వాలని కోరుతున్నాను. 2, 3 జిల్లాలు గత 3, 4 సంవత్సరాలనుంచి వరుసగా కరువుకు గురి అవుతున్నాయి. వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో కొంతభాగం ఆ విధంగా గురి అవుతున్నాయి. అదేవిధంగా అనంతపురం జిల్లాకూడా ఉంది. అచ్చటి రైతులు పూర్తిగా అణగారిపోయారు. వీరిని మీరు ఏ విధంగా ఆదుకొంటున్నారు? ఈ కరువును తట్టుకొనడానికి ఏమైనా పనులు మొదలుపెట్టారా? వీరికి నీటిసప్లయి గురించి ఏమైనా సర్వే చేసారా? అట్లాగే నిర్మాణంలో ఉన్న ప్రాజక్టుల కాలువలకు సిమెంటు పూత పూయడం, పడపోత చెరువులు త్రవ్వడం గురించి చెప్పారు. వాస్తవంగా ఏమి చేసారు? ఎన్ని చెరువులు త్రవ్వుతున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. మాటలుచెపితే కడుపు నిండదు. వాటిని చేయాలని కోరుతున్నాను. ఈ తీవ్రమైన కరువును ఎదుర్కొనడానికి కనీసం 200 కోట్లు అయినా కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెందుర్తి) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ప్రవేశపెట్టినటువంటి అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ తమ ద్వారా ప్రభుత్వానికి కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి భీభత్సాలకు గురౌతున్నాము. శాసనసభలోకూడా మిత్రులు శ్రీ వెంకయ్యనాయుడుగారి జడివాన వంటి ఉపన్యాసమును వింటున్నాము సాధారణంగా ఇటువంటి చర్చలలో ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు, ఆ కార్యక్రమాలలో ఉన్నటువంటి ప్రాశస్త్యాన్ని మనం అవగాహన చేసుకొని వాటిని అమలు చేయడానికి, అవి ప్రజలకు ఉపయోగపడేట్లు ఉండేందుకు నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం ఎంతైనా అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను. గవర్నరుగారి ప్రసంగం ఎంతో సంతృప్తంగా ఉన్నప్పటికీ చాలా ఉదాత్తమైన ఆశయాలతో కూడి ఉంది. అవి అమల

పరచడంలో అనేకమైన ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ సందర్భంలో ప్రభుత్వం దృష్టికి 8 విషయాలు తీసుకొని వస్తాను. శ్రీ వెంకయ్య నాయుడుగారు ఎంత తీవ్రమైన భాషలో మాట్లాడినా ముఖ్యమంత్రి గారు సహనంతో వాటిని స్వీకరించారు. అందుచేత శ్రీ వెంకయ్య నాయుడు గారు మా నాయకుల తాలూకు ఓర్పును, సహనాన్ని వరవగాహన చేసుకొని ఉంటారని అనుకొంటున్నాను. ఏ వ్యక్తియొక్క సామర్థ్యాన్ని అయినా కొలబద్ద వేయడానికి కొంత సమయం కావాలి. ఏమైనప్పటికి పరిస్థితి కుదుట పడింది. గవర్నరుగారి ప్రసంగంలో ఒక విషయం చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు తొలగించేందుకు ఇప్పుడు నడుస్తున్న ప్రాజెక్టులకు తోడుగా, మూడు పెద్ద నీటి ప్రాజెక్టులను నిర్మించాలని తలపెట్టడం జరిగిందని అన్నారు. అందులో ఒకటి పోలవరం ప్రాజెక్టు. కీర్తిశేషులు నీలంటి రామమూర్తిగారు ఆనాడు దానిని ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు అన్నారు. ఈనాడు ఆంధ్ర ప్రజానీకం అంతా విశాఖపట్టణంలో ఉక్కు ఫాక్టరీ కావాలని తెచ్చుకున్నాము. దీనికి పోలవరం ప్రోజక్టుద్వారా నీటిని సరఫరా చేయవలసి ఉంది. కాబట్టి ఈ ప్రోజక్టును అతితొందరగా నిర్మించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. దానికి దీనిని తొందరగా ప్రారంభించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. నదీ జలాలను పరిష్కరించిన తరువాత సెంట్రల్ వాటర్ కమీషనుయొక్క ఆమోదం పొందిన తరువాత కూడా పని ఎందుకు ప్రారంభం కావడం లేదో నాకు తెలియడం లేదు దీనిని వెంటనే ప్రారంభించాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టువల్ల పరిశ్రమలకే కాకుండా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని మెట్ట ప్రాంతాలు కూడా సస్యశ్యామలం అవుతాయి. ఇటీవల ఈ కార్యక్రమం జరుగుతుందో లేదోననే అనుమానాలు అచ్చటి ప్రజలలో కలుగుతున్నాయి. భారీ నీటి పారుదల శాఖా మంత్రి అయిన శ్రీ జి. వి. సుధాకరరావుగారు ఇచ్చిన స్టేట్మెంటువల్ల, పత్రికలలో వచ్చిన వార్తలవల్ల ప్రజలలో అనుమానాలు కలుగుతున్నాయి. దానికి తావు లేకుండా స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుంచి రావడం, ఆరవ పంచవర్ష ప్రణాళికలో నిధులు కేటాయించడం అవసరం. పోలవరం ప్రోజక్టు మీదే ఈ స్టీల్ ప్లాంటు ఆధారపడి ఉందని ఇదివరకు కొంతమంది పెద్దలు చెప్పడం జరిగింది. కనుక ఈ ప్రోజక్టు నిర్మాణం సత్వరంగా పూనుకోవాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు మనం పారిశ్రామికంగా ముందుకు వెళ్లుతున్నాము. విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ కాని, కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ కాని-తదితర పరిశ్రమలను మనం తెచ్చుకొంటున్నాము. మనం ఎన్ని పరిశ్రమలను తెచ్చుకొంటున్నా అందులో ఆంధ్రులకు ఉద్యోగాలు దొరకడం లేదు. అచ్చట-మనకు కాలుష్యం మిలిగితే ఉద్యోగాలు మరొకటికి వస్తున్నాయి. పరిశ్రమలు వస్తే లక్షలాది మందికి జీవనభృతి దొరుకుతుందని రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసి తీసుకొని వస్తూ ఉంటే వాటిలో రాష్ట్రేతరులకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. కాబట్టి వాటిలో ప్రత్యేకంగా పర్సనల్ ఆఫీసరు, జనరల్ మేనేజరు మొదలైన కొన్ని పోస్టులలో తెలుగు వారిని నియమించుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను.

ఉక్కు ఫ్యాక్టరీ వచ్చింది. దానివల్ల అక్కడ కొంతమంది ఇళ్లు పోయి, భూములు పోయి సర్వం కోల్పోయారు. 6 వేల కుటుంబాల వారు నిరాశ్రయులైనారు. వారు బాధ పడుతున్నారు. వారికి ఉపాధి సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను.

మనం రాష్ట్ర మొత్తం మీద-జిల్లాలలో, తాలూకాలలో, గ్రామాలలో రాష్ట్ర రజితోత్సవాలు జరుపుకున్నాము. తప్పులేదు. ఈ రాష్ట్రంలో రెండు బ్రహ్మాండమైన ఉద్యమాలు-ఆంధ్ర, తెలంగాణా అనే ఉద్యమాలు వచ్చి రాష్ట్రం విడిపోతుందనుకున్న సమయం వచ్చింది. అప్పుడు కొంతమంది పెద్దల కృషివల్ల ఈ రాష్ట్ర సమగ్రత కాపాడబడింది. అందుకు కారణంగా మనం రజితోత్సవాలు చేసుకున్నాము. దీనికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు 25 రోజులు జరగాలని ప్రభుత్వం సంకల్పించిది. ఈ సందర్భంలో అది ఎంతవరకు జరిగింది. ఈ కార్యక్రమాలు ఏ ఏ జిల్లాలలో జరిగాయి, ఏ ఏ జిల్లాలలో జరుగలేదనేది మనం చూడడం అవసరం. ప్రకటనలవల్ల కాని మన తాలూకు ఉపన్యాసాలవల్ల కాని ఆ కార్యక్రమాలు జరగవు. ఈ 25 రోజులలో ఆయా కార్యక్రమ సిద్ధి కోసం పని చేయాలని ప్రభుత్వం తాలూకు లక్ష్యం. ఈ రజతోత్సవాల గుర్తుగా మన అసెంబ్లీముందు ఒక చక్కని స్థూపాన్ని నిర్మించుకుంటే బాగుంటుంది.

వెంకయ్యనాయుడుగారు ఒక విషయం చెప్పారు. నేను కూడా దానిని సమర్థిస్తున్నాను. టంగుటూరి ప్రకాశం పంతులుగారు, పొట్టి శ్రీరాములుగారు, పట్టాభి శీతారామయ్యగారు ఒక భాష మాట్లాడేవారు ఒక రాష్ట్రంలో ఉండాలని అన్నారు. వారు ఎప్పుడూ చిరస్మరణీయులే. ఇకముందైనా ప్రభుత్వం దానిని గుర్తించాలని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం మాకు ఒక తెలుగు క్యాలెండరు ఇచ్చారు. అది చూస్తే బాధగా ఉంది. అందులో పొట్టి శ్రీరాములుగారి చేయి ఒకటి కనపడకుండా ఉంది. ఎందుకు ఇంత నిర్లిప్త వైఖరి?
11-50 a.m. ఇటువంటి లోపాలను నిర్మూలించడానికి మనం ప్రయత్నం చేయాలి. ప్రపంచ తెలుగు మహాసభలు. వాటిని మనం గర్వించతగినట్టుగా జరుపుకోవాలి. కాని అది తెలుగు గడ్డమీద జరుపుకోకుండా మలేసియాలో జరిపితే అది తెలుగు మహాసభ అవుతుందా? ఎక్కడో ప్రపంచంలో నలుమూలలా ఉన్న తెలుగువారు మన తెలుగు గడ్డమీదకు వచ్చి వారి అన్ననో, వారి తల్లినో వారి బంధువునో ఇక్కడ చూచుకోడానికి వీలుగా అది ఇక్కడ ఈ రాష్ట్రములోనే జరుపుకోడానికి ప్రయత్నం చేయాలి. ప్రపంచ తమిళ మహాసభ జరుపుకున్నట్టుగా మనం కూడా తెలుగు మహాసభ మన రాష్ట్రంలో ఎందుకు జరుపుకోకూడదు? మనకు తిరుపతిలో చక్కగా బాలాజి టెంపులు ఉంది. అక్కడ జరుపుకోవచ్చు. ఈ తెలుగువాళ్లు అంతా మలేసియా వెళ్ళి ఏమి జరుపుకుంటారు? ప్రపంచంలోవున్న తెలుగువాళ్ళంతా ఈ గడ్డమీద కలుసుకునే అవకాశం మనం కల్పించాలి. అన్ని దేశాలలో ఉన్న తెలుగువారు ఈ గడ్డమీదకు రావాలి. కాబట్టి దీనిని పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రిగారిని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు పదవీ స్వీకారం చేసిన తరువాత, దేశం మొత్తంమీద రైతులు అందరూ ఆందోళన చేస్తూవుంటే ఈ రాష్ట్రంలో వారు రైతుల సమస్య

అవగాహన చేసుకొని కొన్ని రాయితీలు కల్పించారు. 5 ఎకరాలు పల్లము, 10 ఎకరాలు మెట్ట ఉన్నవారికి శిస్తు మాఫీ చేశారు. ఇది ప్రజలకు అర్థము కావడములేదు. భూమిశిస్తు రద్దు చేశాము అని పల్లపు భూమిమీద శిస్తులో 20 శాతం డ్రై కాంపొనెంటు మాత్రమే రద్దు చేశాము. అంటే వందకి 20 రూపాయలు మాత్రమే రాయితీ కల్పించాము మిగతా 80 రూపాయలు కట్టవలసిందే. ఆ మిగతా 80 రూపాయలు కట్టనందున ప్రభుత్వానికి నష్టమువచ్చేది ఏమి లేదు. ఏదో రైతుకి, భూమికి, ప్రభుత్వానికి సంబంధం ఉండాలి అని ఆనాడు ఈ ఎడ్యుకేషను సెస్సు లాండు సెస్సు అని పెట్టారు. అది ప్రజల కనీసావసరాలకు ఉపయోగపడుతుందని దీనిని పెట్టారు. అందుచేత అదికూడా రద్దుచేసి భారతదేశం మొత్తంమీద మనమే భూమిశిస్తు మొత్తం రద్దు చేశాము అనే ఘనత ఈ ప్రభుత్వానికి చెందాలి అని నేను కోరుతున్నాను.

ఈ రాష్ట్రప్రభుత్వం దళిత వర్గాల వారికి కార్మిక వర్గాలవారికి వ్యవసాయ రంగంలో ఉన్నవారికి 60 ఏళ్ళు దాటిన వారికి ఫేమిలీపెన్షన్ ఇవ్వడానికి నిర్ణయం చేశారు. ఈ నిర్ణయం మంచిదే. కాని ఈ ఓల్డేజి పెన్షన వారికి రావడం లేదు. పోస్టుమాన్ వెళ్లేనాటికి అతను ఆ ఊరిలో లేకుంటే ఇక అతను చనిపోయినట్లే భావించి ఆ పెన్షను ఆపుచేస్తున్నారు. రెండవనెల పెన్షను పంపడంలేదు. అది బాగాలేదు. మిలిటరీలో ఒక కథ ఉంది. చనిపోయాడు అని అతని మెడలో చీటీ ఉంటే చాలు తీసుకుపోయి పారేస్తారు. నేను బ్రతికే ఉన్నాను అని అతనులేచి చెప్పినా వినకుండా నీ మెడలో చీటీ ఉందికదా నీవు చనిపోయినట్లే అంటారు. అటువంటి పద్ధతిని రద్దు చేయాలి. పోస్టుమాన్ వెళ్లినపుడు అతను ఆ ఊరిలో లేనట్లయితే అతను ఎక్కడ ఉన్నప్పటికీ కూడా ఆ పెన్షను అతనికి అందేట్లుగా ఏర్పాటు చేయాలి. ఏమైనప్పటికి గవర్నరు ప్రసంగంలో ఏ లక్ష్యము కోసం ప్రభుత్వము పని చేయాలని ప్రయత్నము చేస్తున్నది అని అన్నారో ఆ లక్ష్యసిద్ధికి చిత్తశుద్ధితో పనిచేయవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. ఆ బాధ్యతాయుతమైన పద్ధతిలో ఈ ప్రభుత్వము ముందుకు నడవడానికి అందరు సహకరించాలి. ప్రతిపక్షాలవారు కూడా విమర్శ చేయడమే కాకుండా వారు కూడా ఈ బాధ్యతలో భాగస్వాములుగా ఉండిన రాష్ట్రాన్ని భారత దేశములోనే ఆదర్శ ప్రాయమైన రాష్ట్రంగా ప్రజల భావాలకు ప్రతిబింబంగా నిలబడే ప్రభుత్వంగా దీనిని తీర్చి దిద్దడంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు నమస్కారములు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ వడ్డె రంగారావు:— అధ్యక్షా, మన గవర్నరుగారి ప్రసంగంలో చాల విషయాలు సూత్రప్రాయంగా చెప్పారు. అయితే వాటికి పూర్తిగా వివరణ లేకపోవడం వల్ల కొన్ని విషయాలు దీనిలో తీసుకు రాకపోవడంవల్ల మేము వారిని కొద్దిగా సమర్థించలేకపోతున్నాము. కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకు వస్తాను. రైతులకు ముఖ్యమంత్రి అంజయ్యగారు వచ్చిన తరువాత ప్రతి పక్షాలలో సమావేశాలు జరిపి కొన్ని రాయితీలు ఇచ్చారు. సంతోషం. కాని రాయితీలు అమలు జరుగుతున్నాయా లేదా అనే బాధ్యత ప్రభుత్వం తీసుకోలేదు.

కనీసం ఏమి జరుగుతోంది అనేది కూడా గమనించడంలేదు. ఉదాహారణకు ఏ రైతుకి అయితే రాయితీ ఇచ్చాము, ఆ రాయితీ పోను రైతు ఎంత శిస్తు కట్టాలి అని నోటీసు ఎక్కడా ఏ రైతుకి ఇవ్వలేదు. దాని వల్ల అక్కడ స్థానికంగా ఉండే మునసబులు, కరణాలు వారి ఇష్టానుసారంగా రైతులమీద దౌర్జన్యాలు చేసి మొత్తం శిస్తులు వసూలు చేస్తున్నారు. చినపాండ్రలంక అనే చోట ఒకతనికి 70 సెంట్ల భూమి ఉంది. అది కూడా పట్టాభూమి కాదు. బంజరు లాండు దానికి శిస్తు బకాయి ఉందని చెప్పి అతని ఇంటికి వెళ్లి అతను కూలిపనికి వెళ్లినప్పుడు అతని సైకిలు తీసుకున్నారు. అతను సైకిలు కోసం వెడితే మరల తిరిగి రాలేదు. చనిపోయాడు. కరెంటు షాకు తగిలి చనిపోయాడని చెప్పి అతని శవాన్ని ఎవరికీ చూపించకుండా 82 ఏండ్ల వయస్సుగల అతని తండ్రికి కూడా చూపించకుండా భార్యకు చూపించకుండా బంటిమిల్లి తీసుకువెళ్లారు. ఎవరిని దగ్గరికి రానివ్వలేదు. అక్కడ పోలీసు స్టేషనులో ఇచ్చారు. అదే విధంగా బూబి అనే ఆమెకు 25 సెంట్లు భూమి ఉంటే ఆమె ఇంటి దగ్గర శేమ్యాలు చేసుకుంటూ ఉంటే కాలితో తన్ని ఆ శామియా మట్టిపాలు చేసి నానా హింసా పెట్టారు. ఈ విధంగా గ్రామాలలో జరుగుతోంది. అందుచేత ఉదారంగల ముఖ్యమంత్రిగారు దీనిని లెక్కలోకి తీసుకొని గమనించాలని చెబుతున్నాను.

12-00 noon మీరు ఇచ్చిన రాయితీలు రైతులకు ముట్టడం లేదు. చిన్నరైతులు గ్రామాధికారుల చేతిలో అనేక ఇక్కట్లకు గురౌతూ నానా హింసలపాలవుతున్నారు. వారి పాడిపశువులను జప్తు చేస్తున్నారు. డబ్బు కడతామంటే కూడా తీసుకోవడం లేదు. సత్యనారాయణ అనే రైతు ఇప్పుడు వెయ్యి రూపాయలు కడతాను, తరువాత మిగతా వెయ్యి రూపాయలు కడతాను అంటే కూడా వినకుండా అతని పాడిపశువులను జప్తు చేశారు. ఇవి మీరు పరిశీలించాలి. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర కలిసిఉన్నప్పుడు 10 మంది మాత్రమే పరిపాలన చేశారు. స్వరాజ్యం వచ్చాక నాలుగు రాష్ట్రాలు కలసివున్నప్పుడు పది మంది మాత్రమే పరిపాలన చేశారు. కాని ఇప్పుడు 40 మంది పరిపాలన చేస్తున్నారు. మీరు గ్రామాలలో ఏమి జరుగుతున్నది అక్కడికి వెళ్ళి చూడకపోతే ఎలా? ప్రయోజనం ఏమిటి? అంజయ్యగారు ఉదారమైన వ్యక్తి. కానీ జరుగుతున్నది ఏమిటో తెలుసుకోవాలి కదా? గ్రామాధికారులు చాలా అన్యాయాలు చేస్తున్నారు. మీరు ఇప్పటికైన సరైన పక్షను తీసుకోవాలి. ఏ దేశానికైనా అక్కడి నైతిక శక్తి కొలబద్దగా ఉంటుంది. ఈ రోజున దేశంలో అల్లకల్లోలాలు, దోపిడీలు, రేపు కేసులు ఎందుకు జరుగుతున్నాయి? ఆలోచించాలి. పోలీసులు ఉన్నారు కదా వాటిని అదుపుచేసేందుకు అనుకుంటే లాభంలేదు. అసలు నైతికశక్తి లోపించడానికి, అలాంటి దురాగతాలు జరగడానికి గల మూల కారణాలను గురించి వాటిని నిర్మూలించేందుకు పూనుకోనంతవరకు వాటిని రూపుమాపలేము. ఈ సమాజంలో త్రాగుడు, నైట్ క్లబ్బులు, కాటన్ మార్కెట్లు ఉన్నంతకాలం మీరు ఈ సాంఘిక విద్రోహాలను అరికట్టలేరు. సారా త్రాగటం తప్పు అని ఒక ప్రక్క చెపుతూ మరొకప్రక్క వాటికి లైసెన్సులు ఇస్తున్నారు. త్రాగుడును ప్రోత్సహిస్తున్నారు. త్రాగి లారీలు నడుపుతున్నారు, ఏక్సిడెంటులుచేస్తున్నారు.

త్రాగనిచ్చి ఏక్సైజు రెట్లు చేయకూడదు అంటే ఎలా? నాకు ఇది ఏమీ అర్థం కావడం లేదు. ఈ దేశంలోని జనం పవిత్రంగా ఉండాలంటే, వారి సొమ్ము వారికి దక్కాలంటే ఈ త్రాగుడును తీసివేయాలి. ఈ జూదం, కాటన్ మార్కెట్టు, నైట్ క్లబ్బులు తీసివేయాలి. లేకపోతే జరుగుతున్న నేరాల్ని అరికట్టలేరు.

ఇక విద్యావిధానం గురించి చాలా మంది మాట్లాడారు. కాని విద్యా విధానం ఎలా ఉంది? మీరు విద్యను ఒక ట్రేడ్‌గా మార్చేశారు. అనేక ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చామంటున్నారు. 40 వేలు, 50 వేలు పెట్టి ఇంజనీరింగ్ సీట్లు కొనుక్కొని చదుకొవుకొని వచ్చి వాడు ఈదేశానికి ఏమి సేవ చేస్తాడు? ఇదేనా మన ప్లాను? విద్యను ట్రేడు చేయడమేనా మనయొక్క విధానం? ఉన్న కాలేజీలునడిపితే ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తారు. ఎలా ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కారంచేస్తారు? ఎమ్.ఏ.లు., బి.ఏ.లు చదువుకొని ఎంతమంది నిరుద్యోగులుగా ఉన్నారు? ఏ వృత్తి దొరకక ఉన్న కాలంలో ధరలు ఆకాశం అంటిపోయి, తిండి దొరకక ఉంటే డబ్బు ఇచ్చారని డబ్బుకు అమ్మేసి ట్రేడ్‌గా కాలేజీలు పెడితే ఎలా? ఎలిమెంటరీ స్కూల్సు పెంచామన్నారు. బాధ్యతగల మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని నాతోవస్తే నేను చూపిస్తాను. ఆ స్కూల్సుకు భవనాలు లేవు,

(Mr. Speaker in the Chair)

ఆట స్థలాలు లేవు, బల్లలు లేవు, ఏమీ లేవు. మరి స్కూల్సు పెంచి ఏమి లాభము? వాటిని ఈ దేశానికి, జనానికి ఉపయోగపడే విధంగా నిర్వహించనక్కర్లేదా?

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అని ఒకటి పెట్టాము. అక్కడ జరిగే తతంగం చూడాలే గానీ చెప్పడానికి వీలువడదు. బజారులో 5 శాతం వేసుకుని అమ్ముకునే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు 30 శాతం, 40 శాతం వేసుకొని అమ్ముతున్నారు. అక్కడ జరుగుతున్న అవకతవకలను ఏ మంత్రి అయినా బాధ్యత తీసుకొని సవరించగలరా చెప్పండి? బాధ్యత గల మంత్రులు వారు తీసుకొన్న సబ్జక్టుల్లో స్వంతంగా బాధ్యత తీసుకొని చూసి, ఆ ప్రాంతానికి వెళ్ళి వ్యవహారాలు చేస్తే తప్ప ఈ దేశానికి సరైన పద్ధతిలో నడిచే మంచి పరిపాలనను ఇవ్వలేరు. 12 సంవత్సరాలు అయిపోయింది గ్రామ పంచాయితీలకు, మునిసిపాలిటీలకు, పరపతి సంఘాలకు, బ్యాంకులకు ఎన్నికలు జరిపి. ప్రభుత్వ అధికారులకు ఈ సంస్థలను అప్పగించారు. ఎప్పటికప్పుడు ఎన్నికలు జరుపుతామని చెపుతూనే వాయిదా వేసుకుంటూ పోతున్నారు. ఈ ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే—ఈ దేశంలో సక్రమంగా ప్రజలు, ప్రభుత్వము కలిసి పనిచేయాలంటే ఈ లోకల్ బాడీస్‌ను ప్రజాప్రతినిధుల చేతుల్లో పెట్టండి. అప్పుడే సక్రమంగా అవి నడుస్తాయి. స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లో అవి ఉంటే దుర్వినియోగం అవుతాయి. అది స్వానుభవంతో చెపుతున్న మాటలు. అందువల్ల వాటికి వెంటనే ఎన్నికలు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. నేను హెచ్చరిక కూడా చేస్తున్నాను.

నేను తీరప్రాంతం వాణ్ణి. 1977లో తుఫాను వచ్చింది. అన్ని గ్రామాల

లోను కమ్యూనిటీ హాల్సు కట్టిస్తామని, మంచినీటి సౌకర్యం కలిగిస్తామని, ఇంకా ఏవేవో చేస్తామని చెప్పారు. కాని ఎన్ని గ్రామాలలో చేశారు? నాలుగోవంతు గ్రామాలలో కూడా చేయలేదు. ఎంతోమంది చనిపోయారు, పశువుల్ని కోల్పోయారు. అలా ఎన్నో గ్రామాలు నష్టపోయిన సందర్భంలో అక్కడ కమ్యూనిటీ హాల్సుగాని, ఇళ్లుకట్టడంగాని, రోడ్లు వేయడంగాని అమలుపరచలేదు. ఇప్పటికైనా వీటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. ఇటువంటి లోపాలు పెట్టుకొని ఏదో పరిపాలన చేస్తున్నామంటే సరిపోదు. వెల్ ఫేర్ స్టేటు అని చెప్పుకొన్నప్పుడు మనం ఖర్చుపెట్టే సొమ్ము సద్వినియోగం చెయ్యాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు తీసుకోవాలి పంపిణీ విధానం గురించి కూడా
12-10 p. m. చెప్తాను. ఎక్కడయితే, ఏ దేశములో అయినా సరుకులు దొరక్కుండా ఉండి బ్లాక్ మార్కెట్లో ఫ్రీగా దొరుకుతాయో అటువంటి సరుకులను మార్కెట్లో సక్రమంగా పంపిణీ అయ్యే మార్గం ఏర్పాటు చేయాలి. ఇందుకోసం గ్రామాలలోనూ, పట్టణాలలోనూ, తాలూకా లెవల్ లోనూ అన్ని పార్టీలతో కలిపి కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పి సభాముఖంగా చెప్పారు. ఇదివరకూ అందరి అభిప్రాయం అదే. ఈరోజుకు కూడా పట్టణాలలో గాని, గ్రామాలలో గాని, తాలూకా స్థాయిలో గాని అటువంటి కమిటీలు ఈ సరుకుల సరఫరా సక్రమంగా జరగడాన్ని పర్యవేక్షించేందుకు ఏర్పాటు కాలేదు. సరుకులు బ్లాక్ మార్కెట్ జరక్కుండా చూడడానికి ఈ కమిటీలను త్వరలోనే ప్రభుత్వము ఏర్పాటు చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నమరసింహారెడ్డి :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ఈ తీర్మానానికి నా మద్దతును ప్రకటిస్తూ ఈ తీర్మానముపై సోదర సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో కొందరితో ఏకీభవిస్తూ తమ ద్వారా ఈ సూచనలు ప్రభుత్వానికి చేయదలిచాను. ముఖ్యముగా గవర్నరుగారి ప్రసంగములో ఎన్నో రోజులుగా ఈ రాష్ట్ర ప్రజలు, ఈ దేశ ప్రజలు ఎదురు చూస్తున్నటు వంటి లోకాయుక్త, ఉపలోకాయుక్తకు సంబంధించినటువంటి అంశం గురించి ప్రస్తావించడం, ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం. ప్రభుత్వ అధికారాలు సక్రమంగా ఉండవలెనంటె, ప్రజాస్వామ్య పరిరక్షణకై ఈ అంశం చాలా విధాలుగా దోహదం చేస్తుందని మనవి చేస్తున్నాను. ముఖ్యముగా ఈ అంశం గురించి శ్రద్ధ తీసుకున్నందుకు న్యాయశాఖామాత్యులకు కృతజ్ఞతలు చెప్పక తప్పదు. ఇంతేగాక లీగల్ ఎయిడ్ టు ది పూర్ ఈ విషయంగా జస్టిస్ భగవతి గారు ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. Free legal Aid to the poor. ఈ కార్యక్రమం చే పట్టడం జరిగింది. మన రాష్ట్రం కూడా అధికంగా నిధులు కేటాయించింది. ఈ కార్యక్రమాన్ని తీసుకొని పేద ప్రజలకు సహాయపడవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను. కోర్టు ఫీజు రిడక్షను గురించి మెన్షన్ చేయడం జరిగింది. అది కూడా ఎన్నో సంవత్సరాలుగా

ఈ రాష్ట్రములో చెబుతూ వచ్చారు. ఈ కార్యక్రమానికి చట్టరూపంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. గవర్నరుగారి ప్రసంగములో తెలంగాణా ప్రాంతములో తీవ్రక్షామ పరిస్థితులు ఏర్పడిన మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజల చిరకాల వాంచితమైన ప్రియదర్శిని జూరాల ప్రాజక్టుకు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేయడం జరిగింది. శంఖుస్థాపనే కాదు ఎక్కువగా నిధులు కేటాయిస్తే నిర్ణీత కాలములోపల అది పూర్తయే అవకాశం ఉందని, అందుకోసం ఎక్కువగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇంటర్-స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్స్ ట్రిబ్యునల్ ద్వారా కృష్ణానది ద్వారా లభించిన 800 టి.యం.సి. నీరు ఒక చుక్క కూడా పోకుండా ఉపయోగించడం జరిగింది. మరల 45 టి.యం.సి. కృష్ణానది లోపల మళ్లించడానికి ప్రభుత్వం దగ్గర ఒక కార్యక్రమం సిద్ధముగా ఉంది. ఈ 45 టి.యం.సి.తో పాటు 11 టి.యం.సి. బై వే ఆఫ్ రిజనరేషన్ వస్తుందని ఇంజనీర్సు చెప్పారు. మొత్తం 56 టి.యం.సి.లో 19 టి.యం.సి నాగార్జునసాగర్ క్రింద తెలంగాణా ప్రాంతానికి ఇదివరకే ఇస్తామని నలుగురు ముఖ్యమంత్రులు ఈ హౌవుస్‌లోపల హామీ ఇవ్వడం జరిగింది. 56 టి.యం.సి.లో 19 పోతే మిగిలిన 37 టి.యం.సి ఏ ప్రాంతానికి ఎంతెంత ఇవ్వవలసినది నిర్ణయించేందుకు ఒక పొలిటికల్ డెసిషన్ తీసుకొనే విషయములో ప్రభుత్వం దీని గురించి నిర్ణయం తీసుకోవలని ఉందని మనవిచేస్తున్నాను.

భీమా ప్రాజక్టు గురించి మనము పత్రికలలో చదువుతూ వచ్చాము. హైదరాబాదు రాష్ట్రం ఉన్నప్పటి నుంచి త్వరలో వస్తుందని వింటూవే వచ్చాము. భీమా ప్రాజక్టు గురించి మన సుధాకరరావుగారు కూడా సరిగా వారి అభిప్రాయం తెలుపలేదు. అధికారులు చెపుతున్నారు. ఆ ప్రాజక్టు గురించి గవర్నరుగారి ప్రసంగములో తెలుపలేదు. శ్రీశైలం ప్రాజక్టు లెఫ్టు రెగ్యులేటర్ కనస్ట్రక్షన్ గురించి గవర్నరుగారి ప్రసంగములో చెప్పడం జరగలేదు. ఈ రెండు విషయాలు ఈ ప్రాంతానికి చాలా అవసరమైనవి. ఈ శ్రీశైలం ప్రాజక్టు కంప్లీటు కావడానికి ముందే రు. 2 కోట్లుతో దీనిని చేపట్టాలి. కంప్లీటు అయిన తరువాత చేపట్టడానికి వీలుకాదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకని తక్షణమే రు. 2 కోట్లు లెఫ్టుసైడ్ రెగ్యులేటర్‌కి శాంక్షను చేయాలి. ఈ భీమా ప్రాజక్టు విషయములో కూడా తగు చర్యలు తీసుకోవాలని మరల మనవిచేస్తున్నాను.

కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ ప్రాజక్టులు కనస్ట్రక్టు చేస్తూ ఒక్కొక్క ఎకరానికి రు. 30 లేక రు. 40 నీటి పన్నయికి చార్జి చేస్తున్నారు. రు. 2 కోట్లు, రు. 3 కోట్లు, ఖర్చు చేసిన లిఫ్టు ఇరిగేషన్ స్కీము క్రింద ఎకరానికి రు. 170 నుంచి రు.250 వరకు వసూలు చేయడం జరుగుతున్నది. ఈ డిస్‌పారిటీ తీసివేసి అందరికి ఒకే విధంగా వాటర్ రేటు ఛార్జి చేసే దానికి వీలుగా ఈ ప్రభుత్వం దీనిని దృష్టిలో ఉంచుకొని దీనికి చట్టరూపంగా షేప్ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయంలో ముఖ్యంగా మనవిచేసేది ఏమంటే గవర్నరుగారి

ప్రసంగములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మెగావాట్లలో ఎక్కువ మెరుగుపడిందని చెప్పడం జరిగింది. బాగుంది. వాస్తవంగా విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల ఫంక్షనింగు, అధికారుల నిర్లిప్తత వైఖరి వల్ల ఈ రోజు పవర్ ఫెయిల్యూర్స్ జరుగుతూ ఉన్నాయి. ఎన్నోచోట్ల పవర్ షార్టేజి, వస్తూ ఉంది. ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి మన రాష్ట్రములో ఆటమిక్ పవర్ ప్లాంటు స్థాపన విషయములో చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

తమరు బార్ నుంచే వచ్చిన వారు. మన సభలో చాలా మంది బార్‌ని రిప్రజెంట్ చేసిన వారే. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సుప్రీమ్ కోర్టు బెంచిని హైదరాబాదులో పెట్టవలసిన అవశ్యకత గురించి హైకోర్టు బార్ అసోసియేషన్, ఎన్నో బార్ అసోసియేషన్స్ రిజల్యూషన్స్ పాస్ చేయడం జరిగినదని తమకు బాగా తెలుసు. ఈ విషయములో న్యాయశాఖామాత్యులు తక్షణమే ప్రభుత్వము ద్వారా కేంద్ర ప్రభుత్వముతో సంప్రదింపులు జరిపి హైదరాబాదులో సుప్రీమ్‌కోర్టు బెంచిని ఏర్పాటు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని మరల తమ ద్వారా వారి దృష్టికి తెస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఎర్రియ్య రెడ్డి (భద్రాచలం):—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగములో ట్రైబల్స్ అభివృద్ధి గురించి ఏమి లేదు. కాని ట్రైబల్ భూములు విషయములో లాండ్ ఎలియనేషన్ చట్టు, క్రింద గిరిజనుల అభివృద్ధి ఎక్కడా బాగా అవడం లేదు. భూములు ధనిక భూస్వాముల చేతులలోనే ఉంటున్నాయి. ఎక్కడయినా అమలు జరిగితే ఏ 5 ఎకరాల తరి, 5 ఎకరాల మెట్ట ఉన్న నాన్‌ట్రైబల్ రైతుల మీదే తప్ప ధనిక భూస్వాముల పై ఈ చట్టం అమలు జరపడం లేదు.
12-20 p.m. నాన్ ట్రైబల్ పేదల క్రింద వున్న భూమిని గురించి రెండు పరిష్కారం మార్గాలు ఉన్నాయి. అవేమిటంటే ధనిక రైతుల వద్దనున్న భూమిని తీసుకొని నాన్ ట్రైబల్స్‌కు ఇవ్వాలి లేదా దానికి సమానమైన భూమిగాని లేక అదనంగా గాని భూమిని ఫారెస్టునుండి తీసుకొని నాన్ ట్రైబల్స్‌కు ఇవ్వాలి. అలాగే ట్రైబల్స్ విషయంలో కూడా ధనిక రైతుల వద్ద నున్న భూమిని తీసుకొనిగాని లేక ఫారెస్టు భూమిని గాని వారికి ఇవ్వాలి. ఇకపోతే 1964 పూర్వంనుంచి స్వాధీనంలోగల భూముల విషయంలో ఆ భూములు సాధ్వీనంలో వున్నవారికి పట్టాలు ఇవ్వాలని ఆదేశించే జి. ఓ. ను అమలుజరపలేదు. నీటి పారుదల వనరులు గల ఏజెన్సీ ప్రాంతాలలో మైనర్, మీడియమ్ ఇరిగేషను ప్రాజెక్టులు వున్నాయి. కొన్ని ప్రాంతాలలో నూటికి 5 శాతం నీటిని కూడా మనం వినియోగించుకోవడం లేదు, కాబట్టి నీటి వనరులను సక్రమంగా వినియోగించుకొనడానికి తగిన డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. ఉదాహరణకు ఇరిగేషన్ ప్రాజెక్టులకోసం నూటికి నాలుగు వంతులు ఏజెన్సీ ప్రాంతాలలో ఖర్చు పెట్టాలని వుంది. కాని అనేక సంవత్సరాలుగా ఖర్చు పెట్టడం లేదు. ఇప్పటికైనా పెద్ద ఎత్తున నూటికి 25 వంతుల డబ్బు కేటాయించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి వనరుల ఉపయోగానికి ఎక్కువ సొమ్ము కేటాయించి మెట్ట ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టుల క్రింద పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. మంచినీటి కొరత వున్న

ప్రాంతాలలో బోర్ వెల్స్ ఏర్పాటు చేసినప్పటికి 80 శాతం బోర్ వెల్స్ పనిచేయడం లేదు. కాబట్టి పెద్ద ఎత్తున బావులు త్రవ్వించడం, మరియు ఇప్పుడు వున్న బోర్ వెల్స్ సక్రమంగా పని చేసేటట్లు చూడాలని కూడా కోరుతున్నాను. ఇకపోతే వులిటాకు కూలీలకు, అడవులలో పని చేసే కూలీలకు గిట్టుబాటు అయ్యే విధంగా కూలీ ఇవ్వడం లేదు. కాబట్టి వులిటాకు కూలీలకు 100 ఆకులకు 12 పైసల చొప్పున ఇవ్వాలి. ఇక టింబర్ డిపోలలో పని చేసే కూలీలు రోజూ అడవిలో కష్టపడి పని చేయవలసి వుంటుంది కనుక వారికి రోజుకు 15 రూపాయల చొప్పున ఇవ్వాలని కోరుతున్నాను. ఇకపోతే గిరిజన కార్పొరేషన్ ట్రైబల్స్‌ను దోచుకొనే సంస్థగా తయారైంది. చింతపండు, బంక ముష్టిగు వస్తువులకు మార్కెట్ ధర ఇవ్వడం లేదు. అట్లాగే గిరిజనులకు నిత్యావసర వస్తువులను చౌక ధరలకు విక్రయించడం లేదు. సేల్స్‌మెన్ దగ్గరనుండి పై అధికారుల వరకు కోట్లాది రూపాయలు మింగి కూర్చున్నారు. కాబట్టి నిజాయితీపరులైన అధికారులను నియమించాలి. అర్హులైన గిరిజనులకు వీటిలో ఉద్యోగాలు కల్పించాలి. ఇకపోతే ఐ.టి.డి.ఏ. ఉంది. ఈ గిరిజనాభివృద్ధి సంస్థఅంతా కూడా అధికారుల జేబు సంస్థగా తయారైంది. వీటికి 8 ఆఫీసులు వున్నాయి. వీటిలో దోపిడీలు జరుగుతున్నాయి కాబట్టి నిజాయితీగల ఆఫీసర్లను వీటిలో నియమించాలని కోరుతున్నాను. రాజకీయ ప్రయోజనాలతో, లంచ గొండితనంతో అసమర్థులైన వారిని వేస్తున్నారు. కాబట్టి వీటిలో కూడా ట్రైబల్స్‌ను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఇకపోతే దొంగ సర్టిఫికేట్ల విషయం చూసినప్పుడు నాకు ఆశ్చర్యంగా వుంది. హైదరాబాదు సిటీలో వున్న రెడ్లు కొండ రెడ్లమనీ అట్లాగే కొండ కాపులమని కుమ్మరి, గౌడ, వెలమ కులాల వారు ట్రైబ్ సర్టిఫికేట్స్ తీసికొని మెడికల్, ఇంజనీరింగ్ మొదలగు కాలేజీలలో చేరి ప్రయోజనం పొందుతున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడెక్కడ ఏ జిల్లాలలో ఏ కులస్థులు వున్నారనే విషయమై లెక్కలు ఉన్నాయి. హైదరాబాదులో కొండరెడ్లు ఉన్నారనే సంగతి నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇటువంటి దొంగలు ఉన్నారు. కాని వీరినీ, వీరికి సర్టిఫికేట్స్ ఇచ్చిన వారినీ శిక్షించాలను కొంటే ఇప్పుడున్నటువంటి కోర్టులు ఏమీ చేయలేకపోతున్నాయి, పోనీ అని కొట్టివేస్తున్నారు. ఇక చదువు విషయం వచ్చేటప్పటికి గిరిజనులలో నూటికి ఒక్కరు కూడా చదువుకొనేవారు లేరు. హైదరాబాదులో ఉన్న ప్రభుత్వ స్కూల్సు పిల్లలకు సరిపోవు. ఉన్న కొద్ది స్కూళ్ళలో సగంమంది పంతుళ్ళు లేరు. పంతుళ్ళు వున్న స్కూళ్ళలో సగం రోజు చదువు లేదు. కాబట్టి ఆశ్రమ స్కూల్సు ఎక్కువగా పెట్టాలి. రానున్న మూడు ఏళ్ళలోనైనా గిరిజన పిల్లలందరికి స్కూలు మరియు హాస్టలు వసతులు కల్పించాలి. నా నియోజక వర్గంలో చూసినట్లయితే ట్రైబల్ హాస్టల్స్‌లో వుంటున్న విద్యార్థులకు తిండి లేదు. స్కూలు విద్యార్థులకు సరైన బట్టలుగానీ, వైద్య సదుపాయాలుగానీలేని సందర్భాలు ఉన్నాయి. స్కూలు విద్యార్థులకు ఈ మధ్యకాలంలో అసలు తమకు బియ్యం సరఫరా కాలేదనీ హాస్టలు వార్డెన్, హెడ్ మాష్టరూ చెపుతున్నారు. ఆ విషయం తమ దృష్టికి, తీసుకొని

వస్తున్నాను. కాబట్టి అక్కడ సప్లయి సరిగా జరిగేటట్లు వెంటనే చర్యలు తీసుకోవాలనికోరుతున్నాను. ఇకపోతే అప్పుల విషయం చూసినట్లయితే బ్యాంకులనుండి కానివ్వండి, ఎల్. ఎం. బి. నుండి కానివ్వండి గిరిజనుల పేరుతో దళారులు అప్పులు తీసుకొని లక్షలాది రూపాయలు కాజేస్తున్నారు. కాని ఈ బకాయీలు కట్టే విషయంలో మాత్రం గిరిజనులపై వత్తిడి తెచ్చి జప్తు చేసే పరిస్థితులు ఏర్పడు న్నాయి. కాబట్టి ఆ విషయాన్నికూడా పరిశీలించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఆయిల్ ఇంజన్సు మార్కెట్లో డబ్బు పెట్టి కొన్నట్లయితే 3,000/- రూ. లు అవుతుంది. కాని ఎల్. ఎం. బి. లోన్స్ తీసుకొని ఆయిల్ ఇంజన్స్ తీసుకోవాలంటే 5, 6 వేల రూపాయల చొప్పున అమాయకులకు అంటగడుతున్నారు. అమాయకులైన గిరిజనులు ఆయిల్ ఇంజనులు నడిపించలేని పరిస్థితులలో వాటిని నాన్-ట్రైబల్స్‌కు ఇవ్వవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నాన్-ట్రైబల్స్ కొంత కాలం వాటిని వాడుకొని సకాలంలో మంచి కండిషన్‌లో గిరిజనులకు తిరిగి ఇవ్వకపోవడం వల్ల గిరిజనులు వ్యవసాయం చేసుకొనే సమయానికి ఆ ఆయిల్ ఇంజన్స్ వాడుకోబోతే అవి పని చేయడంలేదు. ఈ ఆయిల్ ఇంజన్స్ మూలంగా ట్రైబల్స్ వద్ద సూపర్‌వైజరు మున్నగు అధికారులు వెయ్యి రూపాయల చొప్పున ఆదాయం సంపాదిస్తున్నారు. అంతేకాదు, భూములను బాగుచేసుకొనడంకోసం లోన్ కొరకు అప్లికేషన్ పెడితే లోన్ తొందరగా సాంక్షన్ కాదు, కాని ఆయిల్ ఇంజన్‌కోసం లోన్ తొందరగా ఎందుకు సాంక్షన్ చేయడం జరుగుతోంది అంటే వెయ్యి రూపాయలు తమకు రావాలనే ఉద్దేశంతో అధికారులు తొందరగా సాంక్షన్ చేస్తున్నారు. ఇకపోతే వైద్య సౌకర్యాల విషయంలో చూస్తే ఏజెన్సీ ప్రాంతాలలో సుమారు 90 హాస్పటల్సు ఉన్నాయి 30 ఆసుపత్రులలో మాత్రం డాక్టరువున్నారు. పెక్కు ఆసుపత్రిలలో తగిన సౌకర్యాలుగాని, డాక్టర్లుగాని లేరు. డాక్టరు లేని చోట్ల డాక్టరు వున్నట్లు కాగితాల మీద కనిపిస్తోంది, అదే విధంగా డాక్టర్లు వున్న చోట్ల లేనట్లు కాగితాల మీద కనిపిస్తుంది. ఇప్పుడు వున్న ఆసుపత్రులు కూడా సరిపోవు కాబట్టి ఏజెన్సీ ప్రాంతాలలో ఇంకా ఎక్కువ ఆసుపత్రిలను తెరిచి, నిజాయితీపరులైన డాక్టర్లను నియమించి తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని మనవిచేస్తున్నాను. ఇక మరొక విషయం నేను మనవిచేయదలచుకొన్నాను. అదేమిటంటే అటవీ సంపదను ఆధారంగా చేసుకొని చిన్న పరిశ్రమలు మరియు పెద్ద పరిశ్రమలు పెద్ద ఎత్తున ప్రారంభించాలి, వాటిలో గిరిజనులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఇకపోతే ఈ మధ్యనే ప్రభుత్వం 5 ఎకరాల తరి, 10 ఎకరాలు మెట్ట వున్న రైతులకు శిస్తు మాఫీ చేసిందని చెపుతున్నారు. మా ప్రాంతంలో అది అమల్లో లేదు, శిస్తు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం శిస్తు రద్దు చేసిందికదా అని అధికారులను అడిగితే పైనుంచి ఆర్డర్స్ రాలేదు కాబట్టి శిస్తును వసూలు చేస్తున్నామని వారు అంటున్నారు. ఈ సంవత్సరం ఖమ్మం జిల్లాలో కొన్ని యింటీరియర్ ప్రాంతాలలో వర్షాధారం లేకపోన్నవగైరా పంటలు నష్టపోయి చాల ఋణభారానికి లోనుఅయినారు. ఖమ్మం జిల్లాలో కూడ నిష్పక్షపాతంగా ప్రకటించాలి. అలాగే భద్రాచలం

పట్టణం. అది పెద్ద దేవస్థానం ఉన్న పట్టణం. అక్కడ నీటిపారుదల లేదు. 12-30 p.m.
ఒకపూట వస్తే రెండోపూట నీరు దొరికే స్థితి లేదు. బస్ స్టాప్ దగ్గర నీటి సదుపాయం గాని, స్త్రీలకు మరుగుదొడ్లు గాని లేని పరిస్థితి వున్నది. ఆ కొరత కూడ తీరుస్తారని ఆశిస్తున్నాను.

## STATEMENT BY THE MINISTER FOR LAW AND LEGISLATIVE AFFAIRS.

### re: Collapse of Bridge in Warangal district.

Sri E. Ayyapu Reddy: —Mr. Speaker, Sir, I regret to inform the House of an accident which occured at 3.30 P.M. on 24th February, 1981 when a bridge under construction across Munneru river, about four kilometres from Dornakal in Mahaboobabad taluq of Warangal district gave away. While the labourers were working, one of the spans of the bridge suddenly collapsed resulting in the instantaneous death of two persons and injury to some others. On hearing this, the District Collector, Khammam, along with Police, Fire Services and Medical personnel with ambulance rushed to the spot. 41 injured persons have been removed to the Government Hospital Khammam, out of whom 20 have been admitted as in-patients. Two out of the 20 in-patients who sustained head injuries are reported to be in a serious condition. The remaining 21 who received simple injuries are under observation. The Collector and S.P., Warangal along with the staff are supervising rescue and relief operations.

The Chief Minister has deputed the Minister for Roads & Buildings, the Minister for Medical and Health and the Minister for Technical Education to supervise rescue and relief arrangements. Government have announced payment of an ex-gratia of Rs. 1000. to the next of kin of the deceased and Rs. 500 - to those grievously injured. On receipt of full information a detailed statement would be made.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—తమ దృష్టికి వచ్చినదో లేదో గాని చాల దారుణమైన విషయం. ఇక్కడ సభానాయకుడు చదివిన స్టేట్‌మెంట్‌కు ప్రభుత్వం యింతకు ముందు విడుదల చేసిన ప్రకటనకు పొంతన లేదు. మేము రూలు 329 క్రింద నోటీసు యిచ్చినప్పుడు ముందుగా మేము చెప్పాలి. వారు తరువాత చెప్పాలి, తమరు అనుమతి యిచ్చారు గనుక చెప్పారు. The Department of Information and Public Relations has issued a press hand-out yesterday night. Fifty persons died and hundred persons injured when a road-bridge under construction near Dornakal in Warangal dist. gave way today. The Chief Minister Mr. T. Anjaiah has ordered a judicial enquiry into the accident. The Minister did not mention anything about it. He

expressed his profound shock and conveyed his heart-felt sympathies to the bereaved families. The Chief Minister announced an ex-gratia payment of Rs, 1000 each to the next of the deceased and Rs. 500 each to those injured in the accident and wished them speedy recovery Mr. Anjaiah directed the Minister for Roads & Buildings Mr. Divi Kondaiah Chodary to proceed to the spot immediately and Mr. Chowdary accompanied by the Chief Engineer, Roads & Buildings Dept. rushed to the scene of the accident, The Medical and Health dept, has been alerted to make all arrangements for the treatment of the injured. నిన్న సాయంత్రం కూడ అన్ని పత్రికలకు, ఆల్ యిండియా రేడియోకు పంపిస్తూ

It was announced that 50 people have died on account of this accident. Here the main issue is ఎవరైతే ప్రమాదంలో దెబ్బతిన్నారో వారికి తక్షణ సహాయం అందించడం విషయం మంత్రిగారు చెప్పారు మాకు కూడ సానుభూతి వున్నది. ముగ్గురు మంత్రులు వెళ్లారు అని చెప్పారు. ఇలాంటి యిన్సిడెంట్ జరిగినప్పుడు We take it in the real spirit. But, the way in which the Information Department has dealt with the case, it is astonishing and shameful. We can understad when they commit a mistake మామూలు న్యూస్ ఏదైన్ని యిస్తే but, this is a thing which is shocking us. The Government has not contradicted it. Afterwards they again telephoned to the Press and there is some correction. I am wondering how the Department is functioning. ఇన్ఫర్మేషన్ డిపార్ట్మెంట్ నిద్రపోతున్నారో, ఎంత తెలివి తక్కువగా ఎంత అసంబద్ధంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తున్నది, ఇది మొదటిసారి కాదు, మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను, 20 రోజుల క్రిందట తిరుపతి దగ్గర యాక్సిడెంట్ లో 8 మంది చనిపోయిరని పొరపాటున ఫ్లాష్ చేస్తే సెకండ్ టైమ్ మళ్లీ యిచ్చినారు. ముఖ్య మంత్రిగారు సెకండ్ టైమ్ కూడ చనిపోయినట్లు యిచ్చినారు, వెరిఫై చేసుకోకుండా కండొలెన్స్ మెసేజ్ యిచ్చారు కోటిరెడ్డిగారు కూడ చనిపోకుండా కండొలెన్స్ మేసేజ్ యిచ్చారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—జై ప్రకాశ్ నారాయణ గారి విషయంలో కూడ అలాగే జరిగింది.

Sri M. Venkaiuh Naidu:—Information at that time wa different.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఏమైనా గాని ప్రభుత్వాన్ని నిందించేదాని ఆస్కారం కల్పించడం మంచిది కాదు.

Sri M. Venkaiah Naidu:—Even tragedy you are politicising Why should you rush to the Press? They have their own agencies You are trying to take Political advantage of it and you have announce

to the press even before the Minister start from this place. There are people who have seen the Minister even yesterday night. At the same time a compereh nsive enquiry should be conducted and the follow up action which the Chief Minister has taken should be informed to the House.

శ్రీ టి. అంజయ్య:—ఒక న్యూస్ వచ్చినది. నేను కూర్చున్నాను. హోమ్ మినిష్టర్ గారు కూర్చున్నారు. చీఫ్ సెక్రటరి కూర్చున్నారు. ఐ.జి.పి ఉన్నారు. సెంట్రల్ యింటెలిజెన్సి వారు ఉన్నారు. యాక్సిడెంట్ అయినది చెప్పారు. వేరే విషయాలు మాట్లాడుతున్నాము. మాట్లాడుతున్నప్పుడు వైర్ లెస్ మెసేజ్ వచ్చింది. కలెక్టరుగారు యిచ్చిన వైర్ లెస్ మెసేజ్‌లో యింతమంది చనిపోయినారని అన్నప్పుడు నేను కాదు, ఏ ముఖ్యమంత్రి అయినా తొందరగా తీసకోవలసిన యాక్షన్—వారికి మెడికల్ ఫెసిలిటీస్, ఫైనాన్షియల్ బెనిఫిట్స్ అన్నీ కూడ ఎనౌన్స్ చేశాము. కండోలెన్స్ తప్పకుండా పంపించవలసి వున్నది. మంత్రులను కూడ పంపించాము. ఇక్కడ కూర్చుని మీ అందరి మాటలు విన్న తరువాత చూడాలనా? ఇందులో పొలిటికల్ మోటివ్ ఏమి వున్నది? ఇందులో మాకు వచ్చేది ఏమి వున్నది? ఇన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత we have to act accordingly.

Sri M Venkaiah Naidu :—That is the greatness which Mahatma Gandhi gave to us you have a right to disagree.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు జరిగింది చాలా బాధాకరమైన విషయం. విషాదకరమైన పరిస్థితి. ఇందులో పొలిటికల్ ఎడ్వాంటేజ్ తీసుకొనే ప్రసక్తి లేదు, రాకూడదు. యాక్చువల్‌గా యిన్‌ఫర్మేషన్ వచ్చినప్పుడు అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో నేను కూడ అక్కడ ఉన్నాను. కలెక్టరు వైర్ లెస్ మెసేజ్ వచ్చిన తరువాత ఏ ముఖ్యమంత్రి అయినా తీసుకోవలసిన చర్య తీసుకొన్నారు వారు. , అది స్పాంటేనియస్‌గా వచ్చినది. ముఖ్యమంత్రి ఏది చేయాలో అది చేశారు. అది చేసిన అరగంట, గంట తరువాత యిద్దరు చనిపోయినారని వచ్చినది. ఆయన అప్‌సెట్ అయినారు. డి. ఎస్. పి. సి, ఎస్. పి.ని ఏక్చుయల్ పొజిషన్ కనుక్కోమని చెప్పారు.

తరువాత ముందు వచ్చిన సమాచారం రాంగ్ అని తెలిపోయింది. సంతోషించవలసినది ఏమిటంటే 50 మంది కాకుండా ఇద్దరే చనిపోయారు. ఇద్దరు చనిపోయారనేదే ఒక బాధ. 50 మంది చనిపోతే ఇంకా ఎక్కువ బాధ పడవలసి వుండేది. అంతవరకు మనం కొంత తృప్తిపడాలి. ఇవి యాదృచ్ఛికంగా వచ్చే పొరపాట్లు తప్ప పొలిటికలైజ్ చేయడానికి ఏమీ లేదు. I had been on the scene. Next we have to see what has to be done andwhat should be done. తీసుకోవలసిన చర్యలు . తీసుకున్నారు. హాస్పటలులో చేర్చడం, కావలసిన ప్రథమోపాయాలు చేయడం అన్నీ చేసారు. జరుగుతోంది. ముఖ్యమంత్రిగారిని

నేను కోరేది ఏమిటంటే— మీరు చేసే ఇంక్వైరీ ఈ సమాచారం రాంగ్‌గా ఇచ్చారా, లేదా అనే దానిపై కాదు. అటువంటివి ఒక విధంగా హ్యూమన్ మిస్టేక్స్. ఎందుకు ఇటువంటి యాక్సిడెంట్ జరిగింది అనేది చూడాలి. ఇది వరకు ఒకసారి పొన్నూరు వద్ద కడుతున్న బ్రిడ్జి పడిపోయి ఇద్దరు చనిపోయారు. కన్‌స్ట్రక్షన్ లోపమా, డిజైన్ లోపమా ఈ విషయమై శ్రద్ధ తీసుకుని ఇంక్వైరీ చేయించడం మంచిది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— ముఖ్యమంత్రి గారికి హఠాత్తుగా అంత కోపం ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:— అది వదలివేయండి. Please forget ab ut it.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ముఖ్యమంత్రిగారికి అట్లా కోపం వస్తే హౌస్‌కు మంచిది కాదని చెబుతున్నాను. పొలిటికల్ మోటివ్ అన్నారని వారికి కోపం వస్తే మరల మాకు కోపం వస్తే జరిగేది ఎట్లా?

మిస్టర్ స్పీకర్:— కోపం వస్తే ఎట్లా అంటూ వారికి మరల కోపం తేవడానికి ఎందుకు ప్రయత్నం చేస్తారు ?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— కోపం వచ్చే హక్కు రెండు వైపులా ఉంటుందని మనవి చేస్తున్నాను తప్ప మరొకటి కాదు.

శ్రీ టి. అంజయ్య:— పొలిటికల్ మోటివ్ అంటే అన్నాను కాని మీరు చెప్పేది నేను వినను అన్నానా ?

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— పొలిటికల్ మోటివ్ అని ఎవరు అన్నారు? సమాచారం ఇవ్వడంలో ఈ విధంగా బంగ్లింగ్ చేసిన వారిపై ఏమి చర్య తీసుకున్నారు అన్నాను. మరణించినప్పుడు కండోల్ చేయడము సరైనదే. The Chief Ministe; has rightıy done it. బ్రిడ్జికి సంబంధించి మీరు అన్నట్లుగా ఇంక్వైరీ జరుపవలసిందే. విచారించవలసిందే. సమాచారం ఇవ్వడంలో ఇటువంటి మేజర్ పొరపాట్లు జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలంటే, వాటిపై మాట్లాడకూడదంటే, బైటకు తీసుకురాకూడదంటే ఎట్లా? I am very sorry to say like this. Our prestige is at stake outside. Ii it the wɪy the Department should behave?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఒక సమాచారం వచ్చింది. ముఖ్యమంత్రిగారు చాలా ప్రాంప్ట్‌గా యాక్టు చేసారు. వారు తీసుకున్న స్టెప్స్ విషయంలో మాకు భేదాభిప్రాయం లేదు. ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటు బంగ్లింగ్ ఐనా కలెక్టరు చేసిన బంగ్లింగ్ ఐనా బాధ్యత ప్రభుత్వానిదే. 50 మంది చస్తే జుడిషియల్ ఇంక్వైరీ అన్నారు. ఇద్దరు చస్తే కాదన్నారు. విత్‌డ్రా చేసుకున్నారు. Fifty Persons were inju ed in th accident. Luckly most of them were saved. All of them would have been killed. The magnitude of accident is not to be judged in terms of number of deaths, but in terms of lapse of the Department. How can the Government announce withdrawal of judicial enquiry?

శ్రీ టి. అంజయ్య :—విత్‌డ్రా చేసుకోలేదు. పూర్తి డిటైల్సు గురించి చూస్తున్నాము. విడబ్లు మంత్రి చౌదరి గారు అక్కడ ఉన్నారు, మెడికల్ మినిస్టర్ ఉన్నారు. ప్రొద్దుటే నాకు ఫోను చేసారు. వచ్చి పూర్తి స్టేటుమెంటు చేస్తాం అన్నారు. పూర్తి వివరాలతో రిపోర్టులు వచ్చిన తరువాత I have to decide.

Sri M. Venkaiah Naidu :—You have already decided. It has come in the press. Now how can you go back?

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—ముఖ్యమంత్రి గారు దయతో జుడిషియల్ ఇంక్వైరీ ఎనౌన్స్ చేసాడు తరువాత మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అన్నాడు, తరువాత ఇప్పుడు ఎటువంటి ఇంక్వైరీ అనేది డిసైడ్ చేస్తాం అంటున్నారు. To get at the truth of the situation, a judicial enquiry is must.

శ్రీ టి. అంజయ్య :—జుడిషియల్ ఇంక్వైరీ చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. అవసరమైతే చేస్తాం. పూర్తి వివరాలు వచ్చిన తరువాత నిర్ణయం చేస్తాం. రిపోర్టు ఈ సభ ముందు కూడా పెడతాం. ఐ యామ్ నాట్ హైడింగ్ ఫర్ జుడిషియల్ ఇంక్వైరీ. వెనుక్కుపోయే సంగతి లేదు.

మిస్టర్ స్పీకర్ :—పూర్తి రిపోర్టు వచ్చిన తరువాత సభ ముందు పెడతాం అన్నారు కనుక అవసరమైతే చర్చ అప్పుడు పెట్టుకోవచ్చును. ఇప్పుడు ఇంతటితో సరిపోతుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—ఎవరికి కోపం లేదు, అందరికి సంతాపం కలిగించే ఘటన ఇది. అసలు ఏ కారణం వల్ల అక్కడ బ్రిడ్జి పడిపోయింది, దానికి బాధ్యులు ఎవరు? కంట్రాక్టర్లా, ఇంజనీర్లా, ఇద్దరూనా? ఇవన్నీ నిర్ధారణ కావాలంటే జుడిషియల్ ఇంక్వైరీ ఈజ్ ది మస్ట్—

మిస్టర్ స్పీకర్ :—ఇటీజ్ ఓవర్.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—రిపోర్టు ఎప్పటి లోగా తెప్పిస్తారో చెప్పండి.

శ్రీ బి. రామారావు :—అవసరమైతే జుడిషియల్ ఇంక్వైరీ చేయిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. సమాచారం వెంటనే రాగానే తీసుకోవలసిన చర్యలు తీసుకుంటారు, అందుకు అభినందించవలసింది పోయి—ముఖ్యమంత్రిగారు ఎష్యూరెన్స్ ఇచ్చినప్పటికి—

Sri M. Venkaiah Naidu: —If they are trying to find fault with us, we are sorry. When there is an accident, he has condoled. That's all. అభినందించడాలూ సన్మానించడాలూ—ఏమిటి ఇదంతా?

శ్రీ బి. రామారావు :—ఇందులో పొలిటికల్ మోటివ్ ఉందనడం మంచి పద్ధతి కాదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ముఖ్యమంత్రిగారు కాని మరొక మంత్రిగారు కాని ప్రభుత్వం తరఫున సమాధానం చెప్పవలసిందే. ఏదైనా చర్చ సందర్భంలో సమర్థిస్తూ మాట్లాడవచ్చు. వేరే సందర్భాలలో సభ్యులు ఎప్పుడు లేచినప్పటికి ప్రభుత్వం నుంచి సమాచారం

తెలుసుకోడానికే తప్ప మంత్రి ఇచ్చిన సమాధానాన్ని సమర్థించడానికి కాదు. మేము ఎప్పుడు ప్రశ్నలు వేసినప్పటికి మంత్రి గారు సమాధానం ఇవ్వకుండా అధికార పక్ష సభ్యులు మంత్రులు కాదలచుకుని కాలేకపోయిన వారందరూ సమాధానం ఇవ్వడానికి లేవడం మంచి పద్ధతేనా?

మిస్టర్ స్పీకర్ :—ముఖ్య మంత్రిగారు ఏదో చెప్పారు. నిజానికి తరువాత సభ్యులెవరూ మాట్లాడకుండా కూర్చోవలసిన విషయం. కొంత మంది సభ్యులు కొంత వివాదాన్ని లేవదీసినప్పుడు, లేపినవారికి వివాదం లేవడానికి ఎంత హక్కు ఉందో దానికి సమాధానం చెప్పడానికి కూడా మిగతా వారికి అంత హక్కు ఉంది.

Sri M. Venkaiah Naidu:—It is a notice under Rule 329. All the people from this side are signatories to it.

Sri P. Janardhan Reddy -According to rules, you cannot permit him to speak, Still you have permitted them and you have not permitted us.

Mr. Speaker :—It is not a question of permitting and not permitting. ఎందుకు కంగారు పడతారు? రూలు 329 గురించి నాకూ తెలుసు. I will permit both of you. సభ్యులు అడిగిన దానికి సమాధానం ఎవరు ఇవ్వాలి, కాబోయే మంత్రులా కాతని మంత్రిలా ఆవిధంగా చెప్పిన దానికి జనరల్‌గా సమాధానం చెప్పాను, మనకు ఇంకా అర్ధ గంట టైం ఉంది. దీనిపై పూర్తి స్టేటుమెంటు చేయడానికి ముఖ్య మంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. పూర్తి సమాచారం వచ్చిన తరువాత ఏమి చేయాలో ఆలోచించవచ్చు. పరిపూర్ణమైన చర్చ ఇప్పుడు అవసరం లేదు.

శ్రీ పి.సుబ్బయ్య:—తమరు ఒక రూలింగ్ ఇచ్చారు కదా.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు సిగ్నేటరీలు ఇద్దరుముగ్గురు మాట్లాడాలంటే నాకు అభ్యంతరంలేదు. రేపు మరలపూర్తి సమాచారం వచ్చిన తరువాత వారికి అవకాశం ఇవ్వను. మాట్లాడని వారికి అప్పుడు అవకాశం ఇస్తాను, నిజానికి రూలు 329 క్రింద ఈ రోజునే ఇప్పుడే వారు సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. ఇచ్చిన నాడే 329 క్రింద సమాధానం చెప్పిన అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇప్పుడు తీవ్రమైన ఆందోళనకరమైన పరిస్థితి దృష్ట్యా గంటలలో వారు సమాచారం వచ్చినంతవరకు తీసుకువచ్చి మన ముందు పెట్టినప్పుడు—పూర్తి సమాచారం వచ్చేవరకు మనం ఆగి అప్పుడు ఏమి చేయాలనేది నిర్ణయం తీసుకోవచ్చును, రేపో ఎల్లుండో పూర్తి సమాచారం మన ముందు పెట్టినప్పుడు We have got enough time to consider whether it is necessary to have a Judicial Enquiry. The Chief Minister has already submitted that he has not ruled out the Judicial Enquiry. What he has done now is he is postponing his decision.

శ్రీ కొరటాల సత్యనారాయణ:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ పై రూలింగ్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ :—నేను జనరల్‌గా చెప్పాను. 329 కి సంబంధించి కాదు. This ruling does not apply to 329's and Calling attentions.

Sri M. Venkaiah Naidu:—I am not going into the details of what the Chief Ministers aid. What I am trying to bring to your notice is I have already sent the Information Department notice also. As Mr. Jaipal Reddy has right by put it has gone to the people and said that he will hold a Judicial Enquiry, Now what is the necessity for the Chief Minister to go back.

శ్రీ టి. అంజయ్య:—పూర్తిగా తెలుసుకున్న తరువాత కదా నిర్ణయం తీసుకునేది.

మిస్టర్ స్పీకర్ :—అన్ని విషయాలు ఆ రోజున చర్చించవచ్చును. స్పెషలుగా ఇప్పుడు మాట్లాడవలసిన పని లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి.—పూర్తి సమాచారం వచ్చిన తరువాత నిర్ణయం తీసుకోవడం సరయినదే. ఈ దుర్ఘటనలో 50 మంది కాక ఇద్దరే చనిపోయారు. అందుకు మన సభ సంతాప తీర్మానం చేయాలి కదా.

మిస్టర్ స్పీకర్ :—ఈ సబ్జెక్టు ఇక క్లోజ్ చేస్తున్నాను.

1.00 p.m.

DISCUSSION ON ADDRESS BY THE GOVERNOR. (contd)

Sri Ashok Gajapathi Raju (Vijayanagaram):—Mr. Speker Sir, Regarding the Governor's Address, a lot of hope has been given to the people through his reported Sixth Five Year Plan. It is well known that since 1960-61, the growth average in Andhra Pradesh has been lower than the country's average. In the Sixth Plan the country is projecting a growth rate of 5% and if Andhra Pradesh, over a few successive plans, have to go on par with the country, it will have to have a minimum growth of 5.57%. For such a growth rate, the plan outlay should have been to the tune of Rs 8,837 crores. It is not known why the State Government has submitted to the Planning Commission an outlay of Rs. 4,100 crores and an approved outlay of Rs. 3,100 crores leaving a big deficit of Rs. 5,737 crores. I think it is foolishness to expect or to think that this enormous gap will be bridged by private investment.

Needless to mention that a lot of stress has been taken on infrastructure. An essential ingredient for infrastructure is energy. This energy policy in our State has been very very badly managed. When our installed capacity was about 850 M. Ws, our generation was 650 M.Ws. Now with an installed capacity of 2,300 M.Ws. we are generating 810 M. Ws. Efficiency has come down but we insist on our inefficiency being charged on to the consumers. Tamil

Nadu buying electricity from Andhra Pradesh is capable of supplying to its agriculturists at 12 paise, per unit. while we are supplying to our Agricultuerists at 16 paise, per unit.

Our Local Bodies, be they Panchayats or Municipalities are in a hallow of financial means and they have to pay a very high price for public utility such as supply of drinking water and street lighting. Stress has been made on drinking water. The Municipalities in Andhra Pradesh are paying 20 paise or above per unit. An average Municipality with a population of one lakh is spending Rs. 4 lakhs a year on electricity. While the Tamil Nadu is paying 16 paise per unit for some reason we do not understand, certain profit making industry is given even upto 8 paise per unit. I cannot understand why this 8 paise per unit should not be charged on the public utilities, supplytng drinking water to the people which is an essential thing which you have agreed in the Minimum Needs programme.

Education is one aspect. There are about 71 Junior and degree Colleges, private or Government in our state, forget higher education. Even coming down to the elementary education level, in my constituency, for instance, there have been 650 rejects last year for 8th class which is against the Directive Principles of our Constitution. Article 45 which states: "The state shall endeavour to provide within a period of 10 years from the commencement of this Constitution for free and compulsory for all children until they have completed the age of 14 years. This has been very clearly mentioned in our Constitution. But unfortunately in Panchayat Raj there is a Government Order that even if anyone wants a branch or school he has to offer Rs.52,000 to the Government besides private land, building, equipment etc. The Goverment is incapable of providing this even after many decades of existence of this Constitution.

Another aspect I would like to tell you or would like to bring to your notice is that Governor's address has mentioned that the law and order in our state is very satisfactory. In reality it should have been far from satisfactory. Over a six month's period, if you take into account from 1.6.1980 to 31.12.1980, the number of murders registered is 763 and 6 murders had been commited by the law and order Department, viz., Police; rape-124, 2 by the Department; kidnapping etc. 96; thefts. 10,727; robbery-228 ; cheating-385 and rioting-1665; decoity-191; Police firing-23. If this situation is called satisfactory, then I think, the Government is a big lier-excuse me for the expression but there is no other word to be narrated in which strong thing like this can be explained.

The paradox of the whole thing is that a long time ago Hanumanthiah Committee mentioned that a top heavy Administration was counter - productive and it gave the guidelines that a Minster

should be pruned to 600 of the strength of the Legislature. The Council of Ministers should be compact and the size limited to the actual needs of the Administration. There should be only 2 categories of Ministers namely, the Cabinet and Deputy Ministers. The number of ministers in the State including the deputyMinisters should not exceed 600 of the members of the Legislative Assembly in the State. This should be enforced by appropriate legislation if any. this is thething that calls the Government to come forward. It would be more meaningful and more sensible to confine our Ministry to probably 18 ministers and it will be a lesser burden on the exchequer and probably more useful work will be done.

In the past Governor's Address we have seen that there had been a mention of the Local Body elections. Of course, people like me have been even in those days did not believe that was going to take place and time has proved that we are right. Now the present Address has not mentioned anything about these elections at all.

Sri P. Janardhan Reddy ; Dictatorship.

Sri Ashok Gajapathi Raju;-Of course, this is the way and a step in that direction. But I hope and I appeal to the common-sense of the Government to kindly put this into practice and get these elections going, instead of being long pending. I do not think, you will be able to get it done by June this year, because of Census.

There has been a lot of talk about the public distribution system of essential commodities. The very idea of having this system is to reach this commodity to the people at reasonable rates and also ensure regular supply of all these commodities. Unfortunately this is not being done, Besides these, there are lots of people, where un-officially public donations are being collected on these essential commodities. This requires attention and I hope you will be able to do it.

Another simple thing was that we have about 27,221 villages in our State out of which, according to the Governor's Address, 17,200 villages have been electrified. That leaves 10,021 villages still to be electrified. At this rate, probably it will take another 20 years, I request the Government to kindly take up the scheme on a war footing because this is necessary infrastructure and very essential for any developing State and to create infra-structure in all our villages is essential. I hope that the Government will take it up seriously, thank you for giving me this opportunity.

(శ్రీ) బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు) :—అధ్యక్షా, గవర్నరు గారు తమ ప్రసంగంలో గత 25 సంవత్సరాల నుంచి మన రాష్ట్రములో సాధించిన ప్రగ 1,10 p.m.
తిని, రాబోయే కాలములో చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి క్లుప్తముగా వివరించడం జరిగింది. ఆ సందర్భంలో ప్రతిపాదించిన తీర్మానమును బలపరుస్తు న్నాను. మన రాష్ట్రము గురించి ఆలోచించినపుడు కొన్ని విషయాలను మన

మనస్సులో పెట్టుకొనవలసిన అవసరంవుంది.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయిక రాష్ట్రం. పారిశ్రామికముగా ఎంతో వెనుకబడి వున్న రాష్ట్రము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు 3 కోట్ల జనాభా వుంటే యిపుడు 5 కోట్లకు పెరిగింది. ఇంచుమించు 2 కోట్లు జనాభా పెరిగింది. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిశీలించినపుడు వ్యవసాయోత్పత్తిలో గాని, పవరులో గాని, విద్యా వైద్య రంగాలలో గాని ఆల్ ఇండియా ఏవరేజ్ కన్న మనము ఎంతో వెనుకబడి వున్నాము మనరాష్ట్రములో పెర్ కాపిటా ఇన్‌కం 85 వుంది. ఆల్ ఇండియా ఏవరేజి 450 ఉంది. 6వ ప్రణాళిక సైజ్ లే నిర్ణయించబడిన సందర్భములో మన రాష్ట్ర ప్రభుత్వం కొంత అభివృద్ధిని సాధించిందనేది ఒప్పుకోకతప్పదు. 3100 కోట్ల ప్రణాళికా పెట్టబడిన ప్లానింగ్ కమీషన్ ఒప్పుకొనడం జరిగింది. 4100 కోట్లతో మన ప్రభుత్వం ప్రతిపాదిస్తే ప్లానింగ్ కమిషన్ 3100 కోట్లకు తగ్గించడం జరిగింది. ఆరవ ప్రణాళిక సైజ్ లేలో మౌలికమైన మార్పులను సూచించడం జరిగింది. ఇంతకు ముందు మనవి చేసినట్లు మనరాష్ట్రము పారిశ్రామికంగా వెనుకబడి ఉంది. అంతేకాకుండా మన రాష్ట్రంలో వున్న నిరుద్యోగ సమస్యను కాని, తరతరాల నుండి పేదరికం అనుభవిస్తున్న హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారి సమస్యలు కానివ్వండి, వీటిని పరిష్కరించాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కలుగచేయాలి, ఇరిగేషన్, పవర్ అభివృద్ధి పరచాలి ప్రణాళికలో పవర్‌కు, ఇరిగేషన్‌కు 65 పర్సెంట్ కేటాయించడం జరిగింది. కాని రాబోయే ప్రణాళికలో వీటికి కేటాయించిన మొత్తం 45.8 పర్సెంటుకు తగ్గించడం జరిగింది. సోషల్ వెల్‌ఫేర్ సెక్టారుకు ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వం పేద ప్రజానీకానికి ఇచ్చిన కమిట్‌మెంట్ ప్రకారం హరిజన, గిరిజన, వెనుకబడినవారి అభివృద్ధి కొరకు 18.9 పర్సెంటు వున్నదానిని 20.2 పర్సంటుకు కేటాయింపును పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను. వైద్య రంగానికి సంబంధించి అర్బన్ ఏరియాలతో పాటు రూరల్ ఏరియాలలో కూడా 70 పర్సెంటు ఖర్చుపెట్టే విషయం కూడా గవర్నరుగారి ప్రసంగంలో తెలియచేశారు. ముఖ్యంగా గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమాలకు, మినిమం నీడ్స్‌ప్రోగ్రామ్స్‌కు మంచినీటి పథకాలు, విద్యా వైద్య సౌకర్యాలు గ్రామాలలో కనీస అవసరాలు తీర్చటానికి, గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఎక్కువ మొత్తాలను కేటాయించడం జరిగిందని గవర్నరుగారి ప్రసంగంలో తెలియచేశారు. హరిజన, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కొన్ని చర్యలు తీసుకుంటామని వారి ప్రసంగంలో తెలియచేశారు వారి గృహావసతికి ప్రభుత్వ భూములు ఇవ్వడం, లేని చోట ఇతర స్థలాన్ని ఎక్వైర్ చేసి ఇవ్వడం, గృహ నిర్మాణానికి చేసే సహాయాన్ని 400 మండి వేయి రూపాయలకు పెంచడం సంతోషకరమైన విషయం. ఓల్డేజ్ పెన్షన్ స్కీము ఇంతవరకూ మందకొడిగా జరిగింది. గ్రాంటు చేయడంలోనూ, గ్రాంటు చేసినది అందచేయడంలోనూ చాలా ఆలస్యం జరిగేది. రాబోయే సంవత్సరంలో ఓల్డేజ్ పెన్షన్‌కు లక్షా అరవై వేలు కేటాయించడం సంతోషించవలసిన విషయమని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యగా వుంది. ఇది ఒక్క మన రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తంగా వుంది. నిరుద్యోగం

అనేది రెండు విధాల వున్నది. ఆర్గనైజ్డు ఎడ్యుకేటేడ్‌లో వున్న నిరుద్యోగం, రూరల్ ఏరియాలలో వున్న నిరుద్యోగం, మన రాష్ట్రంలో 18 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఆర్గనైజ్డ్ సెక్టారులో 8.5 లక్షల మంది వున్నారు. ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి ఆరవ పంచవర్ష ప్రణాళికలో అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. ఈ విషయం గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించ బడింది. అది కూడా సంతోషకరమైన విషయంగా భావిస్తున్నాను. నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి రూరల్ ఏరియాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కలుగచేయాలి, కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించాలి. ఆర్గనైజ్డ్ సెక్టారులో కూడా పరిశ్రమలు స్థాపిస్తే తప్ప నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు మన ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసే పరిశ్రమలు తక్కువగా వుంటాయి, కనుక ప్రైవేటు వారిని ఎక్కువగా ప్రోత్సాహించాలి, అందుకు ప్రభుత్వం చేయవలసిన మూడు ప్రధాన కార్యక్రమాలు వున్నాయి. పరిశ్రమలకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలుగచేయాలి, భూమి, పవర్, నీరు మొదలైన సౌకర్యాలు కలుగచేయాలి. రెండవది క్రెడిట్ సౌకర్యం కలుగచేయాలి. మూడవది మార్కెటింగ్ సౌకర్యం కలుగచేయాలి. ప్రభుత్వం పెద్ద పరిశ్రమల కార్యక్రమం ఇంతకుముందే చేపట్టింది. విశాఖలో స్టీలు ప్లాంటు, ఎల్యూమినియం ప్లాంటు, కాకినాడలో నాగార్జున ఫర్టిలైజర్స్ ప్లాంటు స్థాపించటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. అంతమాత్రాన సరిపోదు. అంతమాత్రాన నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు ప్రభుత్వం తరఫున స్థాపించే పరిశ్రమలే గాక ప్రైవేటు ఎంటర్‌ప్రెనర్స్‌ను ప్రోత్సహించాలి. మద్రాసు, కలకత్తా, బొంబాయి నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి మన రాష్ట్రంలో వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అప్పుడే మనరాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం అవటానికి అస్కారంవుంది.

విద్యా రంగానికి సంబంధించి కాలేజి ఎడ్యుకేషన్ గురించి మనం ఆలోచిస్తున్నాము కాని ప్రాథమిక విద్య గురించి ఆలోచించడం లేదు. దానిని గురించి పట్టించుకోవడం లేదు. ఈ నాడు గ్రామాలలో ఏ విధంగా ప్రాథమిక విద్య కొనసాగుతున్నదో, ప్రాథమిక విద్యా పాఠశాలలు ఎలాంటి స్థితిలో వున్నాయో, ఎన్నిటికి భవనాలు వున్నాయో, ఎన్నిటిలో అవసరమైన పరికరాలు వున్నాయో చూస్తే చాలా శోచనీయమైన పరిస్థితులు వున్నాయి. నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు పంచాయితి సమితిలో 160 ప్రాథమిక పాఠశాలలు వుంటే 120 పాఠశాలలు అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. చెట్ల క్రింద, పశువుల కొట్లాలలో నేర్చుకొనే పరిస్థితి వుంది. రాబోయే తరాల వారికి ఫౌండేషన్ గట్టిగా వుండాలంటే ప్రాథమిక విద్యపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. పరిస్థితి చాలా దురదృష్టకరంగా వుంది. కనీసం ఉపాధ్యాయులు కూర్చోడానికి 1-20 p.m.
కుర్చీలు లేవు. విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు లేవు, గృహావసతి లేకుండా దీనావస్థలో వుంది పరిస్థితి. విద్యా విధానంలో యూనివర్శిటీ విద్యనుగురించి కాదు ఆలోచించవలసింది. పెద్ద కాలేజీల గురించి కాదు. నూటికి 80 వంతుల జనాభా గ్రామ ప్రాంతాలలో వున్నారు వారి పిల్లలకు వారు ఏ విధంగా విద్య చెప్పించుకుంటారు ? వారు ఏ దీనావస్థలో వున్నారో ఆలోచించాలి. ఆ విధంగా

ఆలోచించి ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత యిచ్చి కావలసిన వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నది. దానికి పంచాయతి సమితులు యిన్‌స్ట్రూమెంట్సుగా వున్నవి. వాటి ద్వారా గ్రామాభివృద్ధి సాధించాలనుకున్నప్పుడు పంచాయతి సమితుల పరిస్థితి ఏమిటి ? వాటికి వున్న నిధులు ఏమిటి ? బడ్జెటులో ఎంత కేటాయించారనేది ఆలోచిస్తే ఏ విధంగా మనం అనుకున్న గ్రామీణ పునర్నిర్మాణం సాధించగలము ? అందుకని పంచాయతి సమితులను పటిష్టం చేయాలి, వాటికి కావలసిన నిధులను కేటాయించాలి. గ్రామాలలో మినిమం నీడ్స్ ప్రోగ్రామ్‌ను చేపట్టాలంటే అది పంచాయతి సమితుల ద్వారా జరుగాలి. అందుకని పంచాయతి సమితులను పటిష్టం చేయాలని, వాటి పరిపాలనా విధానాన్ని పటిష్టం చేయాలని, వాటికి కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తద్వారా పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడానికి అవకాశం వుంటుంది.

ఆఖరు విషయం, ప్రధానమైనటువంటిది, ఇందిరా కాంగ్రెస్‌కు ప్రతిష్టాకరమైనటువంటిది బిలో పావర్టి లైను వున్న 500 కుటుంబాలను ఐడెంటిఫై చేసి వారికి ఆర్థికంగా వసతి కల్పించాలని వారికి బ్యాంకుల ద్వారా వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాక్టికల్‌గా ఏమి జరుగుతున్నది ? నా అనుభవంలో చెప్పాలంటే 500 కుటుంబాలను ఐడెంటిఫై చేసి కలక్టరుకు పంపించడం జరిగింది. వారు బ్యాంకులకు పంపిస్తే ఒక్కరికి కూడ సహాయం అందలేదు. బావులు త్రవ్వుకోడానికి గాని మిల్చ్ ఏనిమల్స్ కొరకు గాని సహాయం చేయడానికి బ్యాంకులు ముందుకు రాలేదు. వారు గ్యారంటీ కావాలి అంటున్నారు. పొలాలు వుంటే అప్పులు యిస్తామంటున్నారు. ఇది ఎస్. సి. కుటుంబాలకు సంబంధించిన ప్రధాన సమస్య. మన కమిట్‌మెంట్. ఐడెంటిఫై చేశాము. బిలో ప్రావర్టి లైను వున్నవారిని అభివృద్ధిచేయాలనేది మన ప్రధాన కార్యక్రమం. కాని ప్రాక్టికల్‌గా ఆలోచించినప్పుడు మనం అందించే సహాయం సున్నగా వుంది. ప్రభుత్వం బ్యాంకులకు గ్యారంటీ యిచ్చి వారికి ఆర్థిక వసతి కల్పించాలి. ఎస్.సి. కార్పొరేషను వారు 20 పర్సెంటు మార్జిన్ మనీ యిస్తున్నారు. ఎస్. ఎఫ్. డి.ఎ క్రింద 33.1/3 పర్సెంటు యిస్తున్నారు. మిగతాది బ్యాంకుల వారు యివ్వాలి. కాని బ్యాంకులు ముందుకు రావడం లేదు. గ్యారంటీ కావాలని, సాల్వెన్సీ కావాలని అడుగుతున్నారు. వారికి ఆస్తులు లేవు గాబట్టి ప్రభుత్వమే వసతులు కల్పించవలసిన అవసరముంది. స్టేటు బ్యాంకు, సిండికేటు బ్యాంకు, ఆంధ్ర బ్యాంకు ముందుకు రావడం లేదు. అందుకని కోఆపరేటివ్ సంస్థల ద్వారా అయినా ప్రభుత్వం సహాయం అందించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

ఇక హౌసింగు ప్రోగ్రాం గురించి. ఇప్పుడు 400 రూపాయల నుండి వేయి రూపాయలకు పెంచారు మేము చాలా సంతోషపడ్డాము. కాని ప్రాక్టికల్‌గా ఎట్లా వుంది ? ఇంచుమించు ప్రతి జిల్లాలో మా నెల్లూరు జిల్లాలోవున్న పరిస్థితే వుంది. ప్రతి పంచాయతి సమితి నుండి నాలుగైదు వందల మందికి హౌసింగు ప్రోగ్రాం క్రింద రికమండు చేస్తే కలక్టరుగారు పొంతను చేస్తున్నారు.

వారికి రెండు వందల రూపాయల క్యాష్, మిగతాది కావలసిన బియ్యం యివ్వాలి. అవే వారికి సక్రమంగా అందించలేని పరిస్థితి వుంది. నాలుగు వందల రూపాయలే యివ్వలేని పరిస్థితిలో వుంటే ప్రభుత్వం యిప్పుడు వేయి రూపాయలు అని ప్రకటించింది. ప్రతి యింటికి వేయి రూపాయలు అని ప్రకటించారు. దీనిని ఏ విధంగా పరిష్కారం చేయాలనేది ఆలోచించాలి. గవర్నరు అడ్రసు ముఖ్యమైనది, అందులో కార్యక్రమం ఏదైతే సూచించబడిందో, వ్రాయబడిందో, మనమంతా విన్నామో, అది అమలు జరుగాలి. ప్రాక్టికల్ గా ప్రజలకు సహాయం జరుగాలి. అప్పుడే అది సార్థకత అవుతుంది. 400 రూపాయలు యివ్వలేని దుస్థితిలో వుంటే వేయి రూపాయలు యిస్తామని ప్రభుత్వం చెప్పింది. ఏ విధంగా ఆర్థిక వనరులు కల్పిస్తారో, ఏ విధంగా వేయి రూపాయల చొప్పున కేటాయిస్తారో, కట్టవలసిన గృహాల సంఖ్య ఏమైనా తగ్గిస్తారేమో ఆ విషయాలు చెప్పాలి. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు మంచి నీటి, గృహ వసతి, రోడ్డు వసతి, విద్యా వైద్య సదుపాయాలు కావాలని విన్నవించుకుంటున్నారు. హౌసింగు ప్రోగ్రాం క్రింద సాంక్షన్ చేయబడిన గృహాలు కట్టుకుంటే ఎప్పుడో యిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. అధికారులు చెబుతున్నారు. బీదవాడు ఏ విధంగా యింటిని మొదట కట్టుకుంటాడు ? ప్రతి రోజు కూలి చేసుకుంటే గాని తన భార్యా బిడ్డలను పోషించుకోలేని పరిస్థితిలో వుంటే ముందు యిల్లు కట్టుకుంటే తరువాత డబ్బు యిస్తామంటే కాదు. ముందుగా 50 పర్సెంటు ఎడ్వాన్సు యిచ్చి పూర్తి అయిన తరువాత మిగతా 50 పర్సెంటు యిచ్చేదానికి కార్యక్రమం తీసుకుంటే అది జయప్రదం అవుతుంది. ఇంకొక విషయం. నాలుగు వందలు కానీయండి, వేయి కానీయండి పూరి గుడిశెల కొరకు యిస్తున్నారు. ఈ విధంగా గ్రామాలలో హౌసింగు సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసేదానికి అవకాశం వుంటుందా అనేది ఆలోచిస్తే తాత్కాలికంగా గ్రామాలలో హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలవారికి యిండ్లు కట్టాలని వారి కళ్లనీళ్ళు తుడిచేదానికి పనికి వస్తుంది. ఈనాడు నిర్మించే గృహాలు ఎంతకాలం వుంటాయి గాలి, వానకు ? నాలుగువందల రూపాయలతో నిర్మించే గృహం వయస్సు ఎన్ని సంవత్సరాలు వుంటుందనేది ఆలోచన చేస్తే తాత్కాలికంగా వారిని తృప్తిపరిచే కార్యక్రమంగా వుంటుందని భావిస్తున్నాను. శాశ్వతంగా గృహ సమస్యను పరిష్కారం చేయాలంటే 5 వేలు గాని పది వేలు గాని వెచ్చించి చిన్న యిండ్లు అయినా పక్కా యిండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం అవసరం అని గుర్తించాలి, ఈ విధంగా గృహ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :— The House stands adjourned till 9.00 a.m. on 26th February, 1981.

(The House then adjourned to meet again at 9-00 am. On Thursday the 26th February, 1981)

---